WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 20 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 78
పేజీలు: 08 | వెల: రూ.2:00




## అనర్హులకే బీపీఎల్ ప్రయోజనాలు

రేషన్‌కార్డు పాపులారిటీ కార్డుగా మారింది
సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి19(సాక్ష్యం): రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి

మిగతా 2 లో..



## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధర

92వేల మార్క్‌కు చేరుకున్న తులం బంగారం

న్యూఢిల్లీ,మార్చి19(సాక్ష్యం): దేశీయంగా బంగారం ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో

మిగతా 2 లో..



# అభివృద్ధి, సంక్షేమంపైనే ఫోకస్..

## రూ.3,04,965 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

- అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- వ్యవసాయ రంగానికి భారీగా కేటాయింపు
- రెవెన్యూ వ్యయం - రూ.2,26,982 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రాష్ట్రం అప్పులు రూ.5,04,814 కోట్లు
- సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత
- ఆరు గ్యారంటీలకు భారీగా కేటాయింపులు
- ఎస్సీ నిధులు, నీటిపారుదల రంగాలకు పెద్దపీట
- తెలంగాణ బడ్జెట్‌లో నిరుద్యోగులకు తీపి కబురు
- 57,946 పోస్టులు భర్తీ చేయబోతున్నట్లు ప్రకటన
- పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం

తెలంగాణ బడ్జెట్ 2025-26ను శాసన సభలో ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క నిరుద్యోగులకు తీపి కబురు అందించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆరు వేల కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఉపాధి కల్పించే ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇది ఒకటి. ఇప్పటికే ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేకంగా వైబ్‌సైట్‌ను రూపొందించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తోంది.2025-26 రాష్ట్ర బడ్జెట్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎస్సీ నిధులు, నీటిపారుదల రంగాల తరువాత అత్యధికంగా ఆరు గ్యారెంటీలకు నిధులు కేటాయించారు. సంక్షేమ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే ఆరు గ్యారెంటీలకు నిధుల సమస్య లేకుండా కేటాయింపులు జరిపినట్లు భట్టి అసెంబ్లీలో ప్రకటించారు.

హైదరాబాద్,మార్చి19(: 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర

మిగతా 2 లో..



# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉ ద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉ దయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్

మిగతా 3 లో..

## సీఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు

- సుప్రీంతీర్పును తొలిసారిగా అమలు చేసిన తెలంగాణ
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి

# పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

- ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మి పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే

మిగతా 2 లో..

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు
బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
పొంతన లేని కేటాయింపులతో గారడీ
6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది
అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పు?
బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కేటీఆర్
అబద్దాలతో నిండిన బడ్జెట్
వాస్తవ విరుద్ధంగా కేటాయింపులు
మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు


హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల,

మిగతా 3 లో..

## పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి

హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల



మిగతా 3 లో..

## హైకోర్టులో సీఎం రేవంత్, కేటీఆర్‌కు ఊరట

### ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత


హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు.

మిగతా 2 లో..

# హెచ్‌సీఏకి చెందిన రూ. 51 లక్షల ఆస్తుల అటాచ్

## నిధుల గోల్‌మాల్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం) హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిధుల గోల్‌మాల్ కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అసోసియేషన్ నిధుల గోల్‌మాల్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా హెచ్‌సీఏకి చెందిన రూ. 51 లక్షల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. హెచ్‌సీఏ నిధులతో ప్రైవేట్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు- తమ దర్యాప్తులో ఈడీ గుర్తించింది. అలాగే అనుమతులు లేకుండా పరికరాలను సైతం కొనుగోలు చేసినట్లు-



వెల్లడైంది.
అదే విధంగా క్రికెట్ బంతులు, జిమ్ పరికరాలతోపాటు- బకెట్, కుర్చీల కొనుగోలులో సైతం నిధుల దుర్వినియోగం అయినట్లు- ఈడీ గుర్తించింది. ఇక కాంట్రాక్టుల పేరుతో క్విడ్ ప్రో కో జరిగినట్లు- ఈడీ అభియోగం నమోదు చేసింది. ఆ క్రమంలో హెచ్‌సిఏ మాజీ -టె- జరర్ సురేందర్ అగర్వాల్‌పై ఈడీ అభియోగం నమోదు చేసింది. అందులోభాగంగా క్రికెట్ బాల్స్, బకెట్, చైర్స్, జిమ్ ఎక్విప్‌మెంట్ పేరుతో హెచ్‌సీఏ సబ్ కాంట్రాక్టులు ఇచ్చినట్లు-

మిగతా 3 లో..

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు

అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్

మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,మార్చి19(సాక్ష్యం): పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల



నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్

మిగతా 3 లో..

## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

### చిన్ని పిల్లల విక్రయ ముఠా అరెస్ట్

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు- పోలీసులు

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ–డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

# అభివృద్ధి, సంక్షేమంపైనే ఫోకస్..



మొదటిపేజీ తరువాయి..

రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉ ండే అంగన్వాడీ పోస్టుల భర్తీ త్వరలో చేపట్టనున్నట్లు ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ఈ బడ్జెట్‌లో ప్రకటించారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీకి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు భట్టి విక్రమార్క. అంగన్ వాడీ పోస్టుల భర్తీ వల్ల పలు నిరుద్యోగ మహిళలకు ఉపాధి కలుగుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ శాతం 22.9 నుంచి 18.1 శాతానికి తగ్గించగలిగామని చెప్పారు. త్వరలోనే ఆయా శాఖల ద్వారా ఇచ్చే వేర్వేరు నోటిఫికేషన్ల ద్వారా 57,946 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు. యువతను టెక్నికల్‌గా తీర్చిదిద్దేందుకు ముచ్చెర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి తెలిపారు. ఏఐ సిటీని 200 ఎకరాల్లో ఏర్పాటు చేసి ప్రత్యేక హబ్‌గా ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తద్వారా హైదరాబాద్ ఏఐ హబ్‌గా మారే అవకాశం ఉందని ఆకాంక్షించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..



ఏ రంగానికి ఎంత బడ్జెట్?

రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ
గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు
రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
క్రీడలు రూ.465 కోట్లు
అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు
దేవదాయ శాఖ రూ.190 కోట్లు
హోంశాఖ రూ.10,188 కోట్లు
చేనేత రూ.371 కోట్లు
మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
పర్యాటక శాఖ రూ.775 కోట్లు
ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు
మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
విద్యాశాఖ రూ.23,108 కోట్లు

## అనర్హులకే బీపీఎల్ ప్రయోజనాలు

మొదటిపేజీ తరువాయి..

ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధర

మొదటిపేజీ తరువాయి..

రూ.92 వేల మార్కుకు చేరువైంది. 10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరినట్లు- ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు- పేర్కొంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.91,150 పలుకుతోందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ.91,250గా ఉ ండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.91,500 పలుకుతోంది. అటు- అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టు-బడి సాధనంగా భావించి బంగారం పెట్టు-బడులపై మొగ్గు చూపుతున్నారని అబన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమి-టె-డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

# పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

కేటాయించడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉ ందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహాలక్ష్మీ పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉ ద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్–2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్–2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ–లో ఏఐ సిటీ–, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ–, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ–, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉ న్నాయి. పంచాయతీరాజ్ శాఖ– రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ– రూ.24,439 కోట్లు, విద్యాశాఖ– రూ.23,108కోట్లు,మహిళా శిశు సంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ– రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ– రూ.5,734కోట్లు, కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం– రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి– రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ– రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ– రూ.3,527 కోట్లు, ఐటీ– రంగం– రూ.774 కోట్లు, విద్యుత్ రంగం– రూ.21,221 కోట్లు, వైద్య రంగం– రూ.12,393 కోట్లు,పురపాలక రంగం– రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ– రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ– రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం– రూ.775 కోట్లు,క్రీడలు– రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం– రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ– రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు– రూ.56,084 కోట్లు, రైతు భరోసా– రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి– రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ– రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ– రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా– రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం– రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు– భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ–లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు‘ అని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్ధాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు– స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు– తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు– బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు– ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ– ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు–. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు– కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు– ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు– చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు–. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్మలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్ధాలను వల్లించడం దారుణం అన్నారు.

## హైకోర్టులో సీఎం రేవంత్, కేటీఆర్‌కు ఊరట



మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ–ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

మొదటిపేజీ తరువాయి..

గుర్తించారు. మగ శిశువులను ...4లక్షలు,– ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత పక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు



మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## క్షమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్

ఫ్లోరిడా,మార్చి19(సాక్ష్యం): ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు

తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భుమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500



కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

## సీఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు

మొదటిపేజీ తరువాయి..

మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు..

నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టి- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాదా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టి కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాళ్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు' అని సీఎం రేవంత్ అన్నారు.

# హెచ్‌సీఏకి చెందిన రూ. 51 లక్షల ఆస్తుల అటాచ్

మొదటిపేజీ తరువాయి..

దర్యాప్తులో వెల్లడైంది. అయితే ఆయా కాంట్రాక్టుల అప్పగించడంతో సురేందర్ అగర్వాల్‌కు క్విడ్ ప్రో కో కింద మూడు కంపెనీలు రూ. 90 లక్షల మేర నగదు చెల్లించినట్లు- ఈడీ గుర్తించింది. ఇక సురేంద్ర అగర్వాల్‌తోపాటు- అతని కుటు-ంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో రూ. 90 లక్షలకు పైగా నగదు ఉన్నట్లు- ఈడీ ఉన్నతాధికారులు గుర్తించారు. అంటే హెచ్‌సీఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ అగర్వాల్ భార్య, కుమారుడు, కోడలు అకౌంట్లకు ఈ నగదు బదిలీ చేసినట్లు- ఈడీ దర్యాప్తులో గుర్తించారు. అలాగే సురేందర్ అగర్వాల్ భార్యకు చెందిన కేబీ జ్యువెలర్స్ ఖాతాకు ఈ నగదు చెల్లించినట్లు- రుజువైంది. దీంతో రూ. 90 లక్షలలో రూ. 51.29 లక్షల ఆస్తులను ఈడీ బుధవారం అటాచ్ చేసినట్లు- అయింది.

## పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్ట్

పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్‌కు చెందిన ఏజెంట్‌తో కలిసి కుట్ర పన్నుతున్నట్లు- సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్థాన్ ఏజెంట్‌తో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యిందని.. ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఇఐఊర)లో ఉద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయాలను అందించాలని..దానిని డబ్బులిస్తాని ముందు ఆశ చూపింది. అనంతరం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు లూడో గేమ్ యాప్‌ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహా శర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి..రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు- తెలిపారు. ఇందులో గగన్‌యాన్ ప్రాజెక్టుకు

## పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి

మొదటిపేజీ తరువాయి..

యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.



# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

మొదటిపేజీ తరువాయి..

ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్జెన్స్కీ అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.


**LOST OF PASSPORT**

I, PAMBALA MURALI KRISHNA S/o. Pambala Veeraiah, R/o. H.No.1-10-104/27/2/A, Mayuri Marg, Begumpet, Hyderabad, Telangana-500016. Have Lost My Original Passport Bearing No: B8193452 Issued At Hyderabad. While renovating our house at the above said address. If Anybody finds It Call: 9885999505.

**TO WHOM SO EVER IT MAY CONCERN**

1. Vemula Avinash S/o V.B. Rajendra Prasad aged about 37 yrs, Occu: Branch Manager, Union Bank of India Branch Rudraram do hereby solemnly affirm and state on oath as follows.1. I submit that I am the Deponent herein and depose as follows.2. I submit that Sri. K. Shiva Shanker Chary S/o Eashwariah R/o.Flat No.205, Sri Kancharla Heights, Nizamampet Quthubullapur Mandal Hyderabad is the owner of all that property Residential Flat No. 205 in Second floor extent 1175 Sq. fts., in the building complex known as Siri Kancherla Heights constructed on Plot No.s 7.8. 9 & 10 in Sy. No. 313, 314 & 315 situated at Nizampet, Qutbhulapur Mandal, Dist. Rangareddy. He purchased the said Flat under a Registered sale deed Document No. 2034/2014 dated 20-3-2014 from the original owners Sri. Kancherla Surendar Reddy and Kancherla Chakra Reddy through their Development Agreement cum GPA holders M/s. Siri Constructions represented by its partner K. Ramana Reddy.3 I submit that the said purchaser Sri. K. Shiva Shanker Chary mortgaged the said property with our bank to secure the loan amount borrowed by him and he created a mortgage by deposit of the said original registered sale deed 2034/2014 in respect of the above property.4. I submit that the said document which is deposited with us is misplaced and it is not traced out. We have searched the records of our bank but the said document is not traced.

D. NARSIMLU/
B.Com, LL.B
Appointed by Govt. Of TS India GOMs
No 314/2012
NOTARY ADVOCATE
*// ATTESTED //
D. NARSIMLU/B.Com, LL.B.
NOTARY
ADVOCATE SANGAREDDY
(Town & Dist.)Cell: 9849376534

**UNITY Small Finance Bank**

**యూనిటి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: బసంత్ లాక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.

కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌజ్, విద్యానగరి మార్గ్, కలీనా, సంతాక్రూజ్(ఈ), ముంబాయి 400 098

**డిమాండ్ నోటీస్ U/s. 13 (2)**

**అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల ప్రకారం**

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు చట్టం కింద మరియు చట్టంలోని సెక్షన్ 13 (12) కింద రూల్ 3 తో చదవబడిన అధికారాలను వినియోగించి, చట్టంలోని సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు (లు) జారీ చేశారు, ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీత(లు)ను కోరారు. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్‌ల ప్రకారం అందజేయబడనందున, ఆ నోటీసు(లు) రుణగ్రహీత(ల)కు ప్రత్యామ్నాయ సేవా విధానం ద్వారా అంటే వార్తాపత్రికలలో ప్రచురించడం ద్వారా అందజేయబడుతున్నాయి.

| క్ర.సం. | లోన్ అకౌంట్ వివరాలు | సెక్యూర్డ్ అసెట్స్ |
|---|---|---|
| 1. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>**1)శ్రీ శ్రీనివాస ఏజెన్సీ (రుణగ్రహీత)**<br>**2)టాటా కిషోర్ బాబు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)**<br>**3)యెమినేని అభినయ (సహ-రుణగ్రహీత)**<br>**మంజూరు తేదీ: 22/06/2023**<br>**లోన్ అకౌంట్ నం.** USFBVJWLOAN000005010538<br>**లోన్ అమౌంట్:** రూ.30,27,410.00/-<br>**NPA తేదీ:** 04/03/2025<br>**డిమాండ్ నోటీసు తేదీ:** 08-03-2025 (13-03-2025న పంపబడింది)<br>**డిమాండ్ నోటీసు మొత్తం:** 06/03/2025 నాటికి **రూ.30,20,929.30/-)** మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | **ఐటెమ్ నెం.1:** రాజవోలు గ్రామం & గ్రామ పంచాయతీ, గుంటూరు జిల్లా చెరుకుపల్లి సబ్-రిజిస్ట్రీ డోర్ నెం. 3-76, అసెస్‌మెంట్ నెం. 76 (టాక్స్ రసీదు ప్రకారం) డి.నం.: 227/4లోని 218.0 చదరపు గజాలు లేదా 182.26 చదరపు మీటర్ల ఖాళీ స్థలం యొక్క స్థిరాస్తి యొక్క మొత్తం భూభాగం సరిహద్దుగా: బౌండరీలు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 2వ ఐటెమ్ ఆస్తి, దక్షిణం: టాటా నరసమ్మ ఆస్తి, తూర్పు: టాటా రామ్ బాబు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ బజార్<br>**ఐటెమ్ నెం. 2** : రాజవోలు గ్రామం & గ్రామ పంచాయతీ, గుంటూరు జిల్లా చెరుకుపల్లి సబ్-రిజిస్ట్రీ డోర్ నంబర్ 3-76 అసెస్‌మెంట్ నంబర్ 76 (పన్ను రసీదు ప్రకారం) డి.నం.: 227/4లోని 339.94 చదరపు గజాలు లేదా 284.22 చదరపు మీటర్ల ఖాళీ స్థలం యొక్క మొత్తం భూభాగం సరిహద్దుగా: బౌండరీలు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: పరిస ఆవాములు ఆస్తి, దక్షిణం: 1వ ఐటమ్ ఆస్తి, తూర్పు: టాటా రామ్ బాబు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ బజార్, విస్తీర్ణం : ఐటమ్ 1 & 2 కొలతలు 218.0 చదరపు గజాలు + 339.94 చదరపు గజాలు = 557.94 చదరపు గజాలు. |
| 2. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>**1) పూర్ణ డైరీ ఫామ్ (రుణగ్రహీత)**<br>**2) కీర్తి పూర్ణచంద్ర (సహ-రుణగ్రహీత & తనఖాదారు)**<br>**3) కీర్తి దుండేశ్వరి (సహ-రుణగ్రహీత)**<br>**మంజూరు తేదీ: 29/03/2024**<br>**లోన్ అకౌంట్ నం.** USFBVJWLOAN000005017399<br>**లోన్ అమౌంట్:** రూ.18,23,013.00/-<br>**NPA తేదీ:** 04/03/2025<br>**డిమాండ్ నోటీసు తేదీ:** 08-03-2025 (13-03-2025న పంపబడింది)<br>**డిమాండ్ నోటీసు మొత్తం:** 06/03/2025 నాటికి **రూ. 19,25,895.90/-)** మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | బాపట్ల జిల్లా, చీరాల ఉప జిల్లా, వేటపాలెం మండలం, చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, బ్లాక్ నెం.1, నాయునిపల్లి రెవెన్యూ గ్రామం S.N0. 50/1 లో ఉన్న RCC బిల్డింగ్ బేరింగ్ డోర్ నెం.1-3, ASST.No.3 తో 213.88 చదరపు గజాల విస్తీర్ణంలో స్థిరాస్తి యొక్క మొత్తం భూభాగం: - సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 12 అడుగుల వెడల్పు గల గల్లీ 35'00", దక్షిణం: గుమ్మ కృష్ణ ఆస్తి - 35'00",, తూర్పు: 12 అడుగుల వెడల్పు గల గల్లీ 55'00", పశ్చిమం: కీర్తి వెంకటేశ్వర్లు స్థలం 55'00" కొలతలు: పై సరిహద్దులలో 213.88 చదరపు గజాలు లేదా 178.8 చదరపు మీటర్లు RCC భవనంతో కూడిన సైట్. |
| 3. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>**1) 1) శ్రీ దుర్గ కేబుల్ నెట్‌వర్క్** (రుణగ్రహీత)<br>**2) చింతరాజుల నవీన్** (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>**3) చింతరాజుల సుధీర్** (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>**4) చింతరాజుల నాగమణి** (సహ-రుణగ్రహీత)<br>**మంజూరు తేదీ: 26/03/2024**<br>**లోన్ అకౌంట్ నం.** USFBRAJLOAN000005017041<br>**లోన్ అమౌంట్:** రూ.40,56,449/-<br>**NPA తేదీ:** 04/03/2025<br>**డిమాండ్ నోటీసు తేదీ:** 08-03-2025 (15-03-2025న పంపబడింది)<br>**డిమాండ్ నోటీసు మొత్తం:** 06/03/2025 నాటికి **రూ. 42,26,606.86/-)** మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | రవికంపాడు గ్రామం, కామవరపుకోట మండలం & ఏలూరు జిల్లా, కామవరపుకోట సబ్-రిజిస్ట్రీ డోర్ నెం. 1-89 దగ్గర, R.S.NO: 48లో 677.6 చదరపు గజాలు లేదా 566.561 చదరపు మీటర్ల విస్తీర్ణంలో స్థిరాస్తి స్థిరాస్తి యొక్క మొత్తం భూభాగం.<br>**సరిహద్దులు: బౌండరీలు (తనఖా పత్రం ప్రకారం):** ఉత్తరం: వి. పెదగంగరాజు ఆస్తి, దక్షిణం: రాజవీధి, తూర్పు: సిహెచ్. వెంకన్న ఆస్తి, పశ్చిమం: జి. వెంకన్న ఆస్తి, కొలతలు: 677.6 చదరపు గజాలు లేదా 566.561 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆస్తి |
| 4. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>**1) వెంకటేశ్వరమ్మ డైరీ ఫామ్** (రుణగ్రహీత)<br>**2) పులుగు వెంకటేశ్వరమ్మ** (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>**3) పులుగు రమేష్ రెడ్డి** (సహ-రుణగ్రహీత )<br>**మంజూరు తేదీ: 27/05/2023**<br>**లోన్ అకౌంట్ నం.** USFBVJWLOAN000005009928<br>**లోన్ అమౌంట్:** రూ.15,43,254/-<br>**NPA తేదీ:** 04/03/2025<br>**డిమాండ్ నోటీసు తేదీ:** 08-03-2025 (15-03-2025న పంపబడింది)<br>**డిమాండ్ నోటీసు మొత్తం:** 06/03/2025 నాటికి **రూ. 15,65,862.08/-)** మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, కర్లపాలెం మండలం, గణపవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, పెద్ద గొల్లపాలెం గ్రామం, D.No.552/10లో ఉన్న స్థిర ఎ. 0.10 సెంట్లు లేదా 484 చదరపు గజాలు మరియు డోర్ నం. 5-11 స్థలం యొక్క మొత్తం భూభాగం. **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: పులుగు రమేష్ రెడ్డి వదిలిపెట్టిన ఉమ్మడి పాసేజ్ శీలం సుబ్బారెడ్డి ఆస్తికి అనుకొని: దక్షిణం: అక్కల చిన్న సముద్రాలు రెడ్డి అక్కల పెద సముద్రాలు రెడ్డి ఆస్తి, పశ్చిమం: పులుగు వెంకటేశ్వరమ్మకు చెందిన స్థలం ఉత్తరం: ఈ సరిహద్దుల్లోని పులుగు వీరలంక రెడ్డి మరియు ఇతరులకు చెందిన స్థలం<br>ఈ సరిహద్దుల్లోని 484 చదరపు గజాలు లేదా 406.56 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇల్లు. |
| 5. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>**1) నాగలక్ష్మి డైరీ ఫామ్** (రుణగ్రహీత)<br>**2) కత్తుల నాగలక్ష్మి** (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>**3) కత్తుల నాగరాజు** (సహ-రుణగ్రహీత )<br>**మంజూరు తేదీ: 24/03/2023**<br>**లోన్ అకౌంట్ నం.** USFBVJWLOAN000005008793<br>**లోన్ అమౌంట్:** రూ.10,19,767.00/-<br>**NPA తేదీ:** 04/03/2025<br>**డిమాండ్ నోటీసు తేదీ:** 08-03-2025 (15-03-2025న పంపబడింది)<br>**డిమాండ్ నోటీసు మొత్తం:** 06/03/2025 నాటికి **రూ. 10,26,656.46/-)** మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, కర్లపాలెం మండలం, గణపవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, పెద్ద గొల్లపాలెం గ్రామం, D.No.552/10లో ఉన్న స్థిర ఎ. 0.10 సెంట్లు లేదా 484 చదరపు గజాలు మరియు డోర్ నం. 5-11 స్థలం యొక్క మొత్తం భూభాగం. **సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):** తూర్పు: పులుగు రమేష్ రెడ్డి వదిలిపెట్టిన ఉమ్మడి పాసేజ్ శీలం సుబ్బారెడ్డి ఆస్తికి అనుకొని: దక్షిణం: అక్కల చిన్న సముద్రాలు రెడ్డి అక్కల పెద సముద్రాలు రెడ్డి ఆస్తి, పశ్చిమం: పులుగు వెంకటేశ్వరమ్మకు చెందిన స్థలం ఉత్తరం: ఈ సరిహద్దుల్లోని పులుగు వీరలంక రెడ్డి మరియు ఇతరులకు చెందిన స్థలం<br>ఈ సరిహద్దుల్లోని 484 చదరపు గజాలు లేదా 406.56 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇల్లు. |

పైన పేర్కొన్న బకాయిలను 60 (అరవై) రోజులలోపు తిరిగి చెల్లించకపోతే, చట్టంలోని నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయడానికి కింద సంతకందారు పరిమితికి లోబడి ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మీరు ఇక్కడ సూచించబడిన ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా వ్యవహరించకుండా లేదా బదిలీ చేయకుండా నిరోధించబడ్డారని దయచేసి గమనించండి. ఈ నిబంధన యొక్క ఏదైనా ఉల్లంఘన నేరం మరియు చట్టం ప్రకారం శిక్షార్హమైనది.

డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీతలు కోరుకుంటే, సాధారణ కార్యాలయ సమయాల్లో ఏదైనా పని దినంలో కింద సంతకం చేసిన వ్యక్తి నుండి దానిని తీసుకోవచ్చు.

సం/- (అధీకృత అధికారి)
**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

**ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ**
**తేది: 20-03-2025**

## పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 19,( సాక్ష్యం న్యూస్ ), విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించాలని ఎంఈఓ నాగయ్య అన్నారు.బుధవారం బయ్యారం క్రాస్ రోడ్ లో గల శ్రీవిద్య జూనియర్ కళాశాలలో ఆయన ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు భయపడకుండా కష్టపడి చదివి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. విద్యార్థికి పదవ తరగతి తొలిమెట్టని భవిష్యత్తు నిర్ణయించడానికి ఉపయోగపడుతుందన్నారు కావున విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిరోషా, వైస్ ప్రిన్సిపల్ రవి ప్రసాద్ రెడ్డి ,ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , తదితరులు,పాల్గొన్నారు

## ఎస్ఐని సన్మానించిన ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 19,( సాక్ష్యం న్యూస్ ),గ్రూప్ 1 పరీక్షా ఫలితాలలో మంచి మార్కులను సాధించిన ఇల్లందు ఎస్ఐ సందీప్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.బుధవారం ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో 502.5 మార్కులను సాధించిన ఎస్సై సందీప్ ని ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ 1 పరీక్షలకు హాజరయ్యి మంచి మార్కులు సాధించినందుకు గాను సందీప్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కష్టపడుతున్న ఎస్సై సందీప్ ను భవిష్యత్తులో కూడా మంచి విజయాలను సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇన్స్పెక్టర్ సత్యనారాయణపాల్గొన్నారు.

## నేరడుగొమ్ము ఆదర్శ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



దేవరకొండ; నేరేడుగొమ్ము : మార్చ్ 19(సాక్ష్యం)నేరేడుగొమ్ము మండల కేంద్రంలో స్థానిక ఆదర్శ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక నేరేడుగొమ్ము ఎమ్మార్వో ఉమాదేవి పాల్గొనడం జరిగింది ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే .శిరీష పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఆదర్శ పాఠశాలకు, ఉపాధ్యాయులకు. తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఎమ్మార్వో చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో. మాజీ జెడ్పిటిసి బాలు నాయక్. మాజీ ఎంపీపీ ముత్యాలమ్మ రాములు. మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య గౌడ్. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాసులు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అరుణ సుధాకర్. వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ నాయక్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు



దేవరకొండ; మార్చ్ 19 (సాక్ష్యం)దేవరకొండ మండల కేంద్రంలోని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.బీసీలకు రాజకీయపరమైన విద్య ఉద్యోగాల కోసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షణీయం అలాగే ఎన్నో ఏళ్ళ ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం గొప్ప చారిత్రాత్మకం గొప్ప పరిణామం ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క . మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ . మంత్రుల బృందానికి ఎంఎల్ఏ ఎంఎల్సీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము .అలాగే శాసనసభలో శాసన మండలిలో ఈ బిల్లులకు రాజకీయాలకు అతీతంగా సంపూర్ణ మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలు టిఆర్ఎస్ పార్టీ బిజెపి సిపిఐ ఎంఐఎం సీపీఎం అన్ని పార్టీలనాయకులకు దన్యవాదాలు తెలియజేస్తూన్నాము కేంద్రములో బీసీ 42 శాతం బిల్లు పాస్ చేయించడానికి రాష్ట్రం లోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు రాజ్యసభ సభ్యులు ప్రతి ఒక్కరు ఒక్క తాటిపై నిలబడి ఒకే మాటగా పోరాటం చేసి బీసీ బిల్లును పార్లమెంటులో పాస్ చేఇంచడానికి పట్టుదలతో కృషి చేయాలని కోరారు దీనికి రాష్ట్ర బీజేపీ ఎంపీ లు ముఖ్య పాత్ర పోషించి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



దేవరకొండ; నేరేడుగొమ్ము: మార్చ్ 19 (సాక్ష్యం) నేరేడు గొమ్ము మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభలో బీసీ బిల్లు . ఎస్సీ .వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినందున దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ .ఆదేశాలను సారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటాని కి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో నేరేడు గొమ్ము మండల మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు . ఎంపీటీసీలు .సర్పంచులు డైరెక్టర్లు కోపరేట్ చైర్మన్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావుకు సన్మానం



కోదాడ మార్చి 19 (సాక్ష్యం) పట్టణంలోని సయ్యద్ జమాల్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాలలో కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవం గా ఎన్నిక అయిన సేకు శ్రీనివాస రావును కళాశాల చైర్మన్ సయ్యద్ జాఫర్ శాలువాతో సన్మానించారు. జాఫర్ మాట్లాడుతూ 35 సంవత్సరాలు గా యస్ యస్ రావు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వాడని, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి క్లబ్ కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ యస్. శ్రీనివాస రావు,అధ్యాపకులు యస్. కె సైదులు, జి.నరసింహారావు, డి.శ్రీను, డి.మట్టపల్లి, కె.శరభా రెడ్డి,బి.రఘురాం పాల్గొన్నారు

## 21 నుండి పదవ తరగతి పరీక్షలు

చిట్యాల మార్చి 19(సాక్ష్యం);చిట్యాల పట్టణంలో 10వ తరగతి పరీక్షలు మూడు సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు ఏంఈఓ పానుగోతు సైదా నాయక్ తెలిపారు. బుధవారం నాడు పదవ తరగతి పరీక్ష నిర్వహణపై విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గ్రీన్ గ్రోవ్ పాఠశాల,న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఈ మూడు సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు మూడు సెంటర్లలో కలిపి 443 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయునట్లు ఇందులో ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం నుండి 24, ఇంగ్లీష్ మీడియం నుండి 213, ప్రైవేట్ పాఠశాల నుండి 201మంది విద్యార్థులు మొత్తం మూడు సెంటర్లలో కలిపి 443 మంది విద్యార్థులు హాజరు కానునట్లు తెలిపారు. మూడు సెంటర్లలో కలిపి 23 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఇన్విజిలెటర్స్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# చలి వేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

చలివేంద్రం కేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి.

జిల్లాలో 139 గ్రామాల్లో సోలార్ సిస్టమ్ ద్వారా నీరు అందిస్తున్నాం.

బోర్వెల్స్ ద్వారా నీరు అందిస్తున్నాం

బోర్ వెల్స్ అనుమతి లేని అటవీ ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లతో నీటి సరఫరా

రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజల దప్పికను తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రము లలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ, స్వచ్ఛంద సంస్థల యజమానులు చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మండుతున్న ఎండల సమయంలో పలు మండలాల నుండి ప్రజలు తమ అవసరాలు నిమిత్తం జిల్లా కేంద్రానికి చేరుకున్న సమయంలో తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, జిల్లా యంత్రాంగం సహకారంతో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేస్తామని సితక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి దేవ్ రాజ్, ఎం పి డి ఓ రామక్రిష్ణ, ఎం పి ఓ రహీం, ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతర పట్టా భూమి ఇసుక క్వారీలను నిలిపివేయాలి

ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి కిలో మీటరు దాటి మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించాలి.

ఆదివాసి ఇసుక సొసైటీ ఫెడరేషన్

నాయకులు ఈసం రాజు .సుభద్ర

ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్ గిరిజన ప్రాంతాలలో 1/170 యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నటువంటి గిరిజన ఇతర పట్టా భూమి ఇసుక క్వారీలను తక్షణమే నిలిపివేయాలని బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత ఆదివాసి ఇసుక సొసైటీల ఫెడరేషన్ జిల్లా నాయకులు ఈసం రాజు. సుభద్రాలు డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ఇసుక సొసైటీల ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద నుండి ర్యాలీ గా బయలుదేరి ఐటీ డి ఏ కార్యాలయం ఎదుట 163 వ జాతీయ రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఐటిడిఏ ఎస్ఓ రాజ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన ఇసుక సొసైటీ నాయకులు సుభద్ర. ఈసం రాజులు మాట్లాడుతూగిరిజన ఇసుక కోఆపరేటివ్ సొసైటీల కొరకు జరిగిన సర్వే రిపోర్ట్ లను అనుసరించి తక్షణమే డి ఎల్ ఎస్ సి నిర్వహించాలి కోరారు.గరిజన ప్రాంతాలలో 1/70 యాక్ట్ కు విరుద్ధంగా జరుగుతున్నటువంటి గిరిజనేతర పట్టా భూమి ఇసుక క్వారీలను తక్షణమే నిలిపివేసి, కారకులపై చర్యలు తీసుకోవాలినీ కోరారు.గిరిజన ఇసుక కో ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వం నిర్ణయించిన క్యూబిక్ మీటర్ కు 220 రూపాయలను 450 రూపాయలకు పెంచాలి డిమాండ్ చేశారు.గిరిజన ఇసుక కో ఆపరేటివ్ సొసైటీ లకు ఐటీడీఏ ద్వారా యంత్రాలను సమకూర్చి ఇసుక క్వారీ నిర్వహణ చేపట్టాలి అన్నారు.సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో కిలో మీటరు దాటి మైనింగ్ కార్యకలాపాలను జరపాలినీ గతం లో నడిచిన ఇసుక సొసైటీ బిల్ లు తక్షణమే చెల్లించాలినీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ఇసుక సొసైటీల ఫెడరేషన్ములుగు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

ప్రావీణ్య



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల21,23న నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల సంబంధించిన పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆవిష్కరించారు.ఈసందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 21 శుక్రవారం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ నందు , ఈనెల23న పరకాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు అలాగే ఎంజీఎం నందు ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు.ఈ నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ' గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్ ' సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలంటరీ ల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాము. 18 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105, కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108, బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438, అలువల పృథ్వి 7993997791, ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136, మునిగాల రాంప్రసాద్ 9959966257, SK ముస్తఫా 8639865411, ఊరటి రవికుమార్ 9885795510, మోడం రాజశేఖర్ 9000363432, మండల భూపాల్ 9955004419, అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.


## బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం..



మెదక్ జిల్లా ప్రతినిధి 19 మార్చ్ సాక్ష్యం: ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ అగ్రనేతలు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గార్ల చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు.ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు.ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు.

# అటవీ జంతువులవేటగాళ్ళు అరెస్ట్

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్



నర్సంపేట మార్చి19 ( సాక్ష్యం న్యూస్ ) : పాఖాల అభయారణ్యంలో వన్యప్రాణులను వేటాడి మాంసం తరలిస్తున్న ఐదుగురు వేటగాళ్ళను అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లునర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్ తెలిపారు.ఈసందర్భంగా రేంజ్ ఆఫీసర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పాకాల అభయారణ్యంలో నిందితులు అటవీ జంతువులను వేటాడి మాంసం విక్రయిస్తుంటారు.ఈక్రమంలోనే మార్చి 16 ఆదివారం పాకాల చెక్ పోస్ట్ సమీపంలో నర్సంపేట నుండి కొత్తగూడ వెళ్తున్న ఆర్టీసీ బస్సును చిలుకమ్మ నగర్ వైపు నుండి నర్సంపేటకు వస్తున్న ఆటో ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి కాలుకు గాయాలయ్యాయి. కాగా ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ కండక్టర్ కిందికి దిగి చూడగా ఆటోలో అడవి జంతువుల మాంసం, చనిపోయిన సాంబర్ జింక గుర్తించారు. దీనితో భయపడిన ఆటోలోని ఆరుగురు వ్యక్తులు సాంబర్ జింక అక్కడే పడవేసి పరారయ్యారు.కాగా నిందుతులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సాంబార్ జింకలను వేటాడినందుకు ఖానాపురం మండలం ఆశోక్ నగర్ కు చెందిన ఇమ్మడి యాకన్న గాయపడి చికిత్స పొందుతున్నందున మిగితా వారిలోచిలుకమ్మనగర్ కు చెందిన బంగారి సుమన్ , కొత్తగూడ మండలం మొండ్రాయిగూడెంకు చెందిన యాలం బాబురావు ,చిలుకమ్మ నగర్ కు చెందిన ఈస్లావత్ సుధీర్, అశోక్ నగర్ కు చెందిన రాయపురం సురేష్ ,చిలుకమ్మనగర్ కు చెందిన పాయం పవన్ లను అరెస్ట్ చేసి మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు వివరించారు.

## వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి



చిట్యాల మార్చి 19(సాక్ష్యం);చిట్యాల పట్టణంలోని ఆదర్శ రైతు కొనతం సత్తిరెడ్డి వ్యవసాయ క్షేత్రం ను సందర్శించిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతు సాగు చేస్తున్నటువంటి పంటల వివరాలను నీటి వనరుల సంరక్షణ రైతు తీసుకున్నటువంటి జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరము రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గడంతో వరి పంట వేసిన రైతులు ఇబ్బంది పడుతున్నారు దీనిని దృష్టిలో పెట్టుకుని వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ తక్కువ నీటి వినియోగించుకునే మెట్ట పంటలను పండ్లు కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలియజేయడం జరిగింది అదేవిధంగా నీటి వనరులను కాపాడుకోవడానికి ఫామ్ ఫాండ్స్ ఏర్పాటు చేసుకొని సూక్ష్మ ,బిందు సేద్యం ద్వారా పంటలను సాగు చేసుకునే విధంగా రైతులు సమాయత్తం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి,ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి ,ఉపతహసిల్దార్ విజయ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,అర్ ఐ జానీ షరీఫ్,ఏపీఓ శ్రీలత,హార్టికల్చర్ అధికారి శ్వేత కృష్ణకుమారి మనిషా వాసుదేవ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమం, ఆస్పత్రిలో అల్పాహారం పంపిణీ



కోదాడ మార్చి 19 (సాక్ష్యం) వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో అభిజ్ఞ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు కాటేపల్లి ప్రదీప్ కుమార్ గారు నాగ శ్వేత, నాయనమ్మకాటేపల్లి సీత, అమ్మమ్మకొండపల్లి జ్యోతిలు బుధవారం రాధాకృష్ణ అనాధ ఆశ్రమంలో, గవర్నమెంట్ హాస్పటల్ కార్మికులకు, రోగులకు అల్పాహార పంపిణీ చేశారు. వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ జల్లా జనార్ధన్, పైడిమర్రి సతీష్, గూండా ప్రవీణ్, వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ జిల్లా జనార్దన్ రావు, సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుముర్లపూడి శ్రీహరి, ఓరుగంటి పాండు పాల్గొన్నారు

## రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి: గోలి మధుసూదన్ రెడ్డి

చిట్యాల మార్చి 19(సాక్ష్యం);పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి కాలువలను సత్వరమే పూర్తి చేసి సాగునీరు అందించాలి అని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. చిట్యాల పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో బుధవారం నాడు ఎండిన వరి పొలాలను బిజెపి కిసాన్ మోర్చా పొలం బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎండిన వారి పంట పొలాలను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ. గర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయి నీళ్లు లేక పంట పొలాలు పూర్తిగా పోయిన అన్నదాతలను గుర్తించి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఫసల్ బీమా యోజన పథకం ఈ రాష్ట్రంలో ప్రవేశ పెట్టకపోవడంతో పంటలు పైథాన్ గానికి తీవ్ర నష్టం వాటిలిందని వాపోయారు. ఇప్పటికైనా పసల్ బీమా యోజనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థాయిలో అధికారులు గ్రామాలలోకి వెళ్లి నష్టపోయిన వరి పంటలను పరిశీలించి అంచనావేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్,నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జి నకిరికంటి మొదలయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహలింగం యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న కిసాన్,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, అంశాల అనిల్ కుమార్,పల్లె వెంకన్న గౌడ్,చంద్రారెడ్డి,రామరాజు నాగరాజు,కన్నెబోయిన మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారంతో వ్యవసాయమార్కెట్ అభివృద్ధికి కృషి చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



కోదాడ మార్చి 19 (సాక్ష్యం)కోదాడ పట్టణ లక్ష్మీ పురం లో బుధవారం , వ్యవసాయం మార్కెట్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని కమిటి చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూచనలు సలహాలు సహకారం తో మార్కెట్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.వ్యవసాయ మార్కెట్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న మండల లో మండలానికి ఒక రోజు చొప్పున పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు పశువులకు పరీక్షలు చేయించి సంబంధిత డాక్టర్ ల తో కావలసిన మందులు రైతులకు అందిస్తున్నామన్నారు రైతులు వ్యాపారస్తులు నేరుగా పశువుల సంతలోనే అమ్మకాలు కొనుగోలు వ్యాపారాలు చేసుకోవాలన్నారు అందరూ సహకరిస్తేనే సంతకు పూర్వం వస్తుందని సంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్ మెంబెర్స్ మల్లు వెంకట్ రెడ్డి రాపాలి శ్రీను గ్రేడ్ వన్ రాహుల్ నాయకులు సైదాబాబు డాక్టర్ పెంటయ్య

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య




పాలకుర్తి, మార్చి 19, (సాక్ష్యం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ముందుకు సాగుతున్నారు.మృతుడు గాదెపాక ఎల్లయ్య కుటుంబానికి మండల కేంద్రంలోని ఎస్ .సి కాలనీ కి చెందిన గాదెపాక ఎల్లయ్య అనారోగ్యంతో ఈ నెల 9వ తేదీన మృతి చెందగా వారి కుల పెద్ద మనిషి గాదెపాక యాదగిరి అభ్యర్థన మేరకు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం ఎల్లయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి కుమారుడు గాదెపాక (రిజిస్టర్)సోమన్న కు 10 వేల రూపాయలు అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు సునీత , సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె యాకయ్య, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, బురుక కుమార్, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, పసులాది ఐలయ్య, పసులాది ప్రశాంత్, గాదెపాక రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశం



మెదక్ జిల్లా ప్రతినిధి 19 మార్చ్ సాక్ష్యం హాఫిజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలు రాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది, దీని ద్వారా స్సీ, st, బీసీ, మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5లక్షల నిరుద్యోగ యువతి, యువకులకు 3నుండి 4లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది, స్వయం ఉపాధి అవకాశాలు, మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సరించిదని హాఫిజ్ మొల్సాబ్ తెలిపారు, దీని వల్ల నియోజకవర్గం లొ 4వేల నుండి 5వేల నిరుద్యోగులకు లబ్ది చేకూరానుందని ఆయన అన్నారు, కావున మెదక్ జిల్లా లోని యువతి, యువకులు అందరు దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. ఈ పథకం ప్రవేశ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి హాఫిజ్ మొల్సాబ్ ధన్యవాదములు తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు



సాక్ష్యం న్యూస్,జనగామ జిల్లా బ్యూరో బీ.సీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలోనే కాదు పార్లమెంట్ లో కూడ ఆమోదం అయ్యే వరకు విశ్రమించేది లేదని తేల్చి చెప్పి మరోసారి తన పోరాటపటిమని చాటిన సియం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువతని విస్మరించిది. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత జీవితాల్లో వరస నోటిఫికేషన్లు పారదర్శకమైన ఫలితాల వెలువడితో బంగారు పంట పండిస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం. అసెంబ్లీ లో బీ.సీలకు స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదానికి కృషి చేసిన సి.యం రేవంత్ రెడ్డి కి, ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విడుదల చేసిన ఎన్నికల మేనిపెస్టో లో ఎవయితే అంశాలు ప్రస్తావించరో అవే అంశాలని ఒక్కొక్కటి గా వాటి అమలు కి కృషిచేస్తున్న తీరు ప్రశంసినీయం అని, భవిష్యత్తు లో రేవంత్ రెడ్డి నాయకత్వం లో అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందని అన్నారు.అభివృద్ధి ప్రదాత జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి లనాయకత్వంలో బచ్చన్నపేట మండల అభివృద్ధి సాధ్యమని అన్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరో; జనగామ జిల్లా మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామానికి చెందిన, నిరుపేద యాదవ సామాజిక వర్గానికి చెందిన కావటి సిద్ధులు మెద నరాలకు సంబంధిత వ్యాధితో చాలా రోజుల నుండి బాధపడుతున్నట్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ గారి దృష్టికి రాగానే,వెంటనే బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తెలుపగా,వెంటనే స్పందించిన వారు వైద్య ఖర్చులకు లక్ష డెబ్బై ఐదు వేలరూపాయల 1,75,000) ఎల్ఓసి ని మంజూరు చేయించారు. అట్టి ఎల్ వో సి మంజూరు పత్రాన్ని బాధితునికి ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ' మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ గార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో చౌడారం మాజీ ఎంపీటీసీ సభ్యులు సలెంద్రీ శ్రీనివాస్, జనగామ మాజీ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి యాదవ్,జనగామ సీనియర్ నాయకులు జాయ మల్లేష్,ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే



మల్కాజిగిరి, అల్వాల్ మార్చ్ 19 (సాక్ష్యం న్యూస్) మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో కొత్త బస్సు రూట్లను ఏర్పాటు చేయాలని, ఆర్.టీ.సి రద్దు చేసిన కొన్ని రూట్లలో సర్వీసులను పునరుద్ధరించాలని, అదే విధంగా బస్సు షెల్టర్లు కూడా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో రోజు రోజుకు ఆర్.టీ.సి బస్సు సౌకర్యాలను వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతన్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఇదివరకే ఆర్.టీ.సి అధికారులకు, సంబంధిత మంత్రి కి గతంలోనే సమస్య తీవ్రతను వివరిస్తూ వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మరోసారి సమస్యను గుర్తు చేస్తూ వినతి పత్రం అందజేశారు.

# వాతావరణం మార్పులకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

* వడదెబ్బ, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రాస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో విస్తృత ప్రచారం కలిగించాలి
* జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 19 సాక్ష్యం న్యూస్ ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారిలతో జిల్లాస్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తు వడదెబ్బ నుండి ఎలా చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అన్ని సాధనాల ద్వారా విస్తృత ప్రచారం కలిగించి ఎండ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిప ల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలకు సమయం లో మార్పులు చేసి వారికి కావలసిన త్రాగునీరు, ఓఆర్ఎస్ తదితర వసతులు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.జిల్లాలోని పశుసంవర్ధక శాఖ అధికారులు పశు సంపద సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలకు తెలియపరచాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ సంబంధిత అధికారులతో సమన్వయ పరచాలని సూచించారు. నిత్యం అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.దాదాపుగా ఉదయం 11 గంటల లోపు వ్యవసాయ మున్సిపల్ గ్రామపంచాయతీ తదితర సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్, తదితర మందులు ముందస్తు గా సిద్ధం చేసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్స్, జన సంద్రాలు కలిగిన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఎండ దెబ్బ వలన ఎవరికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల నివేదిక ప్రతినిత్యం జిల్లా అధికారులు సంబంధిత సిబ్బందికి తెలియపరచాలని సూచించారు.ఈ సమావేశం అనంతరం ఎండ దెబ్బ నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఏ ఓ విజయనిర్మల, ఉద్యానవ, శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా బడ్జెట్‌ను సవరించాలి

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : రాష్ట్ర బడ్జెట్ అంకెల్లో గొప్పగా కనిపిస్తున్నప్పటికీ ఆచరణలో కేటాయింపులను చూస్తే ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా లేవని ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా బడ్జెట్ సవరించాలని అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత బడ్జెట్ కేటాయింపులపై ఖర్చులపై ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మూడు లక్షల నాలుగువేల తొమ్మిది వందల అరవై ఐదు కోట్ల రూపాయలు బడ్జెట్ అంకెల్లో గొప్పగా కనిపిస్తున్నప్పటికీ ఆచరణలో కేటాయింపులను చూస్తే ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా లేవని విమర్శించారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజల ఆశలను అడియాశలు చేసిందన్నారు. ఈ క్రమంలో ఈ బడ్జెట్ లోనైనా హామీలన్నీ అమలయ్యే విధంగా కేటాయింపులు ఉంటాయని ఆశిస్తే ప్రజలకు శఠగోపం పెట్టారని ఆరు గ్యారెంటీలను అరకొర అమలుచేసి ప్రచారా ఆర్భాటం చేస్తున్నారని అలాగే 42 శాతంబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అసెంబ్లీలో తీర్మానం చేసి బడ్జెట్లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయ రంగానికి కేవలం 24,439 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వాస్తవ సాగుదారులకు నేటికీ 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాదని రైతు భరోసా రైతుల ఎకౌంట్లో పడలేదని ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ రైతులందరికీ వర్తింపజేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారాన్ని నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా గత బడ్జెట్ ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేసి ఎన్నికలు వచ్చిన హామీలన్నీ అమలయ్యే విధంగా బడ్జెట్ సవరణలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

## బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరో: తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా బుధవారం రోజున పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి, స్వీట్లు పంచారు. పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి, తీసుకొచ్చిన బిల్లు చరిత్రాత్మక నిర్ణయం అని ,కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీల జనాభా 56% శాతం గా తేల్చారని అన్నారు, ప్రజల సంక్షేమం కొరకు సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు, పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారులు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్యా భాస్కర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, పాలకుర్తి మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, ఒబిసి సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్, డాక్టర్ మేడారపు సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, ముఖ్య నాయకులు పెనుగొండ రమేష్ పన్నీరు వెంకన్న, చిలువేరు సంపత్, నల్లమాస రమేష్, గాదెపాక ఎల్లయ్య, గుడ్ల వెంకన్న, ఐలయ్య, నీరటి చంద్రయ్య, చింతం వెంకన్న, భూమండ్ల దండయ్య, చిలువేరు బాలరాజు, బాలసాని యాకయ్య గాయాల రవి, కొత్త ఇంద్రా రెడ్డి, కోల వేణు, గుగులోత్ రవి, సంగి వెంకన్న, శైలేంద్ర శ్రీనివాస్, సోమ శ్రీకాంత్, తాళ్లపల్లి వెంకన్న, గుగులోత్ యాకుబ్ భేటి కుమార్, వీరమల్ల వెంకన్న, పులి నాగరాజు లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది..




బిఆర్ఎస్ పార్టీ వారికి కంటి మీద కునుకు లేకుండా చేసింది ఈ బడ్జెట్.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు ₹3,04,965 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం పాటిస్తూ, ప్రజలకు ఆర్థిక స్థైర్యాన్నిస్తూ, ఇతర రాష్ట్రాల కు స్ఫూర్తి దాయకంగా ఉంది అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కెల్లా ఇది అత్యున్నతమైన బడ్జెట్ అని ఆయన అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ శాసనసభలో ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి సూచికగా ఉంటూ న భూతో న భవిష్యత్ గా ఉందనీ, ఇంత అత్యుత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం వలన బిఆర్ఎస్ పార్టీ వారికి కంటిమీద కునుకు లేకుండా పోయిందని రాజేశ్వర రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సునిశిత దృష్టితో పలుమార్లు క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆలోచించి, ఈ బడ్జెట్ లో అతిముఖ్యమైన రంగాల వారికి మునుపెన్నడూ లేనివిధంగా షెడ్యూల్ కులాల సంక్షేమానికి, పంచాయతీరాజ్ & గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయం, నీటిపారుదల రంగాలకు, ఎలక్ట్రిసిటీ & సాంప్రదాయ & ఇతర ఇంధనాలకు,, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి, ఆరోగ్య రంగానికి, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, రోడ్లు & భవనాల అభివృద్ధికి, పౌర సరఫరాలకు, మైనార్టీ సంక్షేమం కోసమే కాకుండా ఇంకా అనేక రంగాలకు సమృద్ధిగా తగిన నిధులు కేటాయించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన తెలియజేశారు.ఈ బడ్జెట్ లో గ్రామీణ పునరుద్ధరణ, వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థను బలపరచడం, ప్రాథమిక సేవల పై సంపూర్ణ ప్రాధాన్యత నిచ్చి. విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత మరియు యువజనుల సంక్షేమానికి సంబంధించి విస్తృత కేటాయింపులు జరపడమనేది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతిబింబిస్తున్నాయి అని చెప్పవచ్చని చకిలం అన్నారు.. పర్యావరణ సంరక్షణ, చేనేత వంటి సాంప్రదాయిక రంగాలకు కూడా మద్దతు ఇవ్వడం ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే లక్ష్యం కూడా ఈ బడ్జెట్లో స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు.ఒక పక్క ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఉన్నా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేటాయింపులు జరపడం, అదే విధంగా నీటిపారుదల, విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, లాంటి రంగాలకు కూడా తాము చెప్పిన విధంగా బడ్జెట్ లో పూర్తిస్థాయి కేటాయింపులు జరపడం అనేది ప్రభుత్వం తమకు ఈ వర్గాల పట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధిని తెలియజేస్తుంది అని ఆయన అన్నారు.మొత్తానికి ఈ బడ్జెట్ ను పరిశీలిస్తే తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి, సమతుల్య పురోగతిని ఈ బడ్జెట్ నిర్ధారిస్తుంది అని తెలిపారు. ఈ ప్రణాళికల అమలు ద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో మరింత ఎదగడానికి సహాయపడుతుంది అని చకిలం రాజేశ్వర రావు అన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



సాక్ష్యం న్యూస్, శివంపేట.శివంపేట మండల కేంద్రంలోని చెంది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చండీలో ఒకటవ తరగతి విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు .ఈ బ్యాగులను రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్ న్యూఢిల్లీ వారు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సురేందర్, మరియు సీనియర్ఉపాధ్యాయులు దయానంద రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప మేడం ,ఉపాధ్యాయులు జీవరత్నం, నారాయణ రావు, వరగంటి సంతోష్ కుమార్ లువిద్యార్థినీ విద్యార్థులు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మార్పు మార్పు అంటేనే కాంగ్రెస్ పార్టీ



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరో బీసీ ,ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించడంతో బుధవారం రోజున ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా సంబరాలు జరుపుకుంటున్న సమ యం ఇతని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈరోజు బీసీ ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయనున్నదని తెలియజేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు.

## ఒక్కటే నెలలో రెండుసార్లు ట్రాన్స్ఫారం దొంగతనం



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరో జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం చిన్నరామచర్ల రోడ్డుకు గత 15 రోజుల క్రితం ట్రాన్స్ఫర్ దొంగతనం గురికాగా బుధవారం రోజున మళ్లీ దొంగలు పడ్డారు. ఒకటే ఉన్న ట్రాన్స్ఫారం ను రెండు సార్లు దొంగతనం చేశారు. భూగర్భ జలాలు లేక అంతంత మాత్రమే నీళ్లు పోస్తున్న ఈ సమయంలో ఈ విద్యుత్ ట్రాన్స్ఫారంను దొంగలు ఎత్తుకుపోవడం వల్ల పొలాలు పూర్తిస్థాయిలో ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వాలు అధికారులు ఎండిపోయిన పంటల రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతులు పూర్ణ శ్రీనివాస్ రెడ్డి, బొట్టు సుధాకర్,పూర్ణ శ్రీనివాస్ రెడ్డి రైతులు కోరుతున్నారు.

## సీఎంచిత్రపటానికి పాలాభిషేకం



మల్కాజ్గిరి, అల్వాల్ మార్చ్ 19 (సాక్ష్యం న్యూస్) మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు అల్వాల్ తెలుగు తల్లి కూడలి వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటానికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు.తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు, ఎస్సీ వర్గీకరణకు భద్రత కల్పిస్తూ బిల్లు ప్రవేశ పెట్టి సభ్యుల ఆమోదం పొందినందుకు బొల్లారం133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొని చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## రావి ఆకుపై వినూత్న చిత్రంతో సునీత విలియమ్స్‌కు స్వాగతం

దివి నుండి భువికి ...సేఫ్ గా ల్యాండ్ అయిన సునీతా విలియమ్స్.



నారాయఖేడ్ నియోజకవర్గం మార్చ్ 19( సాక్ష్యం న్యూస్ )దీర నారి సునీత అంతరిక్షం నుండి భూమి పైకి వచ్చిన సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ వినూత్నంగా రావి ఆకుపై సునీతా విలియమ్స్ చిత్రాన్ని ఆకుపై మలిచి వినూత్నంగా స్వాగతం తెలియజేస్తూ పసి పాప తొమ్మిది నెలలు తల్లి గర్భంలో ఉండి ఎలా బయట పడుతుందో సునీతా విలియమ్స్ 9నెలల తర్వాత భూమిని చేరుకుంది.చాలా ఆనందంగా ఉంది .

## సి.యం రేవంత్ రెడ్డి నిర్ణయం చరిత్రాత్మకం



సాక్ష్యం న్యూస్,జనగామ జిల్లా బ్యూరో:బీ.సీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలోనే కాదు పార్లమెంట్ లో కూడ ఆమోదం అయ్యే వరకు విశ్రమించేది లేదని తేల్చి చెప్పి మరోసారి తన పోరాటపటిమని చాటిన తెలంగాణ సియం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం రోజున మాట్లాడుతూ నిరుద్యోగ యువత జీవితాల్లో వరస నోటిఫికేషన్లు పారదర్శకమైన ఫలితాల వెలువడితో బంగారు పంట పండిస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం.సోమవారం అసెంబ్లీ లో బీ.సీలకు స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదానికి కృషి చేసిన సి.యం రేవంత్ రెడ్డి, ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి,అభివృద్ధి ప్రదాత జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పాలన అంటేనే ఇది ప్రజాపాలనని నిరూపించుకుందని అన్నారు. చెప్పిన విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేదవారికి చేరే విధంగా కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేదవాడి ఇంటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేర్చబోతుందని తెలియజేశారు. ఇంకా రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి, పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అని తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



మెదక్ జిల్లా ప్రతినిధి 19 మార్చి సాక్ష్యం నిన్న జరిగినటువంటి అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది . వర్గీకరణ పోరాట ఫలితం వెనక ఎన్నో కష్టనష్టాలు ఎన్నో అవమానాలు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 30 ఏళ్ల గా శ్రమపడుతూ ఎన్నో కేసులను సైతం భరిస్తూ ఎంతోమంది ప్రాణ త్యాగాలను లెక్కచేయకుండా చేసిన పోరాట ఫలితమే ఈనాడు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలయ్యేందుకు కృషి చేసింది గత ప్రభుత్వంలో జైలుకు సైతం పంపిన భయం పట్టు వదలకుండా కృషి చేసిన ఘనత ఒక్క మందకృష్ణ అన్నగారికి దక్కింది గత ముఖ్యమంత్రి కెసిఆర్ గారు నిండు అసెంబ్లీలో మందకృష్ణ వల్ల ఏబిసిడి వర్గీకరణ కాదు అని వేంగంగా మాట్లాడిన తీరు నేటికి కూడా మరువ లేకుండా ఉంది కానీ అదే అసెంబ్లీలో ఇప్పుడు ఆయనే కనపడకుండా పోవడం చోద్యం ప్రజలు ఆ విధంగా ఆయనకు బుద్ధి చెప్పారు కానీ సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణ అంశం రాష్ట్రాలకు అప్పజెప్తున్నామంటూ రాష్ట్రాలకు అధికారం ఇవ్వగానే నిండు అసెంబ్లీలో నేటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు స్పందిస్తూ తెలంగాణలో మొట్టమొదటిసారిగా మేమే వర్గీకరణ చేసి తీరుతామని హామీ ఇవ్వడం జరిగింది రెండు నెలల్లో రిటైర్డ్ ఆఫీసర్ షమీం అత్తర్ గారిచే కమిటీ వేసి కమిటీ చేత వర్గీకరణ అంశం అధ్యయనం చేపట్టారు దానికి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు మరి చెప్పిన విధంగానే నేడు ఏబిసిడి వర్గీకరణ అమలు చేసి చరిత్రలో నిలిచిపోయేలా నిర్ణయం తీసుకున్న మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ అన్న గారికి దక్కింది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం గా మాదిగల పక్షాన ఉన్నానని దీనికి నిదర్శనం మరి వర్గీకరణ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా చనిపోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మరియు రాజీవ్ యువవికాసం వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని నిన్న అసెంబ్లీలో చెప్పడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో చారిత్మాక నిర్ణయాలు తీసుకుంటూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రజల మననలు పొందుతున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రటరీ గిద్దకింది ప్రవీణ్ కుమార్ గారు 27వ వార్డు ఇంచార్జ్ అయితారం ప్రభాకర్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అస్త్రాగళ్ల బాలరాజు సిద్ధి రాములు అక్కముల కుమార్ రవి వర్మ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నారాయఖేడ్ మార్చ్ 19( సాక్ష్యం న్యూస్ ) తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు మరియు తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది అదేవిధంగా శాస్త్రీయంగా ఓబీసీల సంఖ్యను లెక్కించి వారి సమాన భాగస్వామ్యాన్ని నిర్ధారించేందుకు 42% రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం జరిగింది మరియు యువ వికాస్ పథకం ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు ఈ పథకం ద్వారా షెడ్యూల్ కులాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలు అందిస్తుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ వివా వికాస పథకంలో భాగంగా అన్ని కులాల వారి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుంది దీనిలో కనీసం 60% నుండి 80% సబ్సిడీ కూడా అందిస్తుంది కావున మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి. పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ పిలుపు మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి.పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ లో చిత్ర పాఠానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిసి చేర్మెన్ షాదుల్ సాబ్. శంకర్ సెట్ మున్సిపాలిటి మాజీ వైస్ చేర్మెన్.అశోక్ రెడ్డి pacs చేర్మెన్ రమేష్ చౌహన్.శంకర్ ముదిరాజ్ శ్రీకాంత్ రెడ్డి.తోసిఫ్.మజర్.పవన్. శ్రీనివాస్ రెడ్డి.విఠల్ రెడ్డి. పందరి రెడ్డి.రాంరెడ్డి. ఆనంద్. నెహ్రు.శ్రీనివాస్ రాథోడ్. సంగ్రామ్.కిషన్ రాథోడ్. శంకర్ నాయక్. కాషాయ్య.మాణిక్యం.విష్ణువర్ధన్ రెడ్డి సురేష్.మాధవ్ రావు. అంజయ్య తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

బుధవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 49 పంది ముఖ్యపర్యవేక్షకులు 49 మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతోపాటు ఏ ఎన్ ఎం ,ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ తో అందుబాటులో ఉండాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు.మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి , డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కే అరుణ, డీఎంహెచ్ఓ డాక్టర్, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం ప్రార్ధన సమయానికి

**చండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి.!**


**రాధాకృష్ణ!!**



సాక్ష్యం న్యూస్, శివంపేట.శివంపేట మండల కేంద్రంలోని చండీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకృష్ణ శివంపెట్ మండలం లోని వివిధ పాఠశాలలను తనిఖీ చేశారు .చండి ఉన్నత పాఠశాల గోమారం ఉన్నత పాఠశాలను పరిశీలించారు అనంతరంపదవ తరగతి పరీక్ష కేంద్రాలు వీటిలో గల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో తోపాటు వివిధ ప్రాథమిక పాఠశాల లను కూడా సందర్శించారు.ఆయన వెంట మండల విద్యా శాఖ అధికారి కె, బుచ్యా నాయక్ , ఉన్నారు . ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మన మెదక్ జిల్లాకుమంచి పేరు తేవాలని అభిలషించారు.అలాగే మెడిసినల్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసిన గోమారం ఉన్నత పాఠశాల సిబ్బందిని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ అభినందించారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

* మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
* రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..



మెదక్ జిల్లా ప్రతినిధి 19 మార్చ్ సాక్ష్యం ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా జనాభా లెక్కల ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మండల నాయకులు సుప్రబాత్ రావు, యాదగిరి, రమేశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, చిన్నశంకరంపేట మండల నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, నార్సింగి మండల అధ్యక్షులు, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకర్, సిద్దయ్య, హావేళిఘణపురం మండల నాయకులు లక్కరు శ్రీనివాస్, యువజన జిల్లా అధ్యక్షులు పరుశురాం గౌడ్, మెదక్ పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ లు మేడి మధుసూదన్ రావు, ముస్లాపురం రాజలింగం, ఆవారి శేఖర్, ప్రవీణ్ గౌడ్, రాగి అశోక్, లక్ష్మి నారాయణ గౌడ్, బొద్దుల క్రిష్ణ, వసంత్ రాజ్, సమీయొద్దిన్, గోదల సాయి, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మంగ మోహన్ గౌడ్, భూపతి యాదవ్, మహిపాల్, సుభాష్ చంద్రబోస్, ముజాబ్ అలీ, లల్లూ, పెద్ద అహ్మద్, దేవులా, టి. రాము, కొండ శ్రీను, వెంకటనారాయణ, రితీష్, దయాసాగర్, గాడి రమేశ్, మైసన్, అమీర్, ఉమర్, సాధిక్, ప్రభాకర్, ప్రవీణ్, మహిళా కాంగ్రెస్ జి ల్లా జనరల్ సెక్రెటరీ పడిగే స్వరూప లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ ల కళ సాకారమైంది...**

నూతన భవనం నిర్మాణం ప్రారంభించడం సంతోషకరం మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల కళ సాకారమైందని, మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనం ను ప్రారంభించడం సంతోషకరం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఎమ్మెల్యే రోహిత్ ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్ లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు శాలువా కప్పి, మెమోంటో తో ఘనంగా సత్కరించారు.

**కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరం...**

కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిది అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం హావేళి ఘణపురం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

## పదో తరగతి పరీక్షా ఫలితాలలో 100శాతం ఫలితాలు సాధించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 19 సాక్ష్యం న్యూస్: పదో తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100% ఫలితాలు సాధించాలని మరిపెడ జెడ్పిపిఎస్ హెచ్ఎం అనంతరావు కోరారు. మున్సిపల్ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షతన 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే స్పెషల్ టెస్టులు, గ్రాండ్ టెస్ట్, ఓఎంఆర్ విధానంలో ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా రాసి ఉన్నారని, ఈ అనుభవంతో ఫైనల్ ఎగ్జామ్స్ కూడా బాగా రాసి 100% ఉత్తీర్ణులవుతారని అన్నారు. పరీక్షలలో విద్యార్థులు సమయపాలన పాటించాలని కోరారు. పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశానికి విచ్చేసిన రేపల్లె యాదయ్య శాంతినికేతన్ పాఠశాల అధిపతి మరియు మరిపెడ మాజీ ఉపాధ్యాయులు మరిపెడ పాఠశాలకు 7000 రూపాయల ఖరీదైన 10 కుర్చీలను బహుకరించారు. అలాగే పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు మరియు ఏ కళాశాలలో చదివితే ఆ కళాశాలకు సంబంధించిన యూనిఫామ్ అందజేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వారి దాతృత్వాన్ని ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తగు సూచనలు, సలహాలు అందజేశారు. అలాగే విద్యార్థులకు హాల్ టికెట్ మరియు ఎగ్జామినేషన్ కిట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్ , స్వప్న, శౌరి ,రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు సారయ్య, సురేష్, జహెదా, బాబు రావు, అనిత రాజకుమారి, సుధ, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్ లు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అర్హులైన యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలి**
**మరిపెడ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 19 సాక్ష్యం న్యూస్ తెలంగాణ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా, కనీ వినీ ఎరుగని రీతిలో రూ.6 వేల కోట్లతో సుమారు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టడం ఎంతో శుభ పరిణామం అని, దీనిలో భాగంగానే ప్రభుత్వం నుంచి ఈ నెల 17వ తారీఖు నుండి వచ్చే నెల 5వ తారీఖు వరకు అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్యాటగిరీ1 కింద రూ. లక్ష వరకు రుణం అందించి 80 శాతం రాయితీ ఇస్తుందని, క్యాటగిరీ 2 కింద రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుందని వివరించారు. క్యాటగిరీ 3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయంతో గిరిజన, హరిజన, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల యువతీ, యువకులు అర్హులైన వారందరూ ఈ నెల 17వ తారీఖు నుండి వచ్చే నెల ఏప్రిల్ 5వ తారీకు వరకు దరఖాస్తు వెబ్సైట్: హెచ్‌టీటీపీఎస్://టీజీవోబీఎం ఎంఎస్. సీజీజీ. జీవోవి. ఇన్ చేసుకుని 4 లక్షల వరకు ఋణాలు తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి యువత శ్రేయస్సు, ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన ఇదొక గొప్ప, మంచి సదావకాశం, ఇంతటి బృహత్తర కార్యక్రమానికి అర్హులైన యువతను భాగస్వామిగా చేసి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ప్రజా ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ కు, కేబినేట్ మంత్రి వర్గానికి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కి తెలంగాణ యువత తరుపున హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు మరిపెడ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



సాక్ష్యం న్యూస్,జనగామ జిల్లా బ్యూరో జనగామ జిల్లా దేవరప్పుల మండలం,చిప్పరాళ్ల బండ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా నర్సింహానీలమ్మ దంపతుల కుమారుడు భూక్యా సంపత్‌సౌందర్యల వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ధరావత్ యాకన్న,నల్లకుంట తండా అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్,నాయకులు గుగులోత్ రాజేందర్,బానోత్ భాస్కర్,జరుపుల శ్రీకాంత్,భూక్యా నర్సింహ,దారావత్ రవి,భీమా,హేమసింగ్,సోమన్న, మాసంపల్లి మహేందర్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,సుడిగాలి నరేష్,తోటకూరి రమేష్,గోడిశాల శ్రీనివాస్,మాజీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, పత్తేపురం శేఖర్,తోటకూరి మహేష్,లోడంగి రాజు,తదితరులున్నారు.

## పాలకులు మారిన మారని ఎంజీఎం హాస్పిటల్ దుస్థితి

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట మార్చి19( సాక్ష్యం న్యూస్ ) :పాలకులు మారిన, పరిస్థితులు మారని ఎంజీఎం హాస్పిటల్ పరిస్థితులపై వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ చేపట్టిన మహా ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందేర్ రెడ్డి పార్టీ రాష్ట్ర, జిల్లా, ముఖ్య నాయకులతో కలిసి బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా

బీజేపి జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాణాప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ఎంతో మంది పేదవారు నర్సంపేట ప్రాంతం నుండి వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ లో చేరడం జరుగుతుందన్నారు. కానీ హాస్పిటల్ లో కావలసిన సదుపాయాలు లేక హాస్పిటల్ లో పట్టించుకునే వారు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే అక్కడ సరిగ్గా వైద్యం అందగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఉండవలసి వస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉంటూ ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే సరైన సదుపాయాలు లేక తన ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని తెలియక పేద ప్రజలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలకులు స్పందించి ఎంజీఎం ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ , కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొంది గెజిట్ నోటిఫికేషన్ జీవో రావాల్సి



సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంరాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందే గజిట్ నోటిఫికేషన్ జీవో రావాల్సిఉన్నది మరియు రాజీవ్ యువ వికాస పథకం కూడా అప్లికేషన్ తీసుకోవడం జరుగుతుంది దీనికి కావలసినటువంటి క్యాస్ట్ సర్టిఫికెట్ ఎస్సీ మాల తీసుకోవాలన్న మనీ పైన తీసుకోవాలన్న అనేటువంటి ఒక సందీప్ భావంతో మనవారు ఉన్నారు కచ్చితంగా మన్నే సర్టిఫికెట్ కోసం అప్లై చేసుకోని క్యాస్ట్ ఇన్ అప్లై ఆన్లైన్ లో చేసేటువంటి క్రమంలో పాత సర్టిఫికెట్ అడుగుతారు పాత సర్టిఫికెట్ మాల నే ఉంది కాబట్టి దీన్ని పెట్టకుండా లాయర్ తోటి ఒక అప్పుడే వీటి తయారు చేయించి ఇద్దరు ఎంప్లాయిస్ ధ్రువీకరణతో అప్లై చేస్తే మన యొక్క సర్టిఫికెట్ వస్తుంది మనమనే కుల సంఘాన్ని రాష్ట్రస్థాయిలో ఏర్పాటు కోసం రిజిస్ట్రేషన్ అయింది కానీ ఇంకా నంబర్ రాలేదు ఆ నంబర్ రాగానే లెటర్ ప్యాడ్ పైన మన వారు ఎక్కడెక్కడ ఉన్నారు ఆయా మండలాలలోకి వారి పేర్లు రాసి ఎమ్మార్వో ఇస్తే కూడా మన వారికి సర్టిఫికెట్లు ఇస్తారు త్వరలోనే రిజిస్ట్రేషన్ నెంబర్ రాగానే మీకు తెలియజేస్తాము ఆ లోపు సర్టిఫికెట్ కావాలి అనుకున్న వాళ్లు పై విధంగా అప్లై చేసుకోండి మీ మన్నే ఆత్మీయ బంధువు సదాశివపేట మన్నే మల్లేశం తెలియజేశారు.

## సేవా కార్యక్రమాల్లో షేక్ సత్తార్ సాహెబ్



సాక్ష్యం (హైదరాబాద్ ప్రతినిధి) బాస్ అనాధ శరణాలయం బాల్య అనాధ విద్యార్థుల హోమ్ సూపర్వైజర్ హేమలత విజ్ఞప్తి మేరకు ఉస్మాన్ గంజి, గార్లిక్ మార్కెట్ ప్రక్కన ఉన్న 30 మంది అనాధ విద్యార్థులకు కుల, మత, దైవానికి అతీతంగా మా కేర్ మరియు కన్సర్న్ సేవా సమితి సహాయ కార్యక్రమాలలో భాగంగా దైవం కల్పించిన అవకాశంతో మా చిన్న కూతురు డాక్టరు షేక్ సబీహా షాహీన్, అల్లుడు షరీఫ్ వారి ఆర్థిక సహాయంతో పవిత్ర రంజాన్ మాసంలో ఆ 30 మంది అనాధ బాలురకు పళ్ళు, అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది,ఈ కార్ర్యమంలో షేకు సత్తార్ సాబ్, సతీమణి,షేక్ రుకియా బేగం సుల్తానా తో పాటు ఆ శరణాలయం లో పనిచేస్తున్న ఎంప్లాయ్ అంజలి పాల్గొనడం జరిగినది.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంప్యూటర్ ఆధారిత బోధనా విద్యను పరిశీలించిన

**మెదక్ డీఈవో రాధా కిషన్!!**

సాక్ష్యం న్యూస్,శివంపేట.శివంపేట్ మండలంలోని పలు పాఠశాలలో మెదక్ డీఈవో రాధా కిషన్ సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించగలరు లేనియెడల శాఖాపరమైనటువంటి చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ చండీ పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరైనారు.పిఎస్ చెంది పాఠశాలను అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ గోమారం పీఎస్ ఎస్సీ కాలనీ గోమారం పీఎస్ శివాలయం నగర్ పిఎస్ చిన్న గొట్టిముక్కల జెడ్పిహెచ్ఎస్ చిన్న గొట్టిముక్కల పాఠశాలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ కంప్యూటర్ ఆధారిత బోధనా విద్యను పరిశీలించడం జరిగింది వెనుకబడిన విద్యార్థులకు వి మెరుగైన విద్యా అందించడం కోసం కంప్యూటర్ ఆధారిత బోధన జరుగుతుంది పిఎస్ చెంది పిఎస్ చిన్న గొట్టుముక్కల పాఠశాలలో జరుగుచున్నది ఈ ప్రోగ్రాం ని పరిశీలించడం జరిగింది ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఈవో వెంట శివంపేట మండల ఎంఈఓ బుచ్చనాయక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 19 ,(సాక్ష్యం న్యూస్), 42 శాత రిజర్వేషన్లు పెంపుదల చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం ఎల్లప్పుడు రుణపడి ఉంటుందని, బీసీలకు ఆత్మగౌరవ ప్రతీకను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు ఎల్లప్పుడు అండగా ఉంటారని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు .బుధవారం జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కోట కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే ఎక్కడ లేనివిధంగా బీసీ లకు గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ బీసీలను పావులుగా వాడుకున్నదే తప్ప, బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఏమాత్రం బాటలు వేయలేదని ఆయన విమర్శించారు. వచ్చే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక శాతం ప్రజలను చేకూరుతుందని , తద్వారా బీసీ సాధికార సాధిస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకాలతో దేశం మొత్తాన్ని తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగించారని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లలాంటివని, మరో పాతికెళ్ళు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## రహదారులపై ప్రమాదాలను అరికట్టే చర్యలు చేపట్టాలి..

### అక్రమ అరెస్టులను ఖండించిన పోశం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 19,( సాక్ష్యం న్యూస్ ) మణుగూరు నుండి ఏటూరు నాగారం నగరం వెళ్లే ప్రధాన రహదారి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు గుంతలమయమై నిత్యం వాహనదారులు రాకపోకలు సాగించే సమయంలో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోతున్న ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరేత్తనట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మాజీ జడ్పిటిసి పోశం నరసింహారావు అన్నారు. బుధవారం మండలం సురక్ష బస్టాండ్ వద్ద పలు సమస్యలపై శాంతియుత ధర్నా చేస్తున్న బీ ఆర్ఎస్ నాయకులనీ పోలీసులు అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





రహదారి ప్రమాదాల వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న,శాశ్వత వికలాంగులుగా మారుతున్న ఆర్ అండ్ బి అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గుంతలమయం గా ఉన్న రహదారిలో ప్రయాణం సాగించాలంటే ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారిపై ఉన్న సెంట్రల్ లైటింగ్ లైట్లు సంబంధిత అధికారులు పట్టించుకోకుండా కాలం వెలదీస్తున్నారనీ విమర్శించారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, మండల కో కన్వీనర్ నూకారపు రమేష్, సీనియర్ నాయకుల తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఆవుల నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, తాతారమణ, మేకల రవి పోడుతూరి విక్రమ్, మణుగూరు మండల యువజన విభాగం అధ్యక్షుడు భోశెట్టి రవిప్రసాద్, టౌన్ యూత్ అధ్యక్షులు గుర్రం సృజన్, ఆవుల శ్రీను, విద్యార్థి విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి రాహుల్ గౌడ్ పెండ్యాల శ్రీధర్, బానోతు రమేష్, జక్కం రంజిత్, మారోజు రమేష్, బొయిల్లా రాజు, భోశెట్టి దీపక్, మహిళా నాయకులు పూజారి జ్యోతి, తదితరులు,పాల్గొన్నారు.

## GATE 2025 విభాగంలో వరంగల్ వాసికి ఆల్ ఇండియా మొదటి ర్యాంకు.

వరంగల్ దేశాయిపేట్ GATE 2025 (AGRICULTURE ENGINEER-ING) విభాగంలో వరంగల్ వాసికి ఆల్ ఇండియా మొదటి ర్యాంకు. దిశపేట్ న్యూస్ టుడే ఫిబ్రవరి ఫస్ట్ నాడు దేశం మొత్తంలో గేట్ 2025 అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కి ఎగ్జామ్ జరగగా నిన్న వాటి యొక్క ఫలితాలు విడుదల చేయడం జరిగింది. ఇందులో వరంగల్ దేశాయిపేట నివాసి ఆయన కీర్తి రేవంత్ కుమార్ తండ్రి కీర్తి నాగరాజు గారికి మొత్తం 100 మార్కులకు గాను 74.67 మార్కులు రాగా స్కోర్ 1000 తో దేశంలో మొదటి ర్యాంక్ సాధించడం జరిగింది. ఇందుకుగాను తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసి అభినందించారు. ఎంతో కష్టపడి చదివినందుకు తగిన ఫలితం లభించిందని కీర్తి రేవంత్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు.



## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: చల్లా వెంకటనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 19,( సాక్ష్యం న్యూస్) అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ అన్నారు . బుధవారం బుర్గంపహడు మండలం ప్రధాన కూ డలిలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , డిసిసి అధ్యక్షులు ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బూర్గం పహాడ్ మండలం ప్రధాన కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ



ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేసిందని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షనీయమని పేర్కొన్నారు.ఈ బిల్లులో ఎస్సీలు గా ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా చేసి 15 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు.

ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేసిందని, సామాజికంగా విద్యాపరంగా ఆర్థికంగా పూర్తిగా వెనకబడిన వారిలో 15 ఉపకులాలు ఉన్నాయని గుర్తించి గ్రూప్ 1 కింద 1 శాతం, మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉపకులాలకు గ్రూప్ 2 కింద 9 శాతం,గణనీయంగా లబ్ధి పొందిన 26 ఉపకులాలకు గ్రూప్ 3 కింద 5 శాతం రిజర్వేషన్లను కల్పించిందన్నారు. వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, ఐ ఎన్ టి యూ సి యూత్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,జిల్లా లీగల్ సెల్ కన్వినర్ భజన సతీష్,మాజీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, భజన ప్రసాద్,యువజన కాంగ్రెస్ నాయకులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటం వెంకట్రామి రెడ్డి, దాసరి సాంబ, చిప్పరాజు, మండల మహిళా అధ్యక్షురాలు భూక్యా సుగుణమండల మహిళా నాయకురాలు తేజావత్ దేవి, అలివేలు, చిన్నమ్మాయి, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 19 ,(సాక్ష్యం న్యూస్) ప్రైవేట్ పాఠశాలల్లో మౌలిక వసతులను పకడ్బందీగా అమలు చేయాలనీ కోరుతూ జిల్లా,మండల విద్యాశాఖ అధికారికి సామాజిక కార్యకర్త కర్నె రవి వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న యాజమాన్యాలు విద్యార్థులకు కనీస మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నా యాజమాన్యాలు ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్నేషనల్, ఫౌండేషన్ వంటి పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారని, ఆరోపించారు. ఇలాంటి స్కూల్ లను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది కానీ తమను ఆపేది ఎవరన్నట్లు పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా దూసుకెళ్తున్నారు.ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు కనీస వసతలు కల్పించడంలో విఫలమవుతున్నాయని, అగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేటు పాఠశాలల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదన్నారు.ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులకు కన్నీరే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల పేరుతో లక్షలు కుమ్మరిస్తున్నా సౌకర్యాలు మాత్రం కరువయ్యయన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల దాహం తీరడం



లేదని, పాఠశాలల్లో సౌకర్యాలు మేడిపండు చందంగా ఉన్నాయని పేర్కొన్నారు.

రోజంతా బడిలో గడిపే ఆడిపాడే విద్యార్థులకు ఇంటి నుంచి తెచ్చుకునే లీటరు మంచినీరు ఏ మాత్రం చాలడం లేదని,దీంతో పాఠశాలల్లో ఉన్న చేతిపంపులు, కుళాయిలు, వాటర్ ట్యాంకుల్లో సురక్షితం కాని నీటినే తాగుతున్నారని,దీంతో విద్యార్థులు పలుమార్లు జబ్బుల బారిన ఘటనలు ఉన్నాయన్నారు. ఒకవైపు వేసవితో మండే ఎండలుఇరుకైన గదులలో విద్యార్థులకు వేడినీరే ఆధారమవుతుందని, సౌకర్యాలు కల్పించాల్సిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కనీసం స్పందించకుండా చల్లని నీటిని కూడా అందుబాటులో ఉంచకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతు న్నాయన్నారు.ప్రైవేటు పాఠశాలలలో మౌలిక వసతుల జాడే మచ్చుకైనా కనిపించడం లేదని ధ్వజమెత్తారు.చాలా ప్రైవేటు పాఠశాలలకు సరైన భవనాలు ఉండటం లేదని,అద్దె భవనాలలో గాలి, వెలుతురు కూడా సరిగా లేని పాఠశాలలు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయని, కొన్ని పాఠశాలలకు ఫైర్ సెఫ్టీ కూడా లేదని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ప్రతి ప్రవేట్ పాఠశాలలో బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలలో తనిఖీలు చేపట్టాలని, విద్యార్థులకు కనీస మౌలిక వసతులను కలిపించాలని డిమాండ్ చేశారు.

## గిరిజనేతర పట్టా భూమి ఇసుక క్వారీలను నిలిపివేయాలి

### ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి కిలో మీటరు దాటి మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించాలి.

### ఆదివాసి ఇసుక సొసైటీ ఫెడరేషన్ నాయకులు ఈసం రాజు, సుభద్ర

ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్ : గిరిజన ప్రాంతాలలో 1/170 యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నటువంటి సొసైటీ నాయకులు సుభద్ర. ఈసం రాజులు మాట్లాడుతూగిరిజన ఇసుక కోఆపరేటివ్ సొసైటీల కొరకు జరిగిన సర్వే రిపోర్ట్ లను దాటి మైనింగ్ కార్యకలాపాలను జరపాలినీ గతం లో నడిచిన ఇసుక సొసైటీ బిల్ లు తక్షణమే చెల్లించాలినీ డిమాండ్ చేశారు ఈ







గిరిజన ఇతర పట్టా భూమి ఇసుక క్వారీలను తక్షణమే నిలిపివేయాలని బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత ఆదివాసి ఇసుక సొసైటీల ఫెడరేషన్ జిల్లా నాయకులు ఈసం రాజు. సుభద్రాలు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ఇసుక సొసైటీల ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద నుండి ర్యాలీ గా బయలుదేరి ఐటీ డి ఏ కార్యాలయం ఎదుట 163 వ జాతీయ రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఐటిడిఏ ఎస్ఓ రాజ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన ఇసుక అనుసరించి తక్షణమే డి ఎల్ ఎస్ సి నిర్వహించాలి కోరారు.గిరిజన ప్రాంతాలలో 1/70 యాక్ట్ కు విరుద్ధంగా జరుగుతున్నటువంటి గిరిజనేతర పట్టా భూమి ఇసుక క్వారీలను తక్షణమే నిలిపివేసి, కారకులపై చర్యలు తీసుకోవాలినీ కోరారు గిరిజన ఇసుక కో ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వం నిర్ణయించిన క్యూబిక్ మీటర్ కు 220 రూపాయలను 450 రూపాయలకు పెంచాలి డిమాండ్ చేశారు.గిరిజన ఇసుక కో ఆపరేటివ్ సొసైటీ లకు ఐటీడీఏ ద్వారా యంత్రాలను సమకూర్చి ఇసుక క్వారీ నిర్వహణ చేపట్టాలి అన్నారు సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో కిలో మీటరు కార్యక్రమంలోఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ఇసుక సొసైటీల ఫెడరేషన్ములుగు జిల్లా నాయకులు ఈసం రాజు వాసం రజినిటింగ బుచ్చయ్యపులిషి బాలక్రిష్ణతొర్రెం శ్రీనుకుర్సం దక్షిణమూర్తితొర్రెం సరోజనపాయిల వెంకటేశ్వర్లుబొగ్గుల ప్రభావతియాసం నర్సింహారావుఈర్ప కామేష్పల్లెబోయిన లక్ష్మణ్ రావుపోలెబోయిన నాగర్జునకుర్సం కాలికఈసం జనార్ధన్కోడి ధర్మరాజుకొడిపి లక్ష్మితల్లడి సమ్మక్కపేర్ల సమ్మక్క. తదితరులు పాల్గొన్నారు

## ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్ ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉ



ండాలినీ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు ములుగు జిల్లా కేంద్రములో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం ములుగు జిల్లా హాస్పటల్ ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ఆధ్వర్యములో చలి వేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై చలి వేంద్రాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలనిఅత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలనుతీసుకోవాలన్నారు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌ను నిర్వహించింది

హైదరాబాద్(సాక్ష్యం): శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల (SWEC), సైన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో విజయవంతమైన గ్లోబల్



ఎడ్యుకేషన్ సమ్మిట్‌ను నిర్వహించింది, USA, UK, యూరప్ మరియు ఆస్ట్రేలియా నుండి దాదాపు 20 ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల ప్రతినిధులను ఒకచోట చేర్చింది.

ఈ శిఖరాగ్ర సమావేశంలో ముఖ్యాంశం ఏమిటంటే, ఎకోల్ డి కామర్స్ డి లియోన్ విశ్వవిద్యాలయం మరియు SWEC మధ్య అవగాహన ఒప్పందం (MoU)పై సంతకం చేయడం, పరిశోధన మరియు అభివృద్ధి, విద్యార్థుల మార్పిడి మరియు జ్ఞాన భాగస్వామ్యంలో సహకారానికి మార్గం సుగమం



చేసింది. పాల్గొన్న విశ్వవిద్యాలయాలలో సెంట్రల్ మిచిగాన్ విశ్వవిద్యాలయం (USA), అక్రోన్ విశ్వవిద్యాలయం (USA), ముర్డోక్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా) మరియు యూనివర్శిటీ కాలేజ్ బర్మింగ్‌హామ్ (UK) ఉన్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నర్మద, డీన్ అకడమిక్స్ డాక్టర్ శివనాగి రెడ్డి, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ ఎస్ జగదీష్, డీన్ పూర్వ విద్యార్థులు డాక్టర్ కె. సి. రవికుమార్, మరియు డీన్ మీడియా మరియు PR డాక్టర్ నరేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. సైన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఈ గౌరవనీయ విశ్వవిద్యాలయాలను SWEC క్యాంపస్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. రోజంతా జరిగిన ఈ కార్యక్రమం చివరి సంవత్సరం, మూడవ సంవత్సరం మరియు MBA విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పాల్గొనే విశ్వవిద్యాలయాలతో సమాచారాన్ని సేకరించడానికి మరియు అవకాశాలను అన్వేషించడానికి ఒక విలువైన వేదికను అందించింది.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ములుగు ప్రతినిధి మార్చి 19 సాక్ష్యం న్యూస్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు. సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు బుధవారం మండలంలో స్నీపర్ డాగ్ తొ పోలీస్ సిబ్బంది వాహనాలు .వ్యాపార సముదాయాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. స్నీపర్ డాగ్ సాయంతో గంజాయి లాంటి మత్తు పదార్థాలను గుర్తించడం జరుగుతుందన్నారు. యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి ఎవరైనా మాదకద్రవ్యాలను తరలించి విక్రయించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువతను చెడు వ్యసనాలకు బానిసలు చేసేందుకు మాదకద్రవ్యాలు సప్లై చేసి యువతను పెడదారి పట్టించినట్లయితే అట్లాంటి వారి సమాచారం పోలీస్ శాఖ వారికి అందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల కదిలికలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 20 శాతం నిధులను కేటాయించాలి

**-పీడీఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వి శ్రీకాంత్ డిమాండ్**

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యం అవుతుందని,పేద వర్గాలకు చెందిన పిల్లల సురక్షిత భవిష్యత్తుకు విద్యనే దారి చూపుతుందని బడ్జెట్ ప్రసం గంలో గొప్పగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా కేటాయింపుల వరకు వచ్చేసరికి విద్యారంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. కనీసం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో స్వయంగా వారు ప్రకటించిన విధంగా కూడా బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు ప్రవేశపెట్టలేదు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి గొప్పగా ప్రస్తావించిన ప్రభు త్వం రాష్ట్రంలో నెలకొల్పబోయే 58 స్కూల్స్ నిర్మాణానికికై 11,600 కోట్లు కేటాయించింది కానీ రాష్ట్రంలో సంక్షో భంలో ఉన్న ఉన్నత విద్య గురించి వాటిలో ఉన్న విద్యార్థుల భాగోగుల గురించి మాట్లాడకుండా వాటి అభి వృద్ధి కొరకు అరకొర నిధులు చేసి మమా అనిపించుకున్నది.పైగా విశ్వ విద్యాలయాల పేర్లు మార్చడమే పెద్ద అభివృద్ధిగా ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఉన్న



వర్సిటీల్లో మౌలిక వసతుల కల్పన లేదు,పర్యవేక్షణ లోపించింది.అనేక బోధన బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసమే కనీసం రెండువేల కోట్లు అవ సరమవుతాయి.అదే విధంగా కాకతీ య,తెలంగాణ,మహాత్మ, శాతవా హన,పాలమూరు లాంటి విశ్వ విద్యా లయ అభివృద్ధి కొరకు ఒక్కో విశ్వ విద్యాలయానికి వెయ్యికోట్ల నిధులను కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభు త్వం పై ఉన్నది.మరోవైపు ఎనిమిది వేల కోట్ల పైచిలుకు రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ బకాయి లుగా ఉన్నది దీని కారణంగా ఎంతో మంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు.అనేక సంక్షేమ వసతి గృహాలు ఏళ్లుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చేలా,అభివృద్ధి జరిగేలా రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యకు కేటాయింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్న విధంగా పెను మార్పులు ఎలా వస్తాయో ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు.తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి కనీ సం 20 శాతం నిధులను విద్యరంగ అభివృద్ధికి కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ. ఎస్.యు) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుంది.లేనిపక్షంలో ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## బీసీ గణన చరిత్రత్మక నిర్ణయం

**బీసీలుఅంత కాంగ్రెస్ కు రుణపడి వుంటారు**

**సీఎం,పీసీసీ అధ్యక్షులు,జిల్లా మం త్రుల చిత్రపటలకు పాలాభిషేకం**

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

చిన్నకోడూరు/సిద్దిపెట సాక్ష్యం న్యూస్ :
అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ వెనుకబడిన బీసీ కులాలకు కుల గణన చేసి తగిన రిజర్వేషన్ కల్పించి తగిన ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి కుల గణన చేసి అసెంబ్లీ లో బిల్లు ప్రెవేశపెట్టి ఆమోదం పొందేదుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,జిల్లా మంత్రు లకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో వారి చిత్రపటలకు పాలాభిషేకం చేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సర్వే చేసి లెక్కలు తేల్చి బీసీలకు తగిన రిజర్వేష న్ కల్పిస్తే బీసీలకు



న్యాయం జరిగి ప్రభుత్వనికి ఎక్కడ మంచి పేరు వస్తుం దో అనే ఉద్దేశ్యం తో బీసీ సర్వే తప్పుల తడాకా అని గ్లోబల్స్ ప్రచారం చేస్తు న్నారని అని మండిపడ్డారు. బి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ కుటుంబనికి బీసీల పై చిత్తశు ద్ధి ఉంటే ఆ పార్టీ అధ్యక్ష పదవి ఒక బీసీ బిడ్డకు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉప అధ్యక్షులు సంద బోయిన పరశురాం,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు నముండ్ల వినోద్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల వారికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు అత్తు ఇమామ్**

సిద్ధిపేట సాక్ష్యం న్యూస్ :
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్ ప్రజా పాలన బడ్జెట్ గా ఉందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు డు అత్తు ఇమామ్



అన్నారు.సిద్ధిపేట లో ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాదులోని అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు విద్యకు గ్రామాల అభివృద్ధికి శ్రీ శిశు సంక్షేమం అన్ని వర్గాల వారికి పెద్దపీట వేశారు అని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా అంకెల్లో గారడి చేయడమే తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అం కెల్లో కాకుండా చేతల్లో చేసి చూపి స్తుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలందరూ రుణపడి ఉ ండాలని అన్నారు.మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే రాష్ట్రంలోనే అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరుగుతుంది అని అన్నారు.

## తడ్కల్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు చప్పులతో సంబరాలలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ అలిగే జీవన్

నారాయఖేడ్ మార్చ్ 19 ( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్: నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్,క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్





ఆధ్వర్యంలో తడ్కల్ లో బుధవారం బసవేశ్వర చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పులతో బాణాసంచాలు పేలుస్తూ డప్పు చప్పులతో నాట్య ప్రదర్శనలు,సంబరాలు చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నినాదాలు చేశారు.అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మాదిగ సోదరులు ఘనంగా పాలాభిషేకం చేశారు.మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.నారాయణఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన పొందిందన్నారు.జనాభా ప్రతిపాదికనా ఏదైతే మేము కోరుకున్నామొ మా జనాభా ప్రకారం 11% కోరడం జరిగింది.దానికి కోసం కూడా భవిష్యత్తులో పోరాటం చేస్తాం.ఈ అసెంబ్లీలో ఆమోదించినటువంటి బిల్లును స్వాగతిస్తున్నాం.మా కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది.ఈ దేశంలో మూడు ఉద్యమాలు జరిగినాయి.మొదటిది స్వాతంత్రం ఉద్యమంలో అనేకమంది అమరవీరులు అయినారు.రెండవది తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది అశ్రువులు బాసినరు.మూడవది మాదిగ దండోరా ఉద్యమంలో 24 మంది అమరులైనారు.అనేకమంది త్యాగాలు విడిచిపెట్టిన కుటుంబాలను ఆదుకోవాలని,ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయో ఆ కుటుంబాలకు అందజేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ ఎస్సీలు ఉన్న 59 కులాలను సమానంగా పంచాలని లేకుంటే ఉద్యమం చేపడుతామని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ "మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదించిన సందర్భంగా ఇన్ని సంవత్సరాలుగా అండగా ఉన్న ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు పత్రిక విలేకరులకు,పోలీసు శాఖ వారికి,పరిపాలన అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం అమరవీరుల త్యాగం కు దక్కిన ఫలితం ఈ వర్గీకరణ ఉద్యమం కై తన జీవితాన్ని త్యాగం చేసిన మందకృష్ణ మాదిగ అన్న కి యావత్ మాదిగ సమాజం చాలా రుణపడి ఉ ంది.మాదిగ సమాజం ఇప్పుడు మరియు ఎల్లప్పుడూ మందకృష్ణ మాదిగ కి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య బాన్సువాడ సాయిలు,సహకార దర్శి చిలుక గంగారం,డప్పుల అధ్యక్షులు ఎం యాదయ్య, ఉపాధ్యక్షులు మోషే, ప్రధాన కార్యదర్శి లింగోల గంగారం,చాప్ట పవన్ కుమార్,మోజెస్,యం.జైపాల్, గాంధీనగర్ యేసు,చిలుక నవీన్,లింగోల సాయిలు,ఎర్రోళ్ల రాజు,జబ్బ సాయికుమార్ జబ్బా నాని,మేత్రి బాలయ్య మేత్రి,యేసయ్య,జంగ్గి బి,తుకారాం,మేత్రి,నర్సింలు,మేత్రి జైపాల్,మేత్రి కిష్టయ్య,వాల్మూర్ మాణిక్,మేత్రి తుకారాం,ఎర్రోళ్ల యాదయ్య ఎర్రోళ్ల మల్లయ్య,ఎర్రోళ్ల రమేష్ ఎర్రోళ్ల రాజు,ఎర్రోళ్ల పర్వయ్య,ఎర్రోళ్ల నవీన్,దొడ్డు సాయిలు,చిలక రాములు,జోగు పోచయ్య,వజ్రకండి సాయిలు, గాంధీనగర్ సందీప్,ఎర్రోళ్ల నాగేష్,ఎర్రోళ్ల ఆకాష్,ఎర్రోళ్ల సామ్సన్,ఎర్రోళ్ల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ

ఉపాధ్యక్షులు బి. నరసింహారావు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 15 శాతన్నినిధులు కేటాయిస్తామని





ఇచ్చిన హామీని రెండవ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా నెరవేర్చలేకపోయిందని, విద్యారంగానికి కేవలం 7.57 శాతం నిధులు మాత్రమే కేటాయించి విద్యార్థులకు ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించిందని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఉ పాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో పి.డి.ఎస్.యు. ముఖ్య కార్యకర్తల సమావేశం బి.బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగాహకాంపాటి పృథ్వీ,బి.నరసింహారావు లు మాట్లాడుతూహతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను తక్షణమే సవరించి "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు ఆమోదించినహా తీర్మానాలను"హామీర్చి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు తీర్మానాలు ఈవిదంగా ఉ న్నాయి.యూనివర్సిటీలలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలి. యూజీసీ నూతన ముసాయిదా 2025 ను వెంటనే రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానంహాచేయాలి.ప్రతి యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్లో 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలి. యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి మరియు ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలి. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు అన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయాలి. పీజీ విద్యార్థులకు నెలకు 4 వేలు, అడ్మిషన్ ఉండి ఎలాంటి ఫెలోషిప్ లేని పీహెచ్.డి. పరిశోధక విద్యార్థులకు లాప్ టాప్ తో పాటు, నెలకు 35 వేల రూపాయల ఫెలోషిప్ ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న యూనివర్సిటీ విద్యార్థుల మెస్, స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.ఉస్మానియా యూనివర్సిటీలో సభలు, సమావేశాల ను నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే ఉ పసంహరించుకోవాలి. హెచ్.సి.యు. భూములను వేలం వేసే కుట్రలను మానుకోవాలి. ఖమ్మం జిల్లా కేంద్రంగా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. ఈసమావేశంలోహకార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు అజయ్, కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉ పాధ్యక్షులు టి. అనూష, గణేష్, యాదగిరి, సహాయ కార్యదర్శులు శ్రీజ, మల్లేష్, శేఖర్, సాధన, నాయకులు లోకేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుండి పొద్దు తిరుగుడు పంట పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

చిన్నకోడూర్/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
తెలంగాణ రైతుల పాలిట రేవంత్ రెడ్డి శాపంగా మారాడని గద్దెనెక్కి అనేక ఆంక్షలు విధిస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివా స్ ముదిరాజ్ అన్నారు.బుధవారం రోజు మండల కేంద్రంలోని సన్నువర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల తో కలిసి మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో రైతులను నమ్మబలికిన రేవం త్ రెడ్డి రైతులకు శాపంగా మారారని రైతులు పండించిన పొద్దు తిరుగుడు ఎత్తులను ఎకరాకు 6 కింటలు మాత్ర మే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధిం చడం సరైన పద్ధతి కాదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక మాజీ ముఖ్యమం త్రి కేసీఆర్ సంకల్పంతో మాజీమంత్రి హరీష్ రావు వ్యాయాప్రయాసాలకోర్చి రెయిన్బోలు కష్టించి తెలంగాణ రైతుల



కుటుంబాలలో సంతోషాన్ని చూడాలని కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు నీళ్ళు అందిస్తే ఇప్పుడిప్పుడే రైతులు పంటలు సమృద్ధిగా పండిస్తూ ఉన్న అప్పులను తీర్చాలని చూస్తాన్న సమ యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంక్ష లు విధించి పొద్దుతిరుగుడు పంటను ఆరు కింటలు మాత్రమే కొనుగోలు చే స్తామని ఆంక్షలు పెట్టడం ఇది రైతుల నడ్డి విరవడమేనని ఆయన మండిప డ్డారు రేవంత్ రెడ్డి తక్షణమే రైతులు పండించిన పూర్తి పోద్దు తిరుగు పం టను కొనుగోలు చేయకుంటే మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో రైతులందరి పక్షాన నిలబడి ప్రభుత్వా న్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో రైతులు రెడ్డి రాజిరెడ్డి,ఏదుల చంద్రారెడ్డి,రెడ్డి మ హేందర్ రెడ్డి,యాట రాజేష్,మల్ల య్య,బాలరాజ్,రమేష్ తదిత రైతులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

- **రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం..**
- **ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుంది**
- **జర్నలిస్ట్ ల నూతన భవనం ప్రారంభించడం సంతోషకరం**
- **మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**
- **రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

సాక్ష్యం ( మెదక్ ప్రతినిధి మార్చి 19 ):
ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉ ద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.



ముఖ్యంగా జనాభా లెక్కల ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉ ంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మండల నాయకులు సుప్రభాత్ రావు, యాదగిరి, రమేశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, చిన్నశంకరంపేట మండల నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, నార్సింగి మండల అధ్యక్షులు, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకర్, సిద్దయ్య, హావేళిఘణపురం మండల నాయకులు లక్కరు శ్రీనివాస్, యువజన జిల్లా అధ్యక్షులు పరుశు రాం గౌడ్, మెదక్ పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ లు మేడి మధుసూదన్ రావు, ముస్లాపురం రాజలింగం, ఆవారి శేఖర్, ప్రవీణ్ గౌడ్, రాగి అశోక్, లక్ష్మినారాయణ గౌడ్, బొద్దుల క్రిష్ణ, వసంత్ రాజ్, సమీయొద్దిన్, గోదల సాయి, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మంగ మోహన్ గౌడ్, భూపతి యాదవ్, మహిపాల్, సుభాష్ చంద్రబోస్, ముజాబ్ అలీ, లల్లూ, పెద్ద అహ్మద్, దేవులా, టి. రాము, కొండ శ్రీను, వెంకటనారాయణ, రితీష్, దయాసాగర్, గాడి రమేశ్, మైసన్, అమీర్, ఉమర్, సాధిక్, ప్రభాకర్, ప్రవీణ్, స్వరూప లతో పాటు తదితరులు పాల్గొన్నారు. మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల కళ సాకారమైందని, మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనం ను ప్రారంభించడం సంతోషకరం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఎమ్మెల్యే రోహిత్ ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్ లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు శాలువా కప్పి, మెమోంటో తో ఘనంగా సత్కరించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిది అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు బుధవారం హావేళిఘణపురం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

# దళితుల అభివృద్ధికి పెద్దపీట..

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.. పిరినాకి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 19 ,(సాక్ష్యం న్యూస్ )
బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రజా భవన్ కార్యాలయంలో నేను ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ కలను సహకారం చేస్తూ దేశంలో ఎక్కడ జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లు కల్పించి బిల్లును చట్టసభల్లో ఆమోదంతో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపితమైందన్నారు. కాంగ్రెస్ పార్టీయే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని మరోసారి రుజువయ్యిందన్నారు. దళితుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లు భట్టి విక్రమార్క కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్, మణుగూరు మండల మహిళ అధ్యక్షురాలు సౌజన్య, మండల ఎస్సి సెల్ నాయకులు కటుకూరి శ్రీను, పొడుతూరి రవి, నానాజీ, గద్దల ఆదిలక్ష్మి సినియర్ నాయకులు పాలమూరు రాజు,టీవీ సుబ్బా రెడ్డి, గాండ్ల సురేష్,తాటి బిక్షం ,పాల్వంచ రాములు,గోరంట్లకనకయ్య,మధుకుమార్,చింతల కృష్ణ,పెనుగొండ సంబశివారావు,సీతయ్య, సాంబ, మహిళా నాయకురాలు శ్యామల, సుజాత, మాధురి, దేవి,కృష్ణవేణి,దినేష్ ముసలి శ్రీను,షబానా, నాగేశ్వరరావు, శ్రీను, కృష్ణ మండల నాయకులు, యువజనాయకులు ,కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

## ఘనంగా పదవ విద్యార్థుల ఘనంగా వీడ్కోలు సమావేశం

చిట్యాల మార్చి 19(సాక్ష్యం)
చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో





పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరేళ్ల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా కేంద్రంలో ఏ విధంగా పరీక్షలు ఎలా రాయాలో మెలుకువలు చెబుతూ తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం గుండ్రంపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు పదవ తరగతి విద్యార్థుల విద్యార్థులకు 5000 రూపాయలు విలువచేసే పరీక్షా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు,ఏం అండాలు,పి వెంకట్రావు,అబ్బల్ షరీఫ్,వి పద్మ, జి రామ్ రెడ్డి,ఎస్ వెంకటరమణ,వై నరసింహ,పి రేణుక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మాధవి మాట్లాడుతూ పాఠశాల నుండి అనేకమంది విద్యార్థులు ఇక్కడ విద్య ను అభ్యసించి తెలంగాణ రాష్ట్రంలో గొప్ప రాజకీయ నాయకులు వివిధ ప్రభుత్వ శాఖలను ఉన్నతాధికారులుగా వివిధ పదవులు అలంకరించిన చరిత్ర కలిగిన పాఠశాలను ఇప్పుడు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు

బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల వికాస్ రెడ్డి

కోదాడ మార్చి 19 (సాక్ష్యం)
మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా అనంతగిరి మండలంలోని చనుపల్లి గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల వికాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నో వడిదుడుకులను తట్టుకొని ప్రజాసేవే ముఖ్య లక్షంగా ముందుకు సాగుతున్న ఎంపీ ఈటెల రాజేందర్ అని కొనియాడారు.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్
మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ భాగస్వామ్యం అయినటువంటి విద్యాశాఖ సిబ్బందికి, పరీక్షలు రాయబోతున్నటువంటి జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ముందస్తుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆల్ ది బెస్ట్ తెలియజేయడం జరిగింది.పరీక్ష పూర్తయ్యే వరకు ఎటువంటి కరెంట్ కటింగ్ ఉండకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీసం ఇద్దరూ పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది మెడికల్ కిట్ తో అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో నిమగ్నమైనటువంటి విద్యాశాఖ, వివిధ సహకార శాఖల సిబ్బందికి క్రింది సూచనలు చేయడం జరిగింది.పదవ తరగతి పరీక్షలలో డ్యూటీ కేటాయించబడినటువంటి సిబ్బంది అందరూ కూడా గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.సిబ్బంది అందరికీ కూడా చీఫ్ సూపరింటెంట్ ఫోటో అటేస్టేషన్ తో ఐడి కార్డ్స్ అందజేయాలి.చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లకు ముందు రోజు శిక్షణ ఇవ్వాలి.మీ సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలు తీసుకువచ్చేటప్పుడు తప్పకుండా పోలీస్ ఎస్కార్ట్ తో మాత్రమే బయలుదేరాలి.ప్రతిరోజు ఇన్విజిలేటర్లకు డ్రా ద్వారా రూమ్ అలాట్మెంట్ చేయాలి.చీఫ్ సూపర్డెంట్ తో సహా పరీక్షా కేంద్రంలోకి సిబ్బంది విద్యార్థులకు ఎవరికి కూడా సెల్ఫోన్ అనుమతి లేదు.పరీక్షా కేంద్రం గేటు బయట ఉన్నటువంటి పోలీసు సిబ్బంది ద్వారా మాత్రమే అత్యవసర సమయంలో ఫోన్ వినియోగము డీఈఓ కార్యాలయానికి మొదటి అరగంటలోగా విధిగా విద్యార్థుల హాజరు తెలుపాలి.పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్షలకు సంబంధంలేని ఇతర వ్యక్తులు ఎవరిని కూడా లోనికి అనుమతించకూడదు.పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చీఫ్ సూపరిండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలి.పరీక్షల నిర్వహణలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనట్లయితే వెంటనే బందోబస్తు పోలీస్ ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకు



రాగలరు. పరీక్ష జరిగే ప్రతిరోజు చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మీ సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఖచ్చితంగా ఎనిమిది గంటలకు హాజరై సెట్ కాన్ఫరెన్స్లో డిఇఓ, సూచనలు విన్న తర్వాత మాత్రమే కస్టోడియన్ జాయింట్ కస్టోడియన్ సమక్షంలో ప్రశ్నాపత్రాల బాక్సులు ఓపెన్ చేసి ఎవరి సెంటర్ వారిగా వారు ప్రశ్నాపత్రాల ప్యాకెట్లు ఎస్కార్ట్ సమక్షంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. కస్టోడియన్ జాయింట్ కస్టోడియన్ లు విధిగా 7:45 వరకు పోలీస్ స్టేషన్కు చేరుకొని సిద్ధంగా ఉండాలి. జూ & ఙూ లు పరీక్ష ప్రారంభం ముందు ప్రశ్నాపత్రాల ప్యాకెట్ తప్పకుండా సీసీ కెమెరా లో రికార్డు అయ్యే విధంగా ఓపెన్ చేయాలి. పరీక్ష అనంతరం సమాధాన పత్రాల ప్యాకింగ్ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా మాత్రమే ప్యాక్ చేసి ఫీల్ చేయాలి.పరీక్ష అనంతరం సమాధాన పత్రాల సీల్డ్ ప్యాకెట్ పోస్ట్ ఆఫీస్ లో సంబంధిత సిఎస్, డివో మరియు పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో డిపాజిట్ చేయాలి. విద్యార్థులను గేటు వద్దనే స్క్రీనింగ్ చేసి పరీక్షా కేంద్రంలోనికి పంపించాలి. అమ్మాయిలను మహిళ ఇన్విజిలేటర్లు లేదా మహిళా కానిస్టేబుల్ తో మాత్రమే స్క్రీనింగ్ చేపించండి.విద్యార్థులకు సూచనలువిద్యార్థులు ఒకరోజు ముందే మీ హాల్ టికెట్ పై పేర్కొన్న పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలి.పరీక్ష జరిగే ప్రతిరోజు విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. విద్యార్థులు ఎవరూ కూడా సెల్ఫోన్, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచ్ తదితర ఎలక్ట్రిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదు. విద్యార్థులు ప్రతిరోజు హాల్ టికెట్ మినహా ఎటువంటి కాగితాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకూడదు.విద్యార్థులు ఎవరూ కూడా మీ పాఠశాలకు సంబంధించిన యూనిఫామ్ ధరించి పరీక్షా కేంద్రానికి రాకూడదు.విద్యార్థులు పెన్నులు, పెన్సిల్, స్కేల్ లాంటివి ఎవరివి వారే తెచ్చుకోవాలి. పరీక్షా సమయంలో ప్రక్కన విద్యార్థులను అడిగి ఇబ్బంది పెట్టకూడదు.కన్నాయిగూడెం మండలంలోని విద్యార్థులకు ఏటూరునాగారం వెళ్ళుటకు ఉదయం 7:30 నిమిషాలకు ఆర్టీసీ బస్సు ప్రత్యేకంగా నడపబడుతుంది. తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి విద్యార్థులకు బస్టాండ్ నుండి 8 నుండి 8:30 మధ్యలో బస్సు నడపబడుతుంది.విద్యార్థులు మొదటి రోజు ఎటువంటి హడావుడి, ఫోబియాకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయగలరు.

# ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం

## వర్గీకరణ హామీ నిలబెట్టుకున్నాం

## ఎస్సీ ఉప కులాలను 3 కేటగిరీలుగా చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం

ములుగు ప్రతినిధి మార్చి 19 సాక్ష్యం న్యూస్
జనాభా లెక్కల తర్వాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం సీఎం రేవంత్ రెడ్డి తెలిపిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలుపుతూ క్షిరాభిషేకం



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం ఆధ్వర్యంలో జనాభా లెక్కల తర్వాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ శుభ సందర్భంగా క్షిరాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసి ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు లు హాజరు కావడం జరిగిందిఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ..రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) ఉప వర్గీకరణకు లైన్ క్లియర్ అయింది. దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి దామో దర రాజనర్సింహ మంగళవారం శాసనసభ, శాస నమండలిలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. అం తకు ముందు ఈ బిల్లుపై జరిగిన చర్చలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేపట్టనున్న జనగణన తర్వాత ఎస్సీల సంఖ్య ఆధారంగా వారి రిజర్వేష న్లను మరింత పెంచుతామని ప్రకటించారు. వర్గీక రణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని శాసనస భలో ఆమోదింపజేయడంలో చూపిన చిత్తశుద్ధిని గుర్తు చేశారు. కాంగ్రెస్ దళితుల పక్షపాతి అని, రాజ్యాంగ రూపకల్పన కోసం డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు. అనేక మంది దళితులకు కాం గ్రెస్ పార్టీ కీలక పదవులు ఇచ్చి పైకి తెచ్చిందని.దళిత బిడ్డ మల్లిఖార్జున ఖర్గేకి పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చిందని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన మరుక్షణమే తమ ప్రభుత్వం స్పందిం చిందని సీఎం రేవంత్ చెప్పారు. “మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం వేశాం. వారి సూచన మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ సారథ్యంలో ఏకసభ్య కమిషన్ వేశాం. వర్గీకరణపై కమిషన్ విస్తృతంగా సమాచారం సేకరించింది. అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకుంది. 8,681 విజ్ఞప్తులను కూలంకషంగా పరిశీలించింది. 59 ఎస్సీ ఉప కులా లకు సంబంధించిన స్థితిగతులతో నివేదిక ఇచ్చిం ది. ఆ సిఫార్సులను మంత్రివర్గం యథాతథంగా ఆమోదించింది. 59 ఉపకులాలను మూడు కేట గిరీలు చేశాం. అత్యంత వెనుకబడిన 15 ఉప కులా లకు ఒక్క శాతం, మధ్యస్తంగా వెనుకబడిన 18 ఉప కులాలకు 9శాతం, గణనీయంగా లబ్ధిపొందానున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## 2020 సంవత్సరంలో అనధికార లే ఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి సువర్ణ అవకాశం

## ఈ నెల 31వ తేదీలోగా ఫీజు చెల్లిస్తే 25% రాయితీ

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్
అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు,ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు 2025 సంవత్సరంలో ఎల్.ఆర్.ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ప్రస్తుతం ఫీజు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని, ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ 2020 కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించామని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఎవరైనా ఈనెల 31వ తేదీ లోగా చెల్లిస్తే 25 శాతం మినహాయింపు ఉ



ంటుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తు అధికారులు పరిశీలించి రెండు రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని అన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాలు విడుదల

ములుగు ప్రతినిధి మార్చి 19 సాక్ష్యం న్యూస్
మన జిల్లాలో 7 120 స్వయం సహాయక సంఘాలు ఉన్నవి. అందులో 5229 సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద 8 కోట్ల 96, 62,177 (75% ఏస్ జి హెచ్ లకు సగటున 17,154/-రూపాయలను ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగినది. ఇట్టి విఎల్ఆర్ ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు విడుదల చేసినారు. ఇట్టి విడుదలకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క కృషి ల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాకు 92 కోట్ల రూపాయలను విడుదల చేసినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క కు, డి ఆర్ డి ఓ ములుగు , జిల్లాలోని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంఘాల తరపున రాష్ట్ర మంత్రివర్యులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వి ఎల్ ఆర్ రాని ఏస్ జి హెచ్ ల పై సమీక్షా చేసుకొని రాబోయే సంవత్సరం లో 100% వచ్చే విదంగా కృషి చేసుకోవడం జరుగుతుందని డి ఆర్ డి ఓ సంపత్ రావు, ములుగు తెలియ చేశారు. వి ఎల్ ఆర్ లబ్ధి పొందిన 52 వేల మంది మహిళలు ఉగాది పండుగను అత్యంత ఘనంగా నిర్వహించుకోవాలని తెలపడం జరిగింది. విఎల్ఆర్ లబ్ధి పొందిన స్వయం సహాయక సంఘాలు సభ్యులకు కొన్ని సూచనలు చేయడం జరిగినది.ఈ స్వయం సహాయక సంఘాలకు వచ్చిన వి ఎల్ ఆర్ ను ఆ సంఘం యొక్క తీర్మానంతో అంతర్గత అప్పులు ఇచ్చుకోవడానికి, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి, సంఘం ద్వారా ఉమ్మడి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి లేదా సంఘం సభ్యుల యొక్క అభీష్టం మేరకు ఆ డబ్బులను వాడుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ వి ఎల్ అర్ డబ్బులు ఎలాంటి అవకతవకలు లేకుండా నేరుగా రాష్ట్ర



ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘం యొక్క పొదుపు ఖాతాలు జమ చేయడం జరుగుతుంది. సంఘంవారిగా గ్రామ సంఘం వారీగా మండలం వారిగా జిల్లా వారీగా నిధులను పూర్తి వివరాలతో అందించడం జరిగినది. జిల్లాలో ఒక విజిలెన్స్ టీమ్ ను ఏర్పాటు చేసి నిధుల దుర్వినియోగం జరగకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. మండల స్థాయిలో అధికారులు గ్రామస్థాయి నుండి సంఘ తీర్మానాలు తెప్పించుకొని మండల, జిల్లా స్థాయి నుండి అధికారులు సంఘాలను వారు వినియోగించుకునే తీరును పరిశీలించడం జరుగుతుంది.జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి సంగీత మాట్లాడుతూ జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో విఎల్ఆర్ విడుదల చేయడం చాలా సంతోషకరం ఉగాది పండుగను మహిళలు ఘనంగా నిర్వహించు కోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారికి జిల్లాలోని 71 వేల మంది మహిళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. విఎల్ఆర్ ద్వారా వచ్చిన డబ్బులను వృధా కానివ్వం, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తున్నాను. ప్రతి మహిళను కోటీశ్వరులు చేయాలని ముఖ్యమంత్రి దృఢ సంకల్పంలో మేము భాగస్వాములం అవుతాం. మా వంతు ములుగు జిల్లా మహిళా సంఘాల తరపున కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. ములుగు నవభారతి మండల సమాఖ్య ములుగు అధ్యక్షురాలు శ్రీమతి తుమ్మ గీత మాట్లాడుతూ మా మండలంలో ఉన్న మహిళా సంఘాలకు రెండు కోట్ల 38 లక్షల రూపాయలు విఎల్ఆర్ నిధులు విడుదల చేశారు. మా సంఘానికి 26, 144/- రూపాయలు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి, జిల్లా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క కు మా ములుగు మండల మహిళా సమాఖ్య స్వయం సహాయక సభ్యుల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ మాకు వచ్చిన విఎల్ఆర్ డబ్బులను ఇంకా పది రెట్లు పెంచుకొని పేదరికం నుంచి బయటపడి మా జీవనోపాదులను మెరుగుపరుచుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు

## లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు అందజేత

### ములుగు ఎస్పీ డా.శబరీష్.పి, ఐపిఎస్

ములుగు ప్రతినిధి మార్చి సాక్ష్యం న్యూస్
సరెండర్ - కమ్ - రిహాబిలిటేషన్ లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయిన ప్రభుత్వ నిషేదిత సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీ నేషనల్ పార్క్ ఏరియా కమిటీ కి చెందిన సభ్యురాలు అయిన అలువ స్వర్ణ అలియాస్ స్వర్ణక్క వయసు: 50 సం., గ్రామం పొట్టేరు (గామం, కలిమెల మండలం, మల్కాన్ గిరి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం, పుల్సం పద్మ ఏ ఊరే అలియాస్ గంగక్క, దివంగత కటకం సుధర్శన్ ఏ ఆనంద్ (సెంట్రల్ కమిటీ సభ్యుడు , సి సి ఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు యొక్క భార్య, వయస్సు52 సంవత్సరాలు, ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, తుపాకులగూడెం గ్రామం, లకు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ ప్రభుత్వం తరపున వారికి అందవలసిన రివార్డును అందజేశారు. వారిలో అలువ స్వర్ణ అలియాస్ స్వర్ణక్క కు 4,00,000/- విలువ కలిగిన డిడి ని మరియు పుల్సం పద్మ అలియాస్ ఊరే అలియాస్ గంగక్క డి వి సి ఎం కు 5,00,000/- విలువ కలిగిన డిడి ని అందజేశారు. వారికి భవిష్యత్తులో ఏ అవసరం కలిగిన ప్రభుత్వం తరపున అండగా ఉంటామని, సహకరిస్తామని పేర్కొన్నారు.మావోయిస్టు సిద్ధాంతంతో పనిచేస్తున్న సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన అందరూ ప్రభుత్వం యొక్క సరెండర్ కం రిహాబిలిటేషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాజంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి జనజీవన స్రవంతిలో చేరాలని తెలిపారు





# యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్

మంత్రి కొండా సురేఖ



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : సీఎం రేవంతన్న, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 202526 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు.డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుందని భావిస్తున్ననన్నారు.ఒక వైపు అభివృద్ధి ,మరో వైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని, ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ, మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉందని తెలిపారు.యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసానీయమన్నారు.సవాళ్ళపై స్వారీ చేస్తూనే రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది.అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబులకు ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలియజేశారు

# నిరుపేదల కు సంజీవిని లాంటిది ముఖ్యమంత్రి సహాయ నిధి

పూజల హరికృష్ణ



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండావెల్లి గ్రామానికి చెందిన ఇద్దరి కి గద్దల బాబు తండ్రి రామయ్య కు 60,000 సిఎంఆర్ఎఫ్ చెక్కును మరియు రాజశేఖర్ తండ్రి నాగయ్య కు 35000 రూపాయల సీఎంర్ఫ్ చెక్కులను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అందజేశారు.ఈ సందర్బంగా హరి కృష్ణ మాట్లాడుతూ అనారోగ్యం తో భాధపడుతున్న భాదితులకు సకాలంలో ఇంచార్జి మంత్రి కొందాసు రేఖ సహకారం తో సీఎంఆర్ఫ్ చెక్కులు మంజూరు చేసి వారి కుటుంబాలకు కు సకాలంలో చెక్కులు అందించి వారి కటుంబాలకు భరోసా కల్పించి వారి కుటుంబాలని ఆదుకొంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కొసం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,సిద్దిపేట రూరల్ మం డల నాయకులు కిసాన్ సెల్ నాయ కులు మహిపాల్ రెడ్డి,పోలీస్ జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర వార్షికోత్సవమునకు హాజరైన ఎమ్మెల్యే, మండల మాజీ ప్రజా ప్రతినిధులు!!



సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని ఆ రేణుక ఎల్లమ్మ తల్లి దేవతను వేడుకున్నాను అని అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్, శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్ బాయ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,స్టేషనరీ అందజేత

' 1999-2000 బ్యాచ్ విద్యార్థుల చేయూత

* అభినందించిన గ్రామస్తులు,ఉపా ధ్యాయులు



చిన్నకోదూరు/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :అకాల మరణం పొందిన మిత్రుని జ్ఞా పకార్థం రామంచ ప్రాథమిక,ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ,నోట్ బుక్స్ అందించి మిత్రుత్వాన్ని చాటుకున్నారు.బుధవారం రామంచ ఉన్నత పాఠశాల 19992 000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇటీవల అకాల మరణం చెందిన ఎడ్ల శ్రీకాంత్ రెడ్డి జ్ఞాపకార్థం 15 వేల విలువ గల సామాగ్రిని 225 మంది విద్యార్థు లకు పంపిణీ చేశారు.ఎస్ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు అందించిన చేయూ తను గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమాల్లో ప్రధాన ఉపాధ్యాయులు సత్తవ్వ,అబ్దు ల్ షరీఫ్,అమ్మ కమిటీ చైర్మన్ భారత మ్మ,మిత్ర బృందం సభ్యులు బాలస్వా మి,సుధాకర్,నాగరాజు,కనకయ్య ఎల్లం, రాజేశం,నాగరాజు యాదయ్య, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొ న్నారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోను సందర్శించిన నల్గొండ రీజినల్ మేనేజర్ కే జానీరెడ్డి

నల్లగొండ మార్చి19 తెలంగాణ సమాజం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ తలంబ్రాల బుకింగ్స్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండరీజనల్ మేనేజర్ తెలిపారు అందుకు సంబంధించిన కరపత్రాలను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న లాజిస్టిక్(కార్గో) పార్సిల్ సర్వీస్ ద్వారా రూ.151 చెల్లిస్తే స్వామి వారి కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్గో పార్సిల్ సర్వీస్ సెంటర్ దగ్గర, మరియు ఆన్లైన్లో కూడా బుక్ చేసుకోవచ్చని అన్నారు.దేవరకొండ డిపో పరిధిలోని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మరిన్ని వివరాలకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిలాల్, 9151298694 ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ముందు తరాలకు రేవంత్‌రెడ్డి అందించిన గొప్ప వరం

### బీసీ రిజర్వేషన్ ,ఎస్ సీ వర్గీకరణపై కాంగ్రె స్ సంబరాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ 42శాతం చట్టబద్ధత కల్పించి తెలంగాణ బీసీ లకు న్యాయం జరిగేలా కృషి చేసినందుకు , ఎన్నో ఏళ్ళ సుదీర్ఘ పోరాటమైన ఎస్సీ వర్గాలకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలనుసారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటానికి జిల్లా ఎస్,సి,. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మరియు జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా బొమ్మతి విక్రం మాట్లడుతూ పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ

రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఎస్. సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి రామకృష్ణ మాట్లడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు గాను మరియు ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కులగనన విషయంలో మదన పడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మరియు ఎస్సీ వర్గీకరణలో ప్రత్యక్షమైన చొరవ చూపినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కి మరియు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. గతంలోనూ కడియం శ్రీహరి ప్రత్యేమైన కీలకపాత్ర పోషించారు అదే తరహాలో ఇప్పుడు కూడా వారు కీలక పాత్ర పోషించి ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు అహర్నిశలు శ్రమించినందుకు వారికి ఎస్సీ సామాజిక వర్గం తరపున ప్రతేఖ్యమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఇప్పుడు నిలువెత్తు నిదర్శనం ఇటు బీసీలకు మరియు ఎస్సీలకు సామాజిక న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో జరగడం చాలా ఆనందంగా ఉంది గత పదేళ్లుగా బీఆర్ ఎస్ పాలనలో ఎస్సీలు బీసీలు ఎంతగానో అరి గోసలు పడ్డారన్నారు. బీఆర్ఎస్ అహంకారానికి బలయ్యారని ప్రభుత్వం తరపున వచ్చే ఫలాలను అందుకోలేకపోయారు ఉద్యోగ అవకాశాలు లేక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారు. అప్పుడు జరగని సామాజిక న్యాయం ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీలకు మరియు బీసీలకు సామాజిక న్యాయం జరిగిందని ముందు తరాలకు రేవంత్ రెడ్డి అందించిన గొప్ప వరమని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న కార్పొరేట్ పోతుల శ్రీమాన్,

బీసీ సెల్ అధ్యక్షులు విక్రం జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్, భాస్కర్, వినయ్ కుమార్, ఎర్ర మహేందర్, కిరణ్, మేరీ, సుకన్య, తాళ్ల పెల్లి సుధాకర్, ఈర మహేందర్,గొర్రె మహేందర్ , జయరాం, సుజాత, సుగుణ, ఝాన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎం గోస పట్టదా..

* పేద రోగులంటే ఇంత చులకనా
* ఎంజీఎం వద్ద బీజేపీ మహాధర్నా




ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :స్థానిక మంత్రి కొండా సురేఖమ్మా.. గడి దాటి బయటకు రా.. ఒక్కసారి ఎంజీఎం దుస్థితి చూడు.. ప్రజలు నీకు ఓట్లు వేసింది వారు చావడానికా.. అంటూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.నిన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రి పదవి అందిస్తే నీవు ఒరగబెట్టింది ఏమిటి అంటూ ప్రశ్నించారు.ఎంజీఎం దయనీయస్థితిపై వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం పేరుతో బుధవారం ఎంజీఎం ఆస్పత్రి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ ఎంజీఎంలో కనీసం వీల్చైర్లు, స్ట్రేచర్లు,బెడ్లు,ఆక్సీజన్,2డీ,ఈసీజీ లాంటి మౌలిక వసతులు కూడా లేవని విమర్శించారు.వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నా ఏం లాభం అంటూ మండిపడ్డారు.సీఎం వద్దకు వెళ్లి పేదల ఆస్పత్రి అయిన ఎంజీఎం దుస్థితి వివరించలేని దద్దమమ్మలు అంటూ ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే,మంత్రి అయిన సురేఖ ఒక్కరోజైనా ఆస్పత్రి గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఆమెకు కావాల్సింది ఓట్లు,రాజభోగాలు మాత్రమేనని,ప్రజలు ఏమైనా ఆమెకు పట్టదని, అవసమైతే తప్ప గడి నుంచి బయటకు రారని ఆరోపించారు.

### రేవంత్ సర్కార్ అన్నివిధాలా విఫలం :

సీఎం రేవంత్రెడ్డి ఓ అసమర్థ సీఎం,ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని రవికుమార్ విమర్శించారు. వరంగల్ను రాష్ట్ర రెండో రాజధాని చేస్తానని ఊకదంపుడు ప్రచారం తప్ప చేసిందేమీలేదన్నారు. ఉత్తర తెలంగాణకే పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంలో సమస్యలు తాండవిస్తుంటే ఒక్కసారైనా ఆస్పత్రిని విజిట్ చేశారా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఒక్కసారి ఎంజీఎంకు రా... పేద బిడ్డల ఆక్రందనలు ఏమిటో తెలుస్తాయంటూ హితవు పలికారు.ఇక వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఉన్నాడా అన్న అనుమానం వస్తోందని రవికుమార్ ఎద్దేవా చేశారు. కనీసం ఆయనకు ఎంజీఎం అంటూ ఒకటి ఉందన్న విషయం తెలియనట్టుందని విమర్శించారు.స్థానిక మంత్రులు,ఎమ్మెల్యేలు కమీషన్లు,ఆధిపత్య పోరు తప్ప ఎంజీఎంను బాగు చేయాలన్న సోయి ఏమాత్రం లేదనివిమర్శించారు. ఇప్పటికైనా పాలకులుస్పందించాలన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు వెంటనే సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఎంజీఎం సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### ఏళ్ల నుంచి వెంటాడుతున్న సమస్యలు :

ఏళ్ల నుంచి పాలకుల నిర్లక్ష్యం,అధికారుల పట్టింపులేని తనంతో వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందని,మౌలిక వసతులు కల్పించి ఆస్పత్రిని బతికించాలని రవికుమార్ డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా,వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్పత్రి.. పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందని మండిపడ్డారు. సరైన వైద్యులు లేక వైద్యం అందని ద్రాక్షగానే మారిందన్నారు.ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు.

### ఇన్చార్జి సూపరింటిండెంట్తోనే కాలం వెళ్ళదీస్తారా ? :

హైదరాబాద్ తర్వాత పెద్ద ఆస్పత్రి అయిన ఎంజీఎంకు ఇంచార్జ్ సూపరింటిండెంట్తోనే కాలం వెల్లదీస్తున్నారని,దాంతో వైద్యులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రవికుమార్ ఆరోపించారు. కనీసం సమయపాలన పాటించడం లేదన్నారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇవ్వని వారిని దుర్భాషలాడుతూ ఇబ్బంది పెడుతున్నారన్నారు.ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గంట రవికుమార్ ఆరోపించారు.2డి,ఈసీవో పరీక్షలుకరువయ్యాయన్నారు.సిటీఎంజోగ్రామ్,ఆక్సీజన్ ప్లాంట్ యంత్రాలు వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ,ఆర్సీయూ వార్డులో వంద పడకల చొప్పున అదనపు బెడ్లు వేయాలన్నారు.

### ఒకే బెడ్డుపై ఇద్దరు ముగ్గురు :

ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరుముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని,పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు.ఎక్కడపడితే అక్కడే బయోవ్యర్థాలను పడుస్తున్నారంటూ మండిపడ్డారు.

### కంపుకొడుతున్న మరుగుదొడ్లు.. ఊడుతున్న గదుల పెచ్చులు :

ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా ఎవరికీ పట్టడం లేదని రవికుమార్ మండిపడ్డారు.రోగులు నిత్యం ముక్కుమూసుకునే వార్డులో గడపాల్సిన దుస్థితి నెలకొందన్నారు.అంతేకాదు వార్డుల్లో ఫ్లోరింగ్ ఎక్కడికక్కడే తేలిపోయాయని,పైకప్ప నుంచి పెచ్చులు ఊడుతున్నాయని వాపోయారు. ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడంతో కొందరు ఇంటినుంచి తెచ్చుకుంటున్నారని వాపోయారు. మంత్రులు,ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి ఉంటే సీఎంపై ఒత్తిడి పెంచి ఎంజీఎంకు భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.తమ స్వార్థం కోసం ఇక్కడి ఎమ్మెల్యేలు,మంత్రులు ఎంజీఎం ప్రయోజనాలను పణంగా పెట్టారంటూ విమర్శించారు.తగిన చర్యలు తీసుకోకుంటే బీజేపీ పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్,కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్,వన్నాల వెంకటరమణ,చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్,డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర,జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు,రాష్ట్ర,జిల్లా పదాధికారులు,మండల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు,మహిళలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించడం హర్షణీయం

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) : బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదించి చట్టబద్ధత కల్పించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. బుధవారం వరంగల్ కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలనుసారం తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు చారిత్రాత్మక బిల్లులు,బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించినందుకు జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు తోపాటు,బీసీ రిజర్వేషన్ ను ఆమోదింపజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు.బిల్లునుఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మంత్రి వర్గం అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్,బస్వరాజు శిరీష శ్రీమాన్,మాజీ కార్పొరేటర్లు జన్ను అరుణ్,దుపం సంపత్,దామెర సర్వేషం,బిల్ల శ్రీకాంత్,జన్ను రవి, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు,కరాటే ప్రభాకర్, జెంజిరాల వేణు,గోదాటి అనిల్,అందే సునీల్,గజ్జెల లింగమూర్తి,బోలుగొడ్డు శ్రీనివాస్,జన్ను శ్యామ్, భైరబోయిన చంద్రమౌళి,బైరి రామేశ్వర్,ఉమేందర్, ఎండీ మస్తాన్,ఎండీ ఇమ్రాన్,రాచర్ల శ్రీనివాస్,రామ యాదగిరి,తోట బాలరాజు,రాముల బాబు, చిరంజీవి,సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

### ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళల కోసం జాబ్ మేళా..

నియోజకవర్గ నిరుద్యోగ యువతి లు సద్విని యోగం చేసుకోగలరు..

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ...




సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యు వతి (మహిళ) ల కోసం 23వ తేదీ ఆదివారం రోజున సిద్దిపేట విపంచి కళా నిలయం లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మె ల్యే హరీష్ రావు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజ కవర్గం లోని మహిళల కోసం హైదరా బాద్ లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ క్యూస్ విన్నింగ్ టుగేదర్ వారి సౌజ న్యం తో సిద్దిపేట లో నిర్వస్తున్నట్లు చెప్పారు.18 సం వయస్సు పై బడిన మహిళలు,అర్హత 10th ఇంటర్,డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు.ఈ జాబ్ మేళా లో సెలక్షన్ అయిన మహిళలకు 15 రోజల పాటు ట్రైనింగ్ ఇచ్చి జాబ్ లో తీసుకుంటారని చెప్పారు.కావున సిద్దిపేట నియోజకవర్గ పరిసరా ప్రాం తం లోని నిరుద్యోగ యువతి ( మ హిళలు ) లు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలి పారు.

# అతివేగం ప్రమాదం



వేములపల్లి మార్చి19 తెలంగాణ సమాజం:రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు తీసుకున్న ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.వేములపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూగమ్యాన్ని చేరాలన్న ఆత్రుతలో వాహనదారులు తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, అతివేగం ప్రమాదకరమన్నారు. ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని,సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, రోడ్డు దాటడం చేయకూడదన్నారు. ప్రమాదాలపై స్థానికంగా ఉన్న ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని నియమించారు. ప్రమాదాలు జరగకుండా ప్రజల అభిప్రాయాలు కమిటీకి తెలపాలని దాని ప్రకారం తగు చర్యలుతీసుకుంటామని తెలిపారుఈ కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు సిఐలు పిఎన్డి ప్రసాద్, ఎస్సలు వెంకటేశ్వర్లు,లక్ష్మ య్య, శ్రీకాంత్ రెడ్డిప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# చలువ పందిళ్ళు ఏర్పాటు కలెక్టర్

జిల్లా రాహుల్ రాజ్

సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 20) వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్లు, ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని కలెక్టర్ సంబంధిత తాసిల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తున్నారు, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు, తాసిల్దార్స్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు .చలువ పందిళ్లు నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగాలకు తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాలపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తహసీల్దార్ సతీష్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ తదితరులు పాల్గొన్నారు





# పంత్ నాయకత్వంలో లఖ్‌నవూ టైటిల్ గెలుస్తుంది

## బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ నికోలస్ పూరన్


లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గత మూడు సీజన్లలో రెండు సార్లు ప్లేఆఫ్స్ చేరిన ఆ జట్టు, 2024 సీజన్ లో మాత్రం లీగ్ స్టేజ్ లోనే ఇంటి ముఖం పట్టింది. అయితే ఈ సారి కొత్త కెప్టెన్ పంత్ నాయకత్వంలో బరిలోకి దిగుతోన్న ఆ జట్టు ఎలాగైనా టైటిల్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు ఆ జట్టు కీలక బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ నికోలస్ పూరన్. ట్రోఫీని గెలుచుకునేందుకు తమ జట్టు ఎలా సన్నద్ధమవుతుందో, ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నదో తెలిపాడు.టైటిల్ అనేది ఈజీగా సాధించే విషయం కాదని చెప్పకనే చెప్పాడు నికోలస్ పూరన్. “ముందుగా జట్టు ఎలా సన్నద్ధమవుతోంది, గెలవడం కోసం మనం ఏం చేయాలనేది అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అన్నింటికీ పరిగణలోకి తీసుకుని ఇప్పటికే మేము ఈ సీజన్ లో జట్టుకు అవసరమైన మార్పులు చేశాం. ఈ సీజన్ తో ప్రత్యేకంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను.” అని చెప్పుకొచ్చాడు.”రిషభ్ పంత్ ఓ ప్రత్యేకమైన వ్యక్తి. క్రికెటర్ గా కూడా అతడు స్పెషల్ పర్సన్. ఈ సీజన్ లో అతడు జట్టును ఎలా ముందుకు తీసుకెళ్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. 100కి 100 శాతం అతడికి సపోర్ట్ గా నిలుస్తాం. ఆన్ ఫీల్డ్, ఆఫ్ ఫీల్డ్ లో అతడిని అండగా ఉంటాం. ఈ సీజన్ ఎంతో ఎక్సైటింగ్ గా ఉంటుందని మేం భావిస్తున్నాం.” “నేను ఓపెన్ బుక్ లాంటోడిని. నాకు క్రికెట్ పై మంచి పట్టు ఉందని పంత్ కు తెలుసు. ఏ సమయంలోనైనా, ఎలాంటి పరిస్థితులోనైనా నేను అతడి దగ్గరికి వెళ్లి మాట్లాడగలను. పంత్ కూడా అంతే. మా ఇద్దరి మధ్య మంచి బంధం ఉంది. మా ఇద్దిరి మధ్య ఎలాంటి ఇబ్బందులు, మనస్పర్థలు కానీ లేవు. నా సపోర్ట్ అతడికి 100 శాతం ఉంటుంది. నేను జట్టుకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటాను. జట్టుకు ఏ సాయం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాను.” “కచ్చితంగా. మా జట్టుకు ఇది పెద్ద దెబ్బ. మేం ఈ ముగ్గురితో ప్రణాళికలు రచించాం. కానీ దురదృష్టవశాత్తు ఈ కీలక బౌలర్లంతా ఇప్పుడు గాయపడ్డారు. ఈ సీజన్ లో ఏ దశలోనైనా వారు తిరిగి కోలుకుని వచ్చి జట్టుకు తమ సేవలను అందిస్తారని భావిస్తున్నాం.ఇక కోచింగ్ స్టాఫ్ లో జహీర్ ఖాన్ మాతో ఉన్నాడు. అతడు లెజెండ్. ఎంతో మందికి రోల్ మోడల్. అతడి నుంచి బౌలర్లు చాలా నేర్చుకున్నారు. ఈ టోర్నీ రెండు నెలల పాటు సాగుతుంది. అతడు యంగ్ బౌలర్సతో కలిసి పనిచేయడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది.”

# 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్

2025 ఐపీఎల్‌కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్‌కతా- బెంగళూరు మ్యాచ్‌తో ఈ మెగా లీగ్‌కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్‌గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్ ఉండనున్నాయి. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్ కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు.ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్‌కు మాత్రమే ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. కానీ, ఈసారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్‌లో ఈవెంట్ ఉంటుందని తెలిసింది. ఓపెనింగ్ మ్యాచ్‌కే కాకుండా ప్రతీ స్టేడియంలో ప్రేక్షకులు ఈ అనుభూతి పొందేందుకే ఈ నిర్ణయ తీసుకోనున్నట్లు సమాచారం. ‘మార్చి 22న కోల్‌కతా వేదికగా కేకేఆర్- ఆర్సీబీ మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. ఈ ఈవెంట్‌కు బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. ఈసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇచ్చేందుకు ప్రతీ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్‌లో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న అన్ని స్టేడియాల్లో ఈ ఈవెంట్‌లు ఉంటాయి. ఇందులో సాంస్కృతిక, కల్చరల్ ఈవెంట్స్ ప్రదర్శన ఉంటుంది ‘ అని ఈవెంట్ ఆర్గనైజర్ ఒకరు స్టార్‌స్పోర్ట్స్‌తో చెప్పారు.

# చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!

ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల్ నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%బీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని



భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%బీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. ధనశ్రీతో దిగిన ఫోటోలను చాహల్ ఇటీవల డిలీట్ చేయగా, ధనశ్రీ వర్మ మాత్రం కొన్ని ఫోటోలను తన సోషల్ ఖాతాల్లో ఉంచింది. వీరు విడాకుల కోసం అప్లై చేసుకున్నారని, త్వరలోనే ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మేగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.

# బాల్ బాయ్ నుండి కెప్టెన్ వరకు..

ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లో తాను బాల్ బాయ్‌గా వ్యవహరించానని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2008 సీజన్‌లో వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మధ్య జరిగిన మ్యాచ్‌ను బాల్ బాయ్‌గా దగ్గరుండి చూశానని గుర్తు చేసుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని చెప్పుకొచ్చాడు. ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ తరపున బరిలోకి దిగినరాస్ టేలర్‌తో మాట్లాడానని తెలిపాడు.’నేను గల్లీ క్రికెట్ ఆడుతూ పెరిగాను. ముంబై అండర్ 14కు ఆడుతున్న సమయంలో మా జట్టులోని అందరికి బాల్ బాయ్స్‌గా బాధ్యతలు అప్పగించారు. అదే నాకు ఐపీఎల్‌లో తొలి ఎంట్రీ. ఆ సమయంలో నేను కాస్త భయపడ్డాను. అప్పుడు నా స్నేహితులంతా ఆటగాళ్ల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. నేను కూడా వారిని అనుసరించాను. అప్పట్లో రాస్ టేలర్ అంటే నాకు చాలా ఇష్టం. అతని దగ్గరకు వెళ్లి నేను మీ అభిమానినని చెప్పాను. అతను నాతో మాట్లాడాడు. నాకు థ్యాంక్స్ కూడా చెప్పాడు. అప్పట్లో ఆటగాళ్లు బ్యాట్ లేదా గ్లౌజ్‌లు ఇచ్చేవారు. నాకు కూడా వాటిని అడగాలని ఉన్నా..సిగ్గుతో అడగలేదు.అదే మ్యాచ్‌లో ఇర్ఫాన్ పఠాన్‌తో మాట్లాడే అవకాశం దక్కింది. లాంగాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న అతను మా పక్కన కూర్చొని మాట్లాడాడు. మ్యాచ్‌ను ఆస్వాదిస్తున్నారా? అని అడిగాడు. మేం చాలా ఎంజాయ్ చేస్తున్నామని, అతన్ని చూసి థ్రిల్ అవుతున్నామని చెప్పాం. ఆ సమయంలో ఇర్ఫాన్ పఠాన్‌కు చాలా క్రేజ్ ఉండేది. అప్పుడు పంజాబ్ జట్టులో యువరాజ్ సింగ్ కూడా ఉన్నాడు. ఇది జరిగి చాలా ఏళ్లు అవుతున్నా నాకు ఇంకా గుర్తుంది.’అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. 2015లో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసిన శ్రేయస్ అయ్యర్.. ఇప్పటి వరకు 32.33 సగటుతో 3127 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలుఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, కేకేఆర్‌కు ఆడిన అతను.. తాజా సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను నడిపించబోతున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో కెప్టెన్‌గా కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెరలేవనుండగా.. మార్చి 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో పంజాబ్ కింగ్స్ టైటిల్ వేటను ప్రారంభించనుంది.



# పలు స్పాన్సర్ షిప్ లపై బోర్డు చర్చ

## సిగరెట్, క్రిప్టో కరెన్సీల యాడ్స్ నిషేధం?!

ఐపీఎల్ ప్రారంభం మరో ఐదు రోజుల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 20న బీసీసీఐ అపెక్స్ కమిటీ సమావేశం కానుంది. కోల్ కతాలో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నేపథ్యంలో టోర్నీకి సంబంధించిన చర్చలు జరుపుతారని సమాచారం. ముఖ్యంగా లీగ్ సందర్బంగా సిగరెట్, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన స్పాన్సర్ షిప్ పై చర్చించనట్లు తెలుస్తోంది. ఈనెల 22 నుంచి అధికారికంగా ఐపీఎల్ ప్రారంభమవుతుంది. డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్ తో మెగాటోర్నీ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లీగ్ లో వచ్చే కొన్ని యాడ్లపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సిగరెట్ కన్సమ్షన్, మద్యపానం తదితర సరోగేట్ యాడ్లను ప్రసారం చేయకుండా చూడాలని బోర్డును కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ లో మహిళా వన్డే ప్రపంచకప్ కు భారత్ ఆతిథ్యమిస్తోంది. అయితే ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, షెడ్యూలింగ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈకమిటీ ద్వారా మెగా టోర్నీకి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, కార్యాచరణను పూర్తి చేస్తారు. అలాగే ఈ ఏడాది వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టీమిండియా సొంత గడ్డపై



ఆడనుంది. ఆ సిరీస్ లకు సంబంధించి వేదికల నిర్ణయం కూడా చర్చకు రానుంది. అలాగే షెడ్యూలింగ్ పై కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. బీసీసీఐ విధించిన పది పాయింట్ల ఫార్మూలాలోని కుటుంబ సభ్యులపై ఆంక్షలను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. విదేశీ పర్యటనలకు తమతోపాటు కుటుంబ సభ్యులను తీసుకెళ్తే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. దీనికి లెజెండ్ కెప్టెన్ కపిల్ దేవ్ మద్దతునిచ్చాడు. ఆటగాళ్లకు అటు జట్టుతోపాటు, ఇటు ఫ్యామిలీ కూడా ముఖ్యమేనని తెలిపాడు. రెండు అంశాల మధ్య సమన్వాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తమ రోజుల్లో అటు ఆటతోపాటు ఇటు కుటుంబానికి సమ ప్రాధాన్యం ఇచ్చేవారమని తెలిపాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఘోరంగా ఓడిపోవడంతో ఆటగాళ్లపై కొన్ని ఆంక్షలను బోర్డు విధించింది. 45రోజులకుపైబడి ఉండే విదేశీ పర్యటనలో తమతో కుటుంబ సభ్యులతో గడిపేందుకు గాను కేవలం 2 వారాల వరకు మాత్రమే సమయం ఇచ్చింది. అదే పర్యటన 45 రోజుల లోపు ఉంటే తమ వెంట కుటుంబ సభ్యులను తీసుకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. అలాగే ఆటగాళ్లకు ప్రైవేట్ భద్రత, డొమెస్టిక్ క్రికెట్ ఆడటం, లగేజీ విషయంలో కఠిన నిబంధనలు, అందరూ ఒకే బస్సులో ప్రయాణించడం , తదితర విషయాలపై ఆంక్షలను విధించింది. ఈ ఆంక్షల తర్వాత టీమ్ పనితీరు మెరుగుపడింది. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది.

# చరిత్ర సృష్టించనున్న హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్!

ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్



అయ్యర్‌లను అరుదైన రికార్డ్ ఊరిస్తోంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ ఆటగాడు సాధించిన ఈ రికార్డ్ ఈ ఇద్దరిలో ఒకరి సొంతమవ్వనుంది. కెప్టెన్లుగా ఈ ఇద్దరిలో ఎవరు టైటిల్ గెలిస్తే వారికి ఈ అరుదైన రికార్డ్ దక్కుతుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా టైటిల్ అందుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2023 సీజన్‌లోనూ గుజరాత్‌ను ఫైనల్ చేర్చిన హార్దిక్ పాండ్యా.. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించలేక తృటిలో టైటిల్ కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన అతను.. రోహిత్ శర్మ వారసుడిగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. కానీ ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాడు. అతని సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై.. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన ఐపీఎల్ ప్రయాణం కొనసాగించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును ఫైనల్ చేర్చినా విజేతగా నిలబెట్టలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలంలో కేకేఆర్‌కు వెళ్లిన అతను ఆ జట్టు సారథిగా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను అందుకున్నాడు. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలోకి వచ్చిన అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతనికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. గత 18 సీజన్లలో పంజాబ్ కింగ్స్ 17వ కెప్టెన్‌గా అయ్యర్ గుర్తింపు పొందాడు. హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లో ఎవరు టైటిల్ గెలిచినా.. ఐపీఎల్ చరిత్రలోనే రెండు ఫ్రాంచైజీల తరఫున టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా నిలవనున్నారు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 9 మంది కెప్టెన్లు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడారు. ఇందులో ఆరుగురు భారత ఆటగాళ్లు ఉండగా.. మరో మరో ముగ్గురు ఆస్ట్రేలియా ప్లేయర్లు ఉన్నారు. కానీ ఎవరూ కూడా రెండు జట్ల తరఫున టైటిల్ ముద్దాడలేదు. ఇందులో కేకేఆర్ మాత్రమే ఇద్దరు కెప్టెన్లతో టైటిల్ గెలిచింది. గౌతమ్ గంభీర్, శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఆ జట్టు టైటిల్ అందుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిస్తే ముంబై ఇండియన్స్, సీఎస్‌కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఈ జాబితాలో చేరనున్నాయి. ప్రస్తుతం రెండు జట్ల తరఫున ఫైనల్ ఆడిన తొలి కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. అతను ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 2020 సీజన్‌లో ఫైనల్ ఆడటంతో పాటు 2024లో కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఇక టైటిల్ అందించిన కెప్టెన్‌ను వదిలేసిన ఫ్రాంచైజీగా కేకేఆర్.. జట్టు నుంచి తప్పుకున్న ఆటగాడిగా అయ్యర్ గుర్తింపు పొందారు.

## ఖురేషి అబ్‌రామ్ యొక్క చీకటి ప్రపంచంలోకి అడుగు పెట్టండి

### మలయాళ సినీ హిస్టరీలోనే తొలిసారిగా ఐమ్యాక్స్ ఫార్మేట్‌లో ట్రైలర్ రిలీజ్.. ఐనాక్స్ మెగా ఫ్లెక్స్, ఇనార్బిట్ మాల్, మలాడ్, ముంబైలో 'L2E: ఎంపురాన్' ట్రైలర్ ఆవిష్కరణ

2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ అయిన లూసిఫర్‌కు ఇది సీక్వెల్. మూడు భాగాలుగా రానున్న ఈ సినిమాకు చెందిన రెండో భాగమే L2E: ఎంపురాన్. మోహన్ లాల్ ఖురేషి–అబ్రామ్ అలియా స్టీఫెన్ నెడుంపల్లిగా మరోసారి మాస్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేదేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఓ'నెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలను పోషించారు. గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్ ఈ మూవీతో ఇండియన్ సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు.

మలయాళ చిత్రసీమలోనే అత్యంత భారీ చిత్రంగా 'L2E: ఎంపురాన్' చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని దిల్‌రాజుకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తోంది.

'L2E: ఎంపురాన్' చిత్రాన్ని మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, తమిళ భాషల్లో మార్చి 27న రిలీజ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని దిల్‌రాజుకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తుండగా హిందీలో అనీల్ తడానీకి చెందిన ఏఏ ఫిల్మ్స్ నార్త్ ఇండియాలో డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. కర్ణాటకలో ప్రముఖ సంస్థ హోంబలే ఫిల్మ్స్ రిలీజ్ చేస్తోంది. తమిళనాడులో గోకులం గోపాలన్ కి చెందిన శ్రీ గోకులం మూవీస్ ద్వారా విడుదల. మలయాళ చిత్రసీమ నుంచి ఐమ్యాక్స్‌లో రిలీజ్ అవుతున్న తొలి చిత్రంగా 'L2E: ఎంపురాన్' ప్రపంచ ప్రేక్షకులను మెప్పించనుండటం విశేషం.

ఐమ్యాక్స్ ఫార్మేట్‌లో ట్రైలర్ విడుదల చేయటమే కాదు, మీడియాకు కూడా ఇదే తరహాలో ప్రత్యేకమైన షోను ప్రదర్శించనుండటం విశేషం.

మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమార్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం 'L2E: ఎంపురాన్'. ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న రిలీజ్ అవుతుంది. సినిమా రిలీజ్ కౌంట్ డౌన్ స్టార్ట్ అయినప్పటినుంచి అభిమానులు, ప్రేక్షకులు సినిమాను చూడటానికి ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో ఎదురు చూస్తున్నారు. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళుతూ L2E: ఎంపురాన్ ట్రైలర్‌ను మార్చి 20 మధ్యాహ్నం గం1.08నిమిషాలకు విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. పృథ్వీరాజ్ సుకుమార్ సృష్టించిన అద్భుతమైన ప్రపంచాన్ని చూడటానికి ప్రేక్షకులు సిద్ధం కావచ్చు. ఐనాక్స్ మెగాప్లెక్స్, ఇనార్బిట్ మాల్, మలాడ్, ముంబై వేదికలుగా మలయాళ చిత్రసీమలోనే కాదు, మలయాళ సినీ ఇండస్ట్రీ చరిత్రలోనే తొలిసారిగా ఐమ్యాక్స్ వెర్షన్‌లో ట్రైలర్‌ను విడుదల చేస్తుండటం విశేషం



## పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో "దీక్ష" త్వరలో విడుదల

ఆర్ కె ఫిలిమ్స్ , సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్ లో డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, స్వీయ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్ గా అక్స ఖాన్, తులసి, అనూష,ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం"దీక్ష". లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.

ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్ ను ఇతివృత్తంగా తీసుకుని



లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్ లో, చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. మా బ్యానర్ కు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుంది. లవ్ యాక్షన్ తో పాటు మైథలాజికల్ ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్ కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. అక్స ఖాన్ స్పెషల్ సాంగ్ లో, తనదైన శైలిలో డాన్స్ అదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయనీ గాయకులు తమ స్వరాన్ని అందించారు. ఆర్ ఆర్ ఈ చిత్రానికి హైలైట్ గా నిలుస్తుంది. ఈ చిత్రం లో 5ఫైట్స్ ఉన్నాయి. దీక్ష చిత్రం మా బ్యానర్ కు సూపర్ హిట్ అందించే చిత్రం అవుతుంది. త్వరలోనే ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో రిలీజ్ చెయ్యడానికి ప్లాన్ చేస్తున్నాము అన్నారు.

హీరో కిరణ్ మాట్లాడుతూ.. దీక్ష సినిమా నా కెరీర్ ను మలువు తిప్పే చిత్రం అవుతుంది. అంత బాగా వచ్చింది మూవీ. నా తోటి నటీనటులందరూ బాగా నటించారు. ఆర్కే ఫిలిమ్స్ బ్యానర్ లో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.



## 'ఓ అందాల రాక్షసి' చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను..

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమ్మారెడ్డి భరద్వాజ్

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో షెరాజ్ మెహదీ హీరోగా.. విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురిందెర్ కౌర్ నిర్మాతగా.. తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా షేర్ సమర్పణలో 'ఓ అందాల రాక్షసి' చిత్రం రాబోతోంది. మార్చ్ 21న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ .. 'భాష్య శ్రీ ఈ కథను నా వద్దకు తీసుకువచ్చారు. ఈ సినిమాను కచ్చితంగా చేయాలని చెప్పారు. వీళ్ళని ఎలాగైనా వదిలించుకోవాలని పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ చెప్పాను. అంత వీళ్ళు ఎలాగో ఇవ్వరు నన్ను వదిలేస్తారని అనుకున్నాను. కానీ నేను అడిగినంత డబ్బు ఇచ్చారు. నేను మళ్ళీ అడగక ముందే డబ్బులు ఇచ్చేశారు. నా ఇన్నేళ్ల కెరీర్లో ఇంత మొత్తం చూసింది ఇదే మొదటిసారి. ఉమెన్ సెంట్రిక్ గా సాగే ఈ సినిమా కథ చాలా బాగుంది. నాకు స్క్రిప్ట్ కూడా చాలా నచ్చింది. ఇలాంటి చిన్న సినిమాలు పెద్ద విజయాన్ని సాధించాలి. భాష్యశ్రీ కథ, షెరాజ్ టేకింగ్ బావుంది. మార్చ్ 21న రాబోతున్న ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.షెరాజ్ మెహదీ మాట్లాడుతూ .. 'చిన్న చిత్రాల్లో నటించి మాలాంటి వాళ్లకు సపోర్ట్ ఇచ్చిన తమ్మారెడ్డి గారికి థాంక్స్. సినిమా ఇండస్ట్రీలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. నేను ఇప్పటివరకు ఆ క్రమశిక్షణ తోనే సినిమాలు చేస్తూ వచ్చాను. ఇకపై కూడా అలానే చేస్తూ ఉంటాను. ఓ అందాల రాక్షసి సినిమా థియేటర్లోకి రానంతవరకే చిన్న సినిమా. ఒకసారి మా సినిమా థియేటర్ లోకి వచ్చాక దాని రేంజ్ ఏంటో ఆడియన్స్ కి తెలుస్తుంది. టీమ్ అంతా కలిసి ఒక ఫ్యామిలీలా ఈ సినిమాను పూర్తి చేశాం. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్. మా చిత్రం మార్చి 21న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.
భాష్య శ్రీ మాట్లాడుతూ .. 'మాలాంటి చిన్న సినిమాలో మంచి పాత్రను పోషించి, మాకు అండగా నిలిచిన తమ్మారెడ్డి భరద్వాజ్ గారికి థాంక్స్. కథ చెప్పిన వెంటనే తమ్మారెడ్డి బ్రదర్ ఎంతో ఎగ్జైట్ అయ్యారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా దర్శకు నిర్మాతకు థాంక్స్. ఇప్పుడు అందరూ ఈ సినిమాను చిన్న సినిమా అనుకుంటారు. కానీ దీని సత్తా ఏంటో రిలీజ్ అయ్యాకే మీ అందరికీ తెలుస్తుంది' అని అన్నారు.
నేహా దేశ్ పాండే మాట్లాడుతూ .. 'అమ్మాయిలు తమపై జరిగే మోసాలు దాడులను ఎలా ఎదుర్కోవాలి అనేది ఇందులో చక్కగా చూపించారు. ఇంత మంచి అవకాశాన్ని నాకు ఇచ్చిన దర్శక,నిర్మాతలకు థాంక్స్. మా చిత్రం మార్చ్ 21న రాబోతుంది అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.
కృతి వర్మ మాట్లాడుతూ .. 'ఈ సినిమా కథ విన్న వెంటనే గూస్ బంప్స్ వచ్చాయి. ఇంత మంచి సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాతలకు థాంక్స్. నాతో పని చేసిన కోఆర్టిస్టులు అందరికీ థాంక్స్. సిల్వర్ స్క్రీన్ పై కనిపించాలని ప్రతి ఒక్కరికి కల ఉంటుంది. నా ఈ కల ఈ సినిమాతో తీరబోతోంది' అని అన్నారు
విహాన్షి హెగ్డే మాట్లాడుతూ .. 'మహిళల సమస్యలపై తీసిన ఈ చిత్రం అందర్నీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఇంత మంచి సినిమాలో నాకు మంచి పాత్రనిచ్చిన

## గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రశంసలు దక్కడం సంతోషంగా ఉంది

### ప్రీ రిలీజ్ ఈవెంట్ లో దర్శకుడు శింగర మోహన్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు.

పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ – "కాలమేగా కరిగింది" తెలుగుదనం ఉన్న మంచి సినిమా. అంతా కొత్త వాళ్లే ఈ సినిమా చేసినా అనుభవం ఉన్నవారిలా క్వాలిటీ సినిమా రూపొందించారు. పాటలు చాలా బాగున్నాయి. మా ఆదిత్య నుంచి వీలైనంతగా ఈ సినిమాకు సపోర్ట్ చేస్తున్నాం. అన్నారు. డీవోపీ వినీత పబ్బతి మాట్లాడుతూ – చిన్న చిత్రాలకు ఎదురయ్యే ఇబ్బందులు మా "కాలమేగా కరిగింది" సినిమాకు కూడా చూశాం. అవన్నీ దాటుకుని ఇప్పుడు మూవీని రిలీజ్ కు తీసుకొస్తున్నాం. మా టీమ్ లో దాదాపు అందరం స్నేహితులమే. మా సినిమాను థియేటర్స్ లో చూసి మీ రెస్పాన్స్ తెలియజేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.
ప్రొడ్యూసర్ మరే శివశంకర్ మాట్లాడుతూ – "కాలమేగా కరిగింది" సినిమాకు సపోర్ట్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ గారికి, ఆనంద్ దేవరకొండ అన్నకు థ్యాంక్స్. ఆదిత్య మ్యూజిక్ మా పాటలు బాగా రీచ్ అయ్యేలా సపోర్ట్ చేసింది. అచ్చ తెలుగులో చేసిన స్వచ్ఛమైన ప్రేమ కథ ఇది. మీరంతా మా మూవీని ఈ నెల 21న థియేటర్స్ లో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.
యాక్టర్ అశ్వత్ మాట్లాడుతూ – "కాలమేగా కరిగింది" సినిమాలో హీరో ఫ్రెండ్ దిలీప్ క్యారెక్టర్ లో నటించాను. అందరం కొత్త వాళ్లం ఈ సినిమా చేశాం. మా ట్రైలర్, టీజర్ కు మీరు ఎంత మంచి రెస్పాన్స్ ఇచ్చారో సినిమాను కూడా థియేటర్స్ లో చూసి అదే ఆదరణ చూపిస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.
హీరో అరవింద్ ముదిగొండ మాట్లాడుతూ – ఈ సినిమా మా అందరికీ నాలుగేళ్ల కల. డైరెక్టర్ శింగర మోహన్ అన్నీ తానై ఈ సినిమా రూపొందించాడు. ఈ చిత్రంలో ప్రతి పాత్ర కవితాత్మకంగా మాట్లాడుతుంది. ప్రతి ఫ్రేమ్ ఒక స్టోరీ చెబుతుంది. శింగర మోహన్ పేరు గుర్తుపెట్టుకోండి మళ్లీ మళ్లీ వింటారు. ఈ సినిమా షూటింగ్ టైమ్ లో నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు మోహన్. గుడప్పన్ గారు గుర్తుండిపోయే మ్యూజిక్ ఇచ్చారు. ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన చిత్రమిది. మీరంతా ఈ నెల 21న థియేటర్స్ లో మా "కాలమేగా కరిగింది" సినిమాను చూసి సపోర్ట్ చేయండి. అన్నారు
హీరో వినయ్ కుమార్ మాట్లాడుతూ – "కాలమేగా కరిగింది" ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. కలహాలే లేని ప్రేమ కథగా ఆకట్టుకుంటుంది. మా సినిమాను గౌతమ్ వాసుదేవ్ మీనన్ గారు సపోర్ట్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేను. జీవితంలో మనం సాధిస్తామని నమ్మేవారు ఎంత ముఖ్యమో, మనం ఏమీ చేయలేం అని నిరుత్సాహపరిచేవాళ్లు కూడా అంతే ముఖ్యం. నిరుత్సాహపరిచే వాళ్లు లేకుంటే మనలో సాధించాలనే పట్టుదల ఉండదు. ఈ సినిమాకు పనిచేసిన టీమ్ అందరికీ థ్యాంక్స్. చిన్న చిత్రాలకు ఉండే ఇబ్బందులన్నీ పడ్డాం. మా మూవీని రిలీజ్ వరకు తీసుకురావడమే సక్సెస్ గా భావిస్తున్నాం. మా మూవీని థియేటర్స్ లో తప్పకుండా చూడాలని కోరుకుంటున్నా. అన్నారు.
డైరెక్టర్ శింగర మోహన్ మాట్లాడుతూ – మూడేళ్ల కిందట మార్చి 21న "కాలమేగా కరిగింది" సినిమా స్క్రిప్ట్ చేశాను. ఈ మార్చి 21న మా మూవీ రిలీజ్ కు వస్తోంది. ఈ మూడేళ్ల ఎక్స్‌పీరియన్స్ ను మాటల్లో చెప్పలేను. మోస్ట్ పొయెటిక్ లవ్ స్టోరీ మా సినిమా అని చెప్పేందుకు గర్వంగా ఉంది. మా మూవీ ట్రైలర్ లాంఛ్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ గారికి థ్యాంక్స్. ఆయన ప్రశంసలు మా సినిమాకు దక్కడం సంతోషంగా ఉంది. మా సినిమా పొయెటిక్ గా ఉంటుంది. ఈ కథను తన మ్యూజిక్ తో మరింత బ్యూటిఫుల్ గా తయారుచేశారు మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ గారు. "కాలమేగా కరిగింది" సినిమా నుంచి రిలీజ్ చేసిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ బాగున్నాయి అంటే అందుకు గుడప్పన్ గారి మ్యూజిక్ వన్ ఆఫ్ ది రీజన్. మా పాటలని శ్రోతల దగ్గరకు తీసుకెళ్లిన ఆదిత్య మ్యూజిక్ వారికి థ్యాంక్స్. డీవోపీ వినీత్ మా సినిమాకు కళ్లలా పనిచేశాడు. తన కెమెరాతో సినిమాను అందంగా చూపించాడు. ఎడిటర్ యోగేష్ ఎన్ని వెర్షన్స్ అయినా చేసి ఇచ్చాడు. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ ముందు థియేటర్స్ లో ఈ సినిమాను ఎలా ఎంగేజ్ చేస్తారు అని అన్నవాళ్లే..ఫైనల్ కాపీ చూసి ఈ సినిమాను థియేటర్స్ లోనే ఎంజాయ్ చేయాలి అన్నారు. అంత క్వాలిటీగా పోస్ట్ ప్రొడక్షన్ చేశారు మా టీమ్. "కాలమేగా కరిగింది" మ్యూజికల్ పొయెటిక్ లవ్ స్టోరీగా ఆకట్టుకుంటుంది. అన్నారు.



## నటుడిగా గొప్ప అనుభవాన్ని పొందాను

### – అమెరికన్ నటుడు కైల్ పాల్



రాకింగ్ స్టార్ యష్.. లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' గురించి అమెరికన్ నటుడు కైల్ పాల్ తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇందులో ఆయన ఓ కీలక పాత్రలో నటించారు. దీని గురించి కైల్ పాల్ స్పందిస్తూ ''నేను ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సెట్స్‌లో నాకు కలిగిన ఎక్‌పీర◌ియెన్స్ బెస్ట్ అని చెబుతాను'' అన్నారు భాష పరంగా తనకు తెలియకప◌ోయినప్పటికీ సినిమా సెట్స్‌లోకి అడుగు పెట్టిన వివరాలను ఆయన వివరించారు. 'తెలియని భాషలో భావోద్వేగ సన్నివేశాల్లో నటించటం అనేది ఎంతో సవాలుతో కూడుకున్నది. కానీ ఆ వర్కింగ్ ఎక్స్‌పీర◌ియెన్‌ను మరచిపోలేను' అని పాల్ వెల్లడించారు. ''నేను ఇండియాలో టాక్సిక్ సినిమా షూటింగ్ సమయంలో ఓ గొప్ప అనుభవాన్ని పొందాను. ఆరోజు ఉదయం మూడు గంటలకు షూటింగ్ చేస్తున్నాం. అదొక భావోద్వేగ సన్నివేశం. అలాంటి సన్నివేశంలో నేను కన్నడలో మాట్లాడాలి. ఆ పదాలను తార్కికంగా ఆలోచిస్తూ భావోద్వేగంలో ఉండాలి. కానీ నేను తార్కికంగా ఆలోచించలేకపోయాను. కాబట్టి భావోద్వేగాన్ని గొప్పగా సన్నివేశంలో పలికించలేకపోయాను'' అని తెలిపారు పాల్. అయితే నటుడిగా పాల్‌కు ఆ క్షణం ఎంతగానో గుర్తుండిపోయింది. అందుకు కారణం డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ నుంచి ఆయనకు లభించిన మద్దతు. 'డైరెక్టర్ గీతు అద్భుతమైన వ్యక్తి. నేను సన్నివేశాన్ని పూర్తి చేయటానికి చాలా సమయం తీసుకున్నప్పటికీ ఆమె సహక◌ారాన్ని అందించింది. మీరు ఈ సన్నివేశంలో బాగా నటించగలరు. ప్రయత్ని◌ంచండి.. కావాలంటే ఇంకా సమయం తీసుకోండి అని నన్నెంతగానో ఉత్సాహపర◌ిచారు. ఇది నటుడిగా నేను ఎదుర్కొన్న గొప్ప అనుభవం. నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది'' అన్నారు కైల్ పాల్. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న టాక్సిక్ చిత్రం కన్నడ చిత్రసీమ పేరుని మరో అడుగు ముందుకు తీసుకెళ్లటానికి వేస్తోన్న ధైర్యమైన అడుగుగా ప్రస్తావించవచ్చు. ఆడియెన్స్‌కి సినిమాటిక్ విజువల్ ఎక్స్‌పీర◌ియెన్స్ అందించనుంది. కన్నడ, ఇంగ్లీష్‌లో రూపొందిస్తోన్న తొలి భారీ చిత్రంగా టాక్సిక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మన భారతీయ కథనానికి, అంతర్జాతీయ ప్రేక్షకుల మధ్య వారధిగా ఈ చిత్రం నిలుస్తుంది. గొప్ప సంస్కృతి కలిగిన కన్నడ చిత్రసీమను మన ఇండియన్ సినీ ప్రేక్షకులకు ఓ సరికొత్త ప్రామాణికతను నిర్ధారిస్తూ ముందుకు తీసుకెళ్లటానికి ఈ చిత్రం కేంద్రబిందువుగా మారుతుంది. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలు సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. కె.వి.ఎన్.ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తోన్న 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' చిత్రం యాక్షన్ జోనర్‌కి ఓ సరికొత్త నిర్వచనాన్ని చెప్పనుంది.

## 'పెళ్లి కాని ప్రసాద్' ప్రేక్షకులని నవ్వించడానికి చేసిన సినిమా.

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (SVC) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పెళ్ళికాని ప్రసాద్ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

–సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్ లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్ లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో పెళ్లి కాని ప్రసాద్ కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది.

–డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్ గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్నచిన్న డౌట్స్ ఉంటే మారుతి గారి వద్దకి తీసుకువెళ్లి వినిపించాము. ఆయన విని చాలా బాగుందని చెప్పి ఫస్ట్ కాపీ తో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాపీ తీసుకెళ్లి మారుతి గారి ఇంట్లోనే హోమ్ థియేటర్ లో చూశాం .ఆయన సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినందించారు. అలా మీ ముందుకు వస్తున్నాం.

**టైటిల్ సెలక్షన్ ఎవరిది?**

–డైరెక్టర్ గారి ది. వెంకటేష్ గారి కెరీర్ లో ఐకానిక్ క్యారెక్టర్ పెళ్లి కాని ప్రసాదు. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్ ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది

**ఎస్వీసీ రిలీజ్ గురించి ?**

–అనిల్ అన్నకి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్ సిగారు ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్విసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరియర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టర్ గా దిల్ రాజు గారి బ్యానర్ లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది.

–ప్రభాస్ గారు, వెంకటేష్ గారు, దిల్ రాజు గారు, శిరీష్ గారు, మారుతి అన్న, అనిల్ రావిపూడి అన్న అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**డైరెక్టర్ అభిలాష్ గురించి?**

–అభిలాష్ చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. తను స్క్రిప్ట్ చెప్పినప్పుడే 70% డైలాగ్ వెర్షన్ తో చెప్పాడు. ఒక కమెడియన్ ని నవ్వించడం అంత ఈజీ కాదు. కానీ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఆ హ్యూమర్ స్క్రీన్ పైకి వచ్చింది ఖచ్చితంగా ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**ట్రైలర్ చూపించిన శాసనాల గ్రంథం గురించి చెప్పండి?**

–ఇది చాలా ఫన్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్. శాసనాల గ్రంథంలో కట్నాల గురించి తాత ముత్తాతల నుంచి ఆ గ్రంథంలో పొందుపరిచి ఉంటారు. కట్నం తీసుకోవడంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఆ గ్రంథంలో ఉంటాయి. అందులో ఉన్న రూల్స్ ప్రకారం కట్నం వస్తేనే పెళ్లి జరుగుతుంది. ఈ విషయంలో ఫాదర్ సన్ కాన్ఫ్లిక్ట్ ఆసక్తికరంగా వుంటుంది.

**హీరోయిన్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

హీరోని క్యారెక్టర్ ఇందులో చాలా డామినేటింగ్ ఉంటుంది. మా ఇద్దరి స్క్రీన్ స్పెషల్ ఈక్వల్ గా ఉంటుంది. తన ఫ్యామిలీ సైడ్ నుంచి ఇందులో చాలా మంచి హ్యూమర్ జనరేట్ అవుతుంది.

**ఈ సినిమాలో మెసేజ్ ఉంటుందా?**

లేదండి.ఇది కేవలం ప్రేక్షకులు నవ్వుకోవడానికి చేసిన సినిమా. సినిమాలో స్క్రీన్ ప్లే, సిచ్వేషనల్ కామెడీ చాలా అద్భుతంగా కుదిరింది. సినిమా ఫుల్ ఫన్ రైడ్ లా ఉంటుంది.

–నిర్మాతలు సినిమాకి చాలా సపోర్ట్ చేశారు. పబ్లిసిటీని చాలా అద్భుతంగా చేశారు. మీడియా సపోర్ట్ కూడా చాలా బాగుంది. సినిమా కంటెంట్ పై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఆడియన్స్ సినిమాని ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారని నమ్మకం ఉంది.

–20న పెయిడ్ ప్రీమియర్స్ ఓపెన్ చేశాం. 70% సోల్డ్ అయ్యాయి. అది ఒక చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మ్యూజిక్ గురించి ?**

–శేఖర్ చంద్ర మ్యూజిక్ ఇచ్చారు. రెండు పాత్రలు అద్భుతంగా వచ్చాయి. థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేస్తారు. బీజీఎం కూడా ఎక్స్ లెంట్ గా వుంటుంది.

**మిమ్మల్ని జూనియర్ పెళ్లికాని ప్రసాద్ అని పిలిచే ఛాన్స్ ఉందా?**

–అలా జరిగితే చాలా ఆ న ంద ంగా ఉ ంటుంది. ఇ ప ్పటికే కొంత మ ంది పెళ్లి కాని ప్రసాద్ అని పిలుస్తున్నారు. పబ్లిసిటీ బాగా రీచ్ అయింది. వెంకటేష్ గారు సీన్స్ చూసి కంటెంట్ చాలా పాజిటివ్ గా వుంది హిట్ కొట్టాలని బ్లెస్ చేశారు.

**హీరోగా చేస్తున్న ప్రాజెక్ట్స్ గురించి ?**

–మంచి కథలు వున్నాయి. ఈ సినిమా రిలీజ్ తర్వాత కొత్త సినిమా వివరాలు చెబుతాను.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756

## అసమానతల నిర్మూలనకే ఎస్సీ వర్గీకరణ: సిద్దెల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 19 ,(సాక్ష్యం న్యూస్ )
అసమానతలు నిర్మూలన కే ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని మాదిగ జేఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమల రావు అన్నారు .బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తుందని,మాదిగల ఏళ్ళ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో



ఆమోదం పొందిందనీహర్షం వ్యక్తం చేశారు.అణిచివేతకు గురైన కులాల్లోని అసమానతలను రూపుమాపేందుకే ఎస్సీ వర్గీకరణ అన్నారు. వర్గీకరణ అనేది ఏ కులానికో, వర్గానికో వ్యతిరేకం కాదన్నారు. ఇదే విషయాన్ని ప్రజలకు కార్యకర్తలు వివరించాలన్నారు. ప్రతి గడపకూ వర్గీకరణ ఫలాలను తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో వర్గీకరణ కోసంఏళ్ల పాటు సాగిన పోరాటంలో కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. 2006 నుంచి పెండిరగ్‌లో ఉన్న కేసులో, 2024 ఆగస్ట్ ఒకటిన తీర్పు వచ్చిందని, తీర్పు వచ్చిన గంట లోపలే వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ ప్రకటన చేశారని,ఆ వెంటనే కేబినెట్ సబ్ కమిటీ, ఆ తర్వాత వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించారన్నారు. మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో 12 శాతం రిజర్వేషన్ల కోసం సాగిన పోరాటంలో నేడు 9 శాతం వర్గీకరణ సాధించుకొని మాదిగ జేఏసి తన జాతి కోసం చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. ఈ బిల్లుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతును ఇచ్చాయని,వారందరికీ అయినా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రంథాలయంలో ఉద్యోగాల పంట

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 19 ,(సాక్ష్యం న్యూస్ )
,గ్రంథాలయం పై ఆధారపడి చదివిన విద్యార్థులు ర్యాంకుల పంట





పండించారనీ జిల్లా కార్యదర్శి అర్జున్ అన్నారు . బుధవారం విడుదలైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పరీక్ష ఫలితాల్లో ఇద్దరు చక్కటి ర్యాంకులు సాధించి ఉత్తమ ఫలితాన్ని కైవసం చేసుకున్నారనీ ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో గత మూడు సంవత్సరాలుగా గ్రంథాలయం వినియోగించుకుని వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లలో రాష్ట్రస్థాయిలో 142వ ర్యాంకుతో ,జోనల్ స్థాయిలో 18వ ర్యాంకుతో ఓపెన్ కేటగిరిలో లక్ష్మణ్ యాదవ్, రాష్ట్రస్థాయిలో 25 ర్యాంకుతో జోనల్ స్థాయిలో 35 ర్యాంక్ తో ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం పొందిన సతీష్ శ్రీలత యాదవ్ ఉద్యోగం పొందారన్నారు. ఈ ఫలితం ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని , విద్యార్థుల కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. వీరు ఉద్యోగం సాధించడం కొత్తగూడెం జిల్లా గ్రంథాలయానికే గర్వకారణమని, ఉద్యోగం పొందడానికి గ్రంథాలయంలో ఏర్పాట్లతో సహాయ సహకారాలు అందించిన గ్రంథ పాలకురాలు మణి మృదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉద్యోగం సాధించిన వారు మాట్లాడుతూ తమకు మూడు సంవత్సరాల గ్రంథాలయమును వినియోగించుకున్నామని ,ఎటువంటి కష్టం వచ్చినా గ్రంథపాలకురాలు తక్షణమే చర్యలు తీసుకొని సహాయ సహకారాలు అందించారని జిల్లా గ్రంథాలయ సంస్థకు రుణపడి ఉంటామని తెలియజేశారు.

## విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి..

### ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు ...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 19 ,(సాక్ష్యం న్యూస్),
విద్యార్థులు పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు రావిలాదేవి అన్నారు .బుధవారం బూర్గంపహాడ్ మండల





కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఆమె అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలన్నారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతాయి అని, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయన్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాటకు తొలిమెట్టు పదవతరగతి అని, అత్యుత్తమ మార్కులను సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని కోరారు. అన్ని సబ్జెక్టులలో 80 శాతం మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుల నిమిత్తం రూ. ఐదువేల నగదును బహుమానంగా అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లతో పాటు పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో పిఈ టీ విద్యాసాగర్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శంకర్, రామకృష్ణ, నాగేశ్వరావు, రత్నకుమారి పలువురు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు , తదితరులు,పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు జాప్యంలేకుండా సకాలంలో అందించాలి: రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 19 ,(సాక్ష్యం న్యూస్),
ఓటర్ల సవరణ జాబితా, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు , యువతి యువకులకు వివిధ రకాల సర్టిఫికెట్లు జారీ విషయంలో జాప్యం లేకుండా సకాలంలో అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం బూర్గంపహాడు లోని తహాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియను ఆయన పరిశీలించి, ఓటర్ సవరణ జాబితా రివిజన్ ఏవిధంగా జరుగుతున్నదని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ సవరణ రివిజన్ చివరి రోజు కావునా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 ద్వారా నూతనంగా ఓటు హక్కు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని, ఫార్మ్ 7 ద్వారా తొలగించాలని, అభ్యంతరాలపై దరఖాస్తులు చేసుకోవచ్చని, ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓటు తరలింపు ప్రక్రియ చేపట్టాలని, ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్ మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు చేసుకోవచ్చని ఓటర్లకు సిబ్బంది తెలియజేయాలన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టినందున తప్పనిసరిగా కులం సర్టిఫికెట్లు, ఆదాయం సర్టిఫికెట్లు, నివాసం ఇతర సర్టిఫికెట్లు అవసరం ఉంటుందని, ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే జాప్యం చేయకుండా సకాలంలో అందించాల న్నారు. మండలంలో



ఇసుక రీచ్ లు ఉన్న ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక కొరత ఉన్నదని. అక్రమ రవాణా జరగకుండా తమ సిబ్బందిని ఇసుక ర్యాంపు ల వద్ద 24 గంటలు కాపలా ఉంచడం జరుగుతుందని, తమ సిబ్బందిలో కొంతమందిని ఐటిసి గెస్ట్ హౌస్ వద్ద ఉండాల్సి వస్తుందన్నారు. సర్టిఫికెట్లు విషయంలో జాప్యం లేకుండా పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామ న్నారు.ఓటర్లు సవరణ ప్రక్రియ పూర్తవుతుందని బూర్గంపహాడు తహాసిల్దార్ ముజాహిద్ వివో కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు ,రెవెన్యూ సిబ్బంది , తదితరులు ,పాల్గొన్నారు.

## 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్నా రాష్ట్ర ప్రభుత్వం

ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి ₹3 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న పథకమును నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు చిటపట రఘు అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్ అధ్యక్షతన యూత్ నాయకుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం గ్రామ గ్రామాన చేరావేసే అంశం పై సమావేశం నిర్వహించడం జరిగింది. అన్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిటమట రఘు మార్చి 2025 %-% నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ₹ 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని తెలిపారు యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికతఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను



సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు నిరుద్యోగిత రేటును తగ్గించండి.స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి. సామాజిక-ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి. చిటమట రఘు మాట్లాడుతూ, "ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి" అని అన్నారు కావున ఏటూరునాగారం మండలం లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకు తెలియచేయాలని రఘు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం తరహాలోని నేను అడవి నుంచి అసెంబ్లీలో అడుగు పెట్టాను

### మల్లు స్వరాజ్యం పోరాటాల నుంచి నేను స్ఫూర్తి పొందాను మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి మార్చి 19 సాక్ష్యం న్యూస్
మల్లు స్వరాజ్యం తరహాలోని నేను అడవి నుంచి అసెంబ్లీలో అడుగు పెట్టాను మల్లు స్వరాజ్యం పోరాటాల నుంచి నేను స్ఫూర్తి పొందాను అని మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు. మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతి సభ కి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూఉన్నత కుటుంబంలో పుట్టి వందలాది ఎకరాలను త్యాగం చేసి పేదల కోసం పోరాటాలు చేశారు అన్నారు.ములుగు నర్సంపేట వంటి ప్రాంతాల్లో దల కమాండర్ గా మల్లు స్వరాజ్యం పనిచేశారు అన్నారు మల్లు స్వరాజ్యం జీవితాన్ని చదివి ప్రజా జీవితంలోకి అడుగు పెట్టాను అన్నారు.జనంతో మమేకం అవ్వడం మల్లు స్వరాజ్యం నుంచి నేర్చుకున్నాను మల్లు స్వరాజ్యం లాగానే నా జీవితం కూడా సాగింది అడవి నుంచి బయటికి వచ్చిన తర్వాత రాజకీయ రంగాన్ని నేను ఎంచుకోవడానికి మల్లు స్వరాజ్యమే కారణం తెలంగాణ అంటేనే పోరాటం, త్యాగం ఆ పోరాటానికి త్యాగానికి మల్లు




స్వరాజ్యం నిలువెత్తు రూపం తెలంగాణ త్యాగధనుల చరిత్ర భవిష్యత్ తరాలకు అందించేందుకు మా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు అందుకే మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాను తెలిపారు తెలుగు యూనివర్సిటీకి తెలంగాణ వైతాళికుడు సూరవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాం అన్నారు.ప్రజా యుద్ధనౌక గద్దర్ ను గుర్తు చేసే విధంగా ఆయన పేరుతో అవార్డులు ఇస్తున్నాం తెలిపారు తెలంగాణ మట్టి మనుషులైన గోరేటి, పాశం యాదగిరి వంటి వారికి సన్మానాలు చేశాము అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణకు విముక్తి కలిగింది తెలిపారు విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించిన మల్లు స్వరాజ్యం ప్రజలకు గుర్తుండేలా పనిచేస్తాంమల్లు స్వరాజ్యం ఫస్ట్ ఏర్పాటులో, ఆమె విగ్రహ ఏర్పాట్లు నా వంతు పాత్ర పోషిస్తా అన్నారు మహిళా సమానత్వం కోసం, పేదరిక నిర్మూలన కోసం మల్లు స్వరాజ్యం చివరి వరకు పోరాటం చేశారునీ మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనియాడారు.ఆమె స్ఫూర్తిగా పేదరిక నిర్మూలన కోసం, వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం మనమంతా పనిచేయాలి అన్నారు

## మల్లు స్వరాజ్యం జీవితం నేటి మహిళలకు ఆదర్శప్రాయం: సిపిఎం నాయకులు

చిట్యాల మార్చి 19(సాక్ష్యం):
పేదల పక్షాన నిలబడి,నిజాం నవాబు పాలనను సవాల్ చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితం నేటి మహిళలకు ఆదర్శం ప్రాయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన కా, మల్లు స్వరాజ్యం వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు యం యల్ ఏ గా, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు గా పని చేసి ఎన్నో హక్కుల పరిరక్షణ కోసం కృషి చేశారని కొనియాడారు.బొబ్బలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో



సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య,జిట్ట స్వామి, గుడిసె లక్ష్మినారాయణ, ఏళ్ల మారయ్య, పాలమాకుల అర్జున్,రుద్రారపు పార్వతమ్మ,కడగంచి అండాలు, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ

**ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి.**
**రంజాన్ చాలా గొప్ప పండుగ**
**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి మార్చి 19సాక్ష్యం న్యూస్
మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం లీలా గార్డెన్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శభరిష్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మంత్రి సీతక్క ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డి పి ఆర్ ఓ రఫీక్, డి పి ఓ దేవ్ రాజ్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మతస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు ఎంపికైన కిట్స్ విద్యార్థినులు

కోదాడ మార్చి 19 (సాక్ష్యం)
కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపిక అకాడెమోర్ కంపెనీలో 21 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం ఏడు లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ తెలిపారు. దీనికి కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ , అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన పిల్లలని ఆరు నెలలు ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని మంచి పొజిషన్కు వెళ్లాలని సలహా ఇచ్చారు జనవరి లో జరిగిన ఈ డ్రైవ్ లో 21 మంది సెలెక్ట్ అయినా మార్చి 24 తారీఖున కంపెనీలో జాయిన్ అవ్వాలి అని కంపెనీ హెచ్చ ఆఫర్ లెటర్స్ మెయిల్ ద్వారా పంపారు. దీనికి ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ , కళాశాల సిబ్బంది అభినందించారు



## దాట్ల గ్రామంలో శ్రీరామ ఆలయ నిర్మాణం

### మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్

(సాక్ష్యం న్యూస్) మార్చి19 దంతాలపల్లి ప్రతినిధి: దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో శ్రీ రామాలయ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నవి. ఆలయనిర్మాణంలో భాగంగా బుధవారము స్లాప్



వేయుటకై గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించిన అనంతరం స్లాప్ పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు బేడబుడగ జంగాల పెద్దలు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

### .అధ్యక్షులుగా మిడతపల్లి వెంకన్నప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్

సాక్ష్యం న్యూస్ మార్చి 19 దంతాలపల్లి ప్రతినిధి తెలంగాణ ఉద్యమకారుల దంతాలపల్లి మండల కమిటిని మండల కేంద్రంలో



బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానుకోట జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,ఉద్యమకారులు కందిమల్ల భరత్, వాసిరెడ్డి నరసింహారెడ్డి, కొండ వెంకన్న,జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునిగా పెద్దముప్పారం గ్రామానికి చెందిన మిడతపల్లి వెంకన్న, ఉపాధ్యక్షులుగా ధర్మారపు వెంకన్న,మార్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన కారుపోతుల రాములు గౌడ్ కోశాధికారిగా సోమేష్,సహాయ కార్యదర్శులుగా సంపత్ రెడ్డి,భాషబోయిన మహేందర్,చిర్ర లింగన్న,పోలేపల్లి రమణ శర్మ,గౌరవ సభ్యులుగా చిల్ల సహదేవ్,పద్మాకర్ రెడ్డి,పంతం విజేందర్,సోమారపు అంజయ్య,వెంకన్న,సోమలింగంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మిడితపల్లి వెంకన్న మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో పాల్గొని ఎన్నో ఆటుపోట్లు,కేసులకు బలై జీవితాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుంటే మరో ఉద్యమం చేపడతామన్నారు.

## దాట్ల హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

### .ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య

.సాక్ష్యం న్యూస్ మార్చి19 దంతాలపల్లి ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య



అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ ఇరవై ఒకటో తారీకు మొదలయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్దంగా చదివితే మంచి మార్కులతో పాసవుతారని, క్రమశిక్షణ తో ఉంటే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని వివరించారు. అంతకు ముందు పి ఎస్ దాట్ల ఉపాధ్యాయుడు లయన్స్ క్లబ్ బాధ్యులు సి హెచ్ సురేష్ పిల్లలకు పరీక్ష పాడ్, రెండు పెన్నులు, పెన్సిల్, స్కెల్ తదితర సామాగ్రి ఉచితంగా అందచేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడి తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి, రిషిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు– అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# ఎన్నికల్లో రాజకీయలబ్ధి పొందేలా ఉంది కాంగ్రెస్ బడ్జెట్

## టిడిపి సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షుడు సాయిబాబా

హైదరాబాద్, మార్చి 19 (సాక్ష్యం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వము కులగణన పేరుతో కొండంత ప్రచారం చేసి అతికష్ట మీదట కులగణన పూర్తిచేసి సంపూర్ణంగా బలహీన వర్గాల సంఖ్య తేలకుండానే తమకు తోచింది చేస్తూ, 42 శాతం బీసీలు రిజర్వేషన్లు కల్పిస్తామని అదరబాదరా బిల్లు పెట్టి రాబోతున్న ఆ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయలబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తుందని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. హైదరాబాద్ దోమలగూడలోని నగర టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బీసీలకు తాము కట్టుబడి ఉన్నామని చూపించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి బిల్లు పంపించడం పట్ల స్వాగతిస్తున్నామన్నారు. కులగణనా జరిగిన వెంటనే అఖిలపక్షాలను



సంప్రదించి బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా అఖిల పక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకున్నాల్సింది, ఆదరా బాదరగా అసెంబ్లీలో బిల్లు పెట్టి పార్లమెంటుకు పంపిన తర్వాత అఖిలపక్షం అందరినీ ఢిల్లీకి తీసుకొని వెళ్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. నిన్నటి వరకు ఒంటెద్దు పోకడలు పోయి, కేంద్రం ముందుకు వచ్చేసరికి అన్ని పార్టీలు అఖిలపక్షం కావాల్సి వచ్చిందా అని ప్రశ్నించారు. బిసిల పట్ల కేవలం రాజకీయ డ్రామాలు కాకుండా కపట నాటకాలు చేయకుండా చిత్తశుద్ధితో ఉండాలన్నారు. ఏ పార్టీ అయినా బలహీన వర్గాల పట్ల మొసలి కన్నీరు, కపట ప్రేమ చూపిస్తే తెలుగుదేశం పార్టీ సహించదని అన్నారు. 1982 మార్చి 29 వ తేదీన స్థాపించిన నాటి నుండి ఈనాటికి కూడా తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన, వెనుకబడిన వర్గాలను చైతన్యపరిచి రాజ్యాధికారం కలిపించే దిశగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తూనే ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడే నాటికి అంతకు ముందు కేవలం కొన్ని అగ్రవర్గాల చేతిలోనే రాజ్యాధికారం ఉండేదని గుర్తు చేశారు. అగ్రవర్గాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని బడుగు బలహీన వర్గాల ఇంటి ముందుకు తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేసారు. స్థానిక సంస్థల్లో కాకుండా అన్ని ఎన్నికల్లో జనాభా దామాషా పద్ధతిలో బీసీలకు సీట్లు కేటాయించాలని అన్నారు. "బలహీన వర్గాల అండ తెలుగుదేశం జెండా" అనే నినాదం తెలుగుదేశం పార్టీ ప్రథమ లక్ష్యమన్నారు. తెలుగుదేశం ప్రధాన లక్ష్యం బలహీన వర్గాల సంక్షేమమే అని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రధానితో చర్చించి బీసీలకు అండగా ఉండి బిల్లు అయ్యే విధంగా ప్రయత్నిస్తారని సాయిబాబా అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్, కట్టరాములు, సుక్రవేది తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల హక్కుల గొంతుకగా నిలిచిన మల్లు స్వరాజ్యం

### విప్లవ ధ్రువతార మల్లు స్వరాజ్యం
### ఐద్వా మండల కార్యదర్శి బొల్లం మమత

సాక్ష్యం న్యూస్ మార్చి 19 దంతాలపల్లి ప్రతినిధి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ దృవతారా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అమ్మ అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత అన్నారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం తృతీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మమత మాట్లాడుతూ..చిన్ననాడే పోరాట పందను ఎంచుకొని వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని నైజాంను గద్దెదించాలని నినాదంతో సాగిన మహోత్ర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామి అయి పోరాడిన దీర వనిత మల్లు స్వరాజ్యం అని వారు కొనియాడారు. అణగారిన వర్గాలకు హక్కుల గొంతుకగా నిలిచారు, మహిళా హక్కుల కోసం నిర్విరామంగా కృషిచేసిన యోధురాలు మల్లు స్వరాజ్యంని స్మరించుకునే అవసరం ప్రతి ఒక్కరికి ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం లో ప్రముఖ భూమిక పోషించి మహిళా హక్కుల కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్న



నాయకురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా, భూస్వాములు ఆమే సొంత ఇంటిని ధ్వంసం చేసిన, స్వరాజ్యమును పట్టిస్తే బహుమతులు ఇస్తామని నాటి సర్కారు ప్రకటించిన కూడా మొక్కవోని ధైర్యంతో నిలిచిన పోరాట యోధురాలు స్వరాజ్యం అని వారి సందర్భంగా గుర్తు చేశారు. మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో ఈరోజు మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా, మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వారి స్ఫూర్తితో మహిళలందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, తిమ్మిడి రమ, ఎల్లమ్మ, వీరమ్మ ,సునీత , స్వరూప ,రిత్విక, అఖిల, పూర్ణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్
### కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్

సాక్ష్యం న్యూస్ మార్చి 19 దంతాలపల్లి ప్రతినిధి తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులను



ఆమోదించి,రాష్ట్రంలో నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ ఇచ్చి ఆర్థికంగా రుణ సదుపాయం కల్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ యువవికాస్ పథకం తెచ్చినందు హర్షం వ్యక్తం చేస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ల ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,బిసీ మంత్రి పొన్నం ప్రభాకర్,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు,బలహీన వర్గాలకు అన్ని విధాలు అని న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గంజి దేవేందర్ రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్, వెంకన్న యాదవ్, దొంగరి శంకర్, వెన్నెం సోమిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, ముదసాని సురేష్, గూడెల్లి రామచంద్రయ్య, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, జలీల్, అరవింద్, వెలుగు మహేశ్వరి, సహదేవ్, మోకాటి వెంకన్న, రమేష్ నాయక్, మేఘ్య నాయక్, శ్రీనివాస్ గౌడ్, దీకొండ మధు, రోహిన్ కుమార్, అమల, హేమంత్, దేవుడు, చంటి, ఉపేంద్ర, ఎన్. మధు, సురేందర్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు నిధుల కేటాయింపు పెంచాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

హైదరాబాద్, మార్చి 19 ( సాక్ష్యం న్యూస్ ) : రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుధవారం శాసనసభలో రూ.3,04,855 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టో అమలుకు, ప్రస్తుత ప్రతిపాదనలకు ఎలాంటి పొంతన లేదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. హైదరాబాద్ ఆర్టీసి క్రాస్ రోడ్ వద్ద గల సిపిఎం ఎంబి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా ప్రాజెక్టుల కోసం నిధుల కేటాయింపులు గత సంవత్సరం కేటాయించిన దానిలో సగం కూడా ఖర్చుపెట్టలేదన్నారు. ఇప్పుడు కూడా అలాంటి పద్ధతిలోనే ప్రతిపాదనలు ఉన్నాయని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారని... మహిళలకు రు.2500లు ఇస్తామన పథకానికి నిధులు సరిపడా కేటాయించకుండా కేవలం రు.4 వేల కోట్లు కేటాయించారన్నారు. 40 లక్షల మంది రాష్ట్రంలో ఉంటే కేవలం 5.50 లక్షల మందికే పరిమితం చేయడంతో వ్యవసాయ కూలీలకు అన్యాయం జరుగుతుందని, వ్యవసాయానికి గతంలో ఇచ్చినదానికి కూడా కోత పెట్టారన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన నిధుల కేటాయిపుల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్, చేవెళ్ళ




ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌కు సంబంధం లేకుండా ఈ కేటాయింపులు ఉన్నాయని, ఎస్సీ, ఎస్టీలకు కుటుంబానికి రు.12 లక్షలు ఇస్తామని చెప్పారన్నారు. దాదాపు 30 లక్షల కుటుంబాలు ఇండ్లు లేనివారు ఉంటే కేవలం 4.50 లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రతిపాదన పెట్టారన్నారు. దీని వల్ల ఈ సంవత్సరం కూడా అమలు జరగని పరిస్థితి కనపడుతుందని, వ్యవసాయ కూలీలకు రు.12 వేలు ఇస్తామని చెప్పారన్నారు. ఈ బడ్జెట్‌లో ఆ వూసే లేదని.. కామారెడ్డిలో బీసీ సబ్‌ప్లాన్ అమలు చేస్తామని ఈ బడ్జెట్‌లో రు.20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పారని తెలిపారు. అసంఘటిత రంగం, ఆశా, అంగన్‌వాడీల వేతనాల పెంపుకు ఎలాంటి ప్రతిపాదనలు లేవని, పోడు భూములు సాగుచేసుకున్నవారికి పట్టాలిస్తామన్నారని.. గిరిజన గూడెం, తాండాల అభివృద్ధికి రు.25 లక్షలు ఇస్తామన్నారు కానీ... ఆ వూసేలేదన్నారు. పటోలక రంగాలు, సంక్షేమ రంగాలకు కేటాయించిన పద్దులను అవసరానికి అనుగుణంగా పెంచకపోతే హోప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత, ఉద్యమాలు, పోరాటాలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు..?

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జీని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి వీలుగా, ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండేలా రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైపోయిన రహదారుల మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

హైదరాబాద్,మార్చి19(సాక్ష్యం): సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణ నదిలో నీళ్ళు సక్రమంగా వాడుకోలేక పంటలు ఎండబెడుతున్నారని మండిపడ్డారు.
ప్రభుత్వం, రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో నిరసన తెలుపుతున్నామన్నారు. సకాలంలో వర్షాలు పడ్డాయని.. కానీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపలేదని విమర్శించారు. మేడిగడ్డ ఎండబెట్టి సిగ్గులేకుండా ఇసుక అమ్మకాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. 36 శాతం కృష్ణ జాలలు వాడుకోంది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కిందకి నీళ్లు వదిలి చంద్రబాబు మీద ప్రేమతో ఇక్కడ పంటలు ఎండబెట్టారని ఆరోపించారు.
వరి చెళ్ళలో మేకలు గొర్రెలు మేస్తున్నాయన్నారు. దేవాదుల పంపులు ఆరు కోట్లు ఇస్తే నీళ్ళు వదిలే అవకాశం ఉండేదన్నారు. కానీ అందులో కమిషన్ రాదు కాబట్టి అవి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని వ్యాఖ్యలు చేశారు. కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడెక్కడ లక్షల పంటలు ఎండిపోయాయో ఆ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు నింపలేని తెలివి తక్కువతనం, పాడైన బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలివి తక్కువతనంతో ప్రభుత్వం సిగ్గులేని చర్యలకు పాల్పడుతోందన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో తాము పర్యటిస్తామన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మాజీమంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సన్నబియ్యం కొంటామని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే లేదని అన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వడంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇచ్చిన హామీల్లో ఏదీ కూడా అమలు జరగడంలేదని.. అన్నింటిలో కటాఫ్‌లే అంటూ ఫైర్ అయ్యారు. సన్న బియ్యం అంటూ ఊదరగొట్టి ఉన్న బియ్యం కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం అంటూ మాజీ మంత్రి ఎక్స్ వేదికగా మరోసారి మాటల తూటాలు పేల్చారు. కొండనాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడింది అన్నట్టు – సన్నబియ్యం కోసం చూస్తే దొడ్డుబియ్యం కూడా ఇయ్యలే అంటూ ఫైర్ అయ్యారు. రైతుల నుంచి సన్నాలు కొన్నది లేదని.. సన్నాలకు బోనస్ రూ.500 ధర ఇచ్చింది లేదన్నారు. మార్చి నుంచి పేదలకు సన్నబియ్యం అని ప్రకటనలు ఇచ్చి.. పదో తేదీ దాటినా పేదలకు రేషన్ బియ్యం కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు బుక్కెడు బువ్వ పెట్టని కాంగ్రెస్ సర్కార్.. సామాన్యులకు రేషన్ బియ్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విరుచుకుపడ్డారు. లక్ష 54 వేల మెట్రిక్ టన్నులకు గాను రేషన్ దుకాణాలకు కేవలం 62 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి ఇందిరమ్మ ప్రభుత్వ చేతులు దులుపుకుందన్నారు. కొత్త ఏడాది ఉగాదికి సన్నబియ్యం అని సన్నాయి నొక్కులు నొక్కి ఉన్న బియ్యం ఊడబీకింది కాంగ్రెస్ ప్రభుత్వమంటూ మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పస్తులేనా అని.. ఇందిరమ్మ రాజ్యం అంటే రేషన్ బియ్యం ఎగ్గొట్టుడేనా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశ్నల వర్షం కురిపించారు.